Volume-6 Issue-2

# అమెరికా తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

తెలుగువారి సేవలో ముప్పై ఎనిమిది వసంతాలు 38 YEARS

FREE COPY

www.telugupatrika.net

FEBRUARY 2022

అమెరికాలో ప్రచురితమవుతున్న తొలి తెలుగు సంపూర్ణ, సచిత్ర, సంప్రదాయ, సాంస్కృతిక మాసపత్రిక

SLR MORTGAGE

Real Taste of Homeland

INDIACO NOBODY GIVES YOU INDIA LIKE WE DO!

DESI BROTHERS FARMERS MARKET




International Groceries ▸ Garden Fresh Vegetables ▸ Pooja Samagri Frozen Foods from all Leading brands ▸ Unmatched Selection and Service

Suvidha INTERNATIONAL MARKET
The convenience you can trust!

3495 Peachtree PKWY, Suite 105
Suwanee, GA - 30024, Ph: 770-292-1992

2821 Chastain Meadow PKWY,
Marietta, GA 30066. Ph: 770-419-7112

10008 University City Blvd,
Charlotte, NC 28213, Ph: 704-837-1570

3735 Davis Drive, Ste 101, Morrisville,
NC 27560, Ph: 919-650-1436

670 N Main Street, Suite 113,
Alpharetta, GA 30009, Ph: 770-999-9585

# It's love at first sight at Highglow!





Highglow

Follow us @highglowus

**ATLANTA**
1709 CHURCH STREET. SUITE C.
DECATUR. GEORGIA 30033
Call: 404-296-2714

**DETROIT**
28231 FORD ROAD.
GARDEN CITY. MICHIGAN 48135
Call: 734-422-6810

**LOS ANGELES**
18644-A PIONEER BOULEVARD.
ARTESIA. CALIFORNIA 90701
Call: 562-402-0112

www.telugupatrika.net

# FAMILY PRACTICE CENTER

## *"The Highest-Rated Primary Care Practice In Georgia"*

### *Same Day Appointments*



Parth Bhavsar, MD (Cumming)

### *We Offer:*

*Annual physical/Wellness Exam, Medicare Wellness , Diabetes*
*Hypertension, High Cholesterol , Thyroid problems,*
*Smoking cessation, ADHD/Anxiety/Depression*
*Weight management, Acute and chronic medical care*
*Joint injections , Skin lesion removal*
*Immunizations including Flu and Moderna COVID vaccines*
*Telehealth and Same day appointments available*
*On site X-ray and blood work*
*In house Ultrasound and Echocardiogram available*

**Preventative Care**
**Chronic Medical Conditions**
**Behavioral Health**
**Full Spectrum Family Medicine**
**Speaks Hindi, Gujarati and Urdu**

**Contact Family Practice Center to schedule an appointment with Dr. Bhavsar today!**

FamilyPracticeCenterPC.com . 404.256.1727
Sandy Springs | Alpharetta | Canton | Cumming

2860 Ronald Reagan Blvd
Suite 200 Cumming, GA 30041

www.telugupatrika.net

Shipping to

INDIA?

Universal Relocations
the 'ONE-STOP' relocation service



USA ✵ GEORGIA ✵ TEXAS ✵ NEW JERSEY ✵ CALIFORNIA ✵ MARYLAND

INDIA: ✵ Hyderabad ✵ Delhi ✵ Banglore ✵ Chennai ✵ Mumbai



Moving Boxes/ Furniture/ TV to India



Door to Door Service at affordable price.

*Email to:* usasales@universalrelocations.com

*Website :* www.universalrelocations.com

*Start booking now*
*Call us..*
*USA Toll Free :*
1-888-323-7356




www.telugupatrika.net




www.telugupatrika.net




## WE CLOSE ON MOST HOME LOANS IN 30 DAYS OR LESS.

- Get into your dream home faster
- Reduce unnecessary stress and anxiety
- Peace of mind knowing your low rate won't change

**GIVE US A CALL TODAY.**



Gautam Kota
(w) 770-702-0291
(c) 214-725-1619
info@surefundmortgage.com
www.surefundmortgage.com
NMLS: 293014

EQUAL HOUSING LENDER

SURE FUND MORTGAGE INC, 35653, 768442, 3971 NEMOURS TRL NW, KENNESAW, GA 30152, SREENIVASA G KOTA, RESIDENTIAL MORTGAGE LOAN ORIGINATOR, 49034, 293014, 3971 NEMOURS TRL NW, KENNESAW, GA 30152, SURE FUND MORTGAGE INC, 4433 PUNJAB WAY, SUITE 302, FRISCO, TX 75033, 768442 , RESIDENTIAL MORTGAGE LOAN COMPANY, SREENIVASA G KOTA, RESIDENTIAL MORTGAGE LOAN ORIGINATOR, 293014, SURE FUND MORTGAGE INC, 4433 PUNJAB WAY, SUITE 302, FRISCO, TX 75033.THE PRINCIPAL, INTEREST AND MI PAYMENT ON A $200,000 30-YEAR FIXED-RATE LOAN AT 2.75% AND 97% LOAN-TO-VALUE (LTV) IS $889.81. THE ANNUAL PERCENTAGE RATE (APR) IS 3.230% WITH ESTIMATED FINANCE CHARGES OF $5,600. . THE PRINCIPAL AND INTEREST PAYMENTS, WHICH WILL CONTINUE FOR 360 MONTHS UNTIL PAID IN FULL, DO NOT INCLUDE TAXES AND HOME INSURANCE PREMIUMS, WHICH WILL RESULT IN A HIGHER ACTUAL MONTHLY PAYMENT. RATES CURRENT AS OF 8/16/2021. SUBJECT TO BORROWER APPROVAL.


www.telugupatrika.net




www.telugupatrika.net



"శ్రద్ధగా పని చేయడం, సహనంతో వేచి ఉండటం అనే రెండు గుణాలు మనిషిని అటు ఆధ్యాత్మికంగా, ఇటు ప్రాపంచికంగా ఉన్నతులుగా తీర్చిదిద్దుతాయి. 'శ్రద్ధ, సబూరి' మేలిమి గుణాలు.

**- శ్రీ షిర్డీ సాయిబాబా**

www.telugupatrika.net

## ఫిబ్రవరి 2022–ముఖ్య తేదీలు

| | |
|---|---|
| ఫిబ్రవరి 1 | చొల్లంగి అమావాస్య<br>సప్తసాగర యాత్ర ప్రారంభం |
| ఫిబ్రవరి 2 | మాఘ మాసం ప్రారంభం |
| ఫిబ్రవరి 3 | మార్కండేయ జయంతి |
| ఫిబ్రవరి 4 | తిల చతుర్థి |
| ఫిబ్రవరి 5 | శ్రీపంచమి/మదనపంచమి<br>వసంత పంచమి |
| ఫిబ్రవరి 6 | వరుణ షష్ఠి |
| ఫిబ్రవరి 7 | రథ సప్తమి<br>సూర్య జయంతి |
| ఫిబ్రవరి 8 | భీష్మాష్టమి |
| ఫిబ్రవరి 10 | మహా నంద నవమి వ్రతం<br>మధ్వ నవమి |
| ఫిబ్రవరి 12 | భీష్మ ఏకాదశి<br>జయైకాదశి<br>అంతర్వేది తీర్థం |
| ఫిబ్రవరి 13 | భీష్మ ద్వాదశి<br>భీమ ద్వాదశి<br>షట్ తిల ద్వాదశి |
| ఫిబ్రవరి 14 | ప్రేమికుల దినోత్సవం<br>విశ్వకర్మ జయంతి |
| ఫిబ్రవరి 16 | మహా మాఘి<br>మాఘ పూర్ణిమ<br>లలితా జయంతి<br>గురు రవిదాస్ జయంతి |
| ఫిబ్రవరి 17 | సౌభాగ్య వాప్తి వ్రతం |
| ఫిబ్రవరి 19 | ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి దినం |
| ఫిబ్రవరి 20 | సంకష్టహర చతుర్థి |
| ఫిబ్రవరి 22 | ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి |
| ఫిబ్రవరి 23 | సర్వాప్తి సప్తమి |
| ఫిబ్రవరి 24 | సీతాష్టమి/కాలాష్టమి |
| ఫిబ్రవరి 26 | స్మార్త దశమి |
| ఫిబ్రవరి 27 | విజయైకాదశి<br>వైష్ణవ విజయ ఏకాదశి |
| ఫిబ్రవరి 28 | ప్రదోష వ్రతం<br>సోమ ప్రదోష వ్రతం<br>ట్రైలర్స్ డే<br>తిల ద్వాదశీ వ్రతం<br>కృష్ణ ద్వాదశీ వ్రతం |




## ఉత్తరాయణం

### సంక్రాంతి శోభ

తెలుగు పత్రిక జనవరి సంచికలో ప్రతి పేజీలోఇచ్చిన సంక్రాంతి పర్వదినం విశేషాలు ఎంతో బాగున్నాయి. మన తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోనేఇ వివిధ ప్రాంతాల్లో సంక్రాంతిని జరుపుకునే తీరు.. స్థానిక ఆచార, సంప్రదాయాల గురించి బాగా వివరించారు. ముగ్గులు వేయడం వెనుక గల ఆరోగ్య రహస్యాలు ఈ కాలం వారు నేర్చుకోవాల్సిన విషయం. మన సంస్కృతీ సంప్రదాయాలను కళ్లెదుట నిలిపింది ప్రత్యేక కథనం.

**– అనంతుల భార్గవ, పి.చంద్రశేఖర్‌రావు, పరంధామయ్య, కె.నవీన్‌కుమార్, ఆర్.అనిల్, రాజ్‌కుమార్, విశ్వక్, రాంప్రకాశ్, ఎం.మహేశ్ మరికొందరు ఆన్‌లైన్ పాఠకులు**

### ప్చ్.. సినిమా

జనవరి సంచికలో సంక్రాంతికి విడుదలయ్యే భారీ సినిమాల గురించి ఇచ్చిన వివరాలు ఆయా సినిమాలను చూడాలనే ఆసక్తి కలిగించాయి. అయితే, కోవిడ్ థర్డ్‌వేవ్‌తో భారీ సినిమాల విడుదల వాయిదా పడటం నిరాశ కలిగించింది.

**– వెంకటేశ్– హైదరాబాద్, రాకేశ్– విశాఖపట్నం**

### కొత్త బంగారులోకం

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా అందించిన ప్రత్యేక కథనం ఆశావహ దృక్పథం కలిగించింది.

**– రామచందర్, హైదరాబాద్**

## ఏ పేజీలో ఏముంది




ధర్మబద్ధుడు.. కర్మయోధుడు 14

సాధన..శోధన 24

పుణ్యఫల 'మాఘం' 29

అత్యాశకు పోతే.. 44

నోట్లో నాలుక లేకుంటే ఏం లాభం? 48

నీవు తప్ప వేరెవరు? 52

శాండిల్యుడికి శారదా దర్శనం 56





దివ్య వైద్యుడవు నీవే..సూర్యదేవా! 58

వేదనారాయణుడి సన్నిధిలో సూర్యపూజోత్సవం 59

ఆరోగ్యానికి 'చిక్కుడు' 60

పొగడ్త మంచుకొండ 62

కచ మహర్షి 63

తార 64

బ్యాండేజీగా సాలెగూడు 66

బ్యాలెన్స్ అవసరం అనుపమ పరమేశ్వరన్ 67



Disclaimer Notice

Vidya Graphics Inc and / or Telugu Patrika, reserves the right to refuse advertisements for any reason. All prices of Advertisement are subject to change and on availability. The publishers of this magazine assume no responsibility for statements made by their advertisers, nor do they assume responsibility for statements / opinions expressed or implied in the columns / articles of the magazine. No part of this publication may be reproduced or transmitted in any form or by any mans, electronic or mechanical, without the permission from Vidya Graphics Inc or Telugu patrika. Advertising copy, logos, photos, and artwork appearing in the advertisements are the sole responsibility of individual advertisers, not of Vidya Graphics Inc or Telugu Patrika Magazine. All ediotorial photos are licensed under their respective owners.




అమ్మ అన్న పదం అద్భుతం అమ్మకి అద్భుతం మన జీవితం.




www.telugupatrika.net

www.telugupatrika.net February 2022 Volume:6 Issue:2

అమెరికా తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

మన తెలుగు... మన వెలుగు

ఎడిటర్: డా॥ కుమార్ అన్నవరపు Ph.D. (Journalism)

అసోసియేట్ ఎడిటర్: రాజేశ్వరి అన్నవరపు M.A. (Telugu)

www.telugupatrika.net

## సంపాదకీయం

# గురువే సర్వస్వం

గురుసేవ ఎలా చేయాలి?
సేవ అనేది చాలా పవిత్రమైనది.
ఇష్టముంటే చేయడం లేదా మానటం సేవ అనిపించుకోదు.
'ఈ శరీరం గురువుది. నా తనువు, మనసు, బుద్ధి గురువు ఆధీనంలోనే ఉన్నాయి. నేను స్వతంత్రుడను కాను' అనే భావంతో గురుసేవ చేసే వారు ధన్యులు.
గురుశిష్య సంబంధాలకు అద్దంపట్టే ఉదాహరణలు మన పురాణేతిహాసాల నిండా అనేకం ఉన్నాయి.
హితాహితాలు ఎరిగిన వాడు గురువు.
గురువు ఏది చెప్పాడో అదే హితాన్ని కలిగిస్తుంది.
గురువు పట్ల వినయం, నమత్ర, ఓర్పు, సహనం కలిగి ఉండాలి.
తెలియని విషయాలను వినయంగా తెలుసుకునే ప్రయత్నం చేయాలి.
గురువుకు ప్రత్యేకించి ఉపదేశ విధానమంటూ ఉండదు.
గురువు పలికే ప్రతి మాటను, సాధారణంగా చెప్పే విషయాలను శ్రద్ధగా విని, అందులోని సారాన్ని గ్రహించాలి.



గురువు ఏం చెబుతాడా? విందామని చకోర పక్షిలా ఎదురుచూస్తూ అంకితభావంతో గురుసేవ చేస్తూ ఉంటే గురువు తప్పక ప్రసన్నుడవుతాడు.
గురువుకు ఆగ్రహం కలిగితే హరుడు కూడా ఏమీ చేయలేడని నానుడి.
గురువు పట్ల మనం చూసే నమ్రతే హితాన్ని కలిగిస్తుంది.
భగవంతుడు ఎలా ఉంటాడు? అనే ఆరాటం సహజంగానే అందరిలోనూ ఉంటుంది.
భగవంతుడు ఎక్కడ ఉంటాడో తెలుసుకుంటే ఆయన రూపం ఎలా ఉంటుందో తెలుసుకోవచ్చు.
నిజానికి ఆలయాలు, మందిరాలు భగవంతుని సుగుణ రూపాన్ని విగ్రహ రూపంలో దర్శింపచేసి ఆరాధించడానికి ఉపకరిస్తాయి.
వాస్తవానికి భగవంతుడు మన హృదయాల్లోనే ఉంటాడు. ఉన్నాడు.
హృదయం పరిశుద్ధంగా, మనసు నిర్మలంగా ఉంటే దయాగుణం, ధర్మగుణం, హితకర్మాచరణ, భూతదయ, ఇతరులపై ప్రేమ భావం సహజంగానే కలుగుతాయి.
పైన చెప్పిన సుగుణాలన్నీ దైవ స్వరూపమే.
అవన్నీ దైవ గుణాలే.
భగవంతునికి ఒక రూపం ఎలా ఉంటుంది?
మంచి భావనకు ఏ రూపం ఉంటుంది?
భగవంతునిది కూడా అదే రూపం.
ఎవరు ఏ గుణాలు కలిగి ఉంటారో వారందరూ భగవత్ స్వరూపులే.
ఈ సత్యాన్ని మనకు విడమరిచి చెప్పగలిగేది ఒక్క గురువు మాత్రమే.

**అందరికీ రథసప్తమి శుభాకాంక్షలు**

- కుమార్ అన్నవరపు
రాజేశ్వరి అన్నవరపు

email: vidyagraphicsusa@gmail.com, telugupatrikausa@gmail.com
**Telugu patrika** (USPS # pending), February 2022, Volume 6, Issue 2 is published monthly by Telugu Patrika, 2105 Matthews view, Cumming, GA 30041. Application to Mail at Periodicals Prices Pending at Cumming, GA.
POSTMASTER: Send address changes to Telugu Patrika, 2105 Matthews View, Cumming GA 30041.

MANJI LAW, P.C.

# Immigration Attorneys

315 W. Ponce de Leon Ave.
Suite 400
Decatur, GA 30030

## EMPLOYMENT BASED IMMIGRATION:

- H-1B
- L1
- Labor Certification (PERM) Process
- I-140 Petition
- Adjustment of Status
- National Interest Waiver
- E-1/E-2 (Treaty Trade/Investor)
- EB-5
- B-1/B2 (Business/Visitor)
- F-1 Status

## FAMILY BASED IMMIGRATION:

- Marriage- Based Green Card
- Adjustment of Status through Family
- Consular Process
- Special Categories (VAWA, K or V Visa, or Widow(er) of USC)

## NATURALIZATION - BECOME A NATURALIZED U.S. CITIZEN:

- If you Have Been a Lawful Permanent Resident ("LPR") for Five Years
- Are a LPR Married to a U.S. Citizen ("USC") for 3 Years
- U.S. Military Members are often Eligible for Expedited Naturalization
- Through your parents

## REMOVAL DEFENSE - YOU MAY BE ELIGIBLE FOR:

- Relief from Removal
- Bond or Parole
- Cancellation Under the Violence Against Women Act ("VAWA")
- Protection Under the Convention Against Torture ("CAT")
- or Other Defenses

**Email attorney Navneet Sharma at navneet@manjilaw.com or call (470) 231-2669 to book a consultation.**




www.telugupatrika.net

అమెరికా

# తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

38 YEARS

www.telugupatrika.net

2022 2022

## ఫిబ్రవరి - 2022

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
|  |  | **1**<br>మాఘము<br>శు.పాడ్యమి.22:01<br>శ్రవణ.09:14<br>ధనిష్ఠ.07:23+<br>దు.09:41-10:23<br>23:30-00:24+<br>వ.12:56-14:24 | **2**<br>మాఘము<br>శు.విదియ.19:45<br>శతభిష.06:05+<br>దు.12:30-13:13<br>వ.14:12-15:42 | **3**<br>మాఘము<br>శు.తదియ.18:08<br>పూర్వాభాద్ర.05:28+<br>దు.11:05-11:48<br>15:20-16:03<br>వ.12:19-13:52 | **4**<br>మాఘము<br>శు.చతుర్థి.17:17<br>ఉత్తరాభాద్ర.05:39+<br>దు.09:40-10:22<br>13:13-13:56<br>వ.15:08-16:45 | **5**<br>మాఘము<br>శు.పంచమి.17:16<br>రేవతి.06:40+<br>దు.07:31-08:14<br>08:14-08:57<br>వ.18:09-19:49 |
| **6**<br>మాఘము<br>శు.షష్ఠి.18:07<br>అశ్విని.పూర్తి<br>దు.16:48-17:31<br>వ.04:11(+)-<br>05:54+ | **7**<br>మాఘము<br>శు.సప్తమి.19:45<br>అశ్విని.08:29<br>దు.13:13-13:56<br>15:22-16:05<br>వ.19:04-20:50 | **8**<br>మాఘము<br>శు.అష్టమి.22:00<br>భరణి.10:57<br>దు.09:38-10:21<br>23:32-00:25+<br>వ.00:25(+)-<br>02:13+ | **9**<br>మాఘము<br>శు.నవమి.00:38+<br>కృత్తిక.13:53<br>దు.12:30-13:14 | **10**<br>మాఘము<br>శు.దశమి.03:22+<br>రోహిణి.17:02<br>దు.11:04-11:47<br>15:24-16:07<br>వ.07:59-09:48<br>23:21-01:10+ | **11**<br>మాఘము<br>శు.ఏకాదశి.05:57+<br>మృగశిర.20:08<br>దు.09:36-10:20<br>13:14-13:57<br>వ.05:31(+)-<br>07:18+ | **12**<br>మాఘము<br>శు.ద్వాదశి.పూర్తి<br>ఆరుద్ర.22:58<br>దు.07:25-08:08<br>08:08-08:52 |
| **13**<br>మాఘము<br>శు.ద్వాదశి.08:12<br>పునర్వసు.01:23+<br>దు.16:53-17:36<br>వ.12:10-13:56 | **14**<br>మాఘము<br>శు.త్రయోదశి.09:58<br>పుష్యమి.03:19+<br>దు.13:14-13:58<br>15:26-16:09<br>వ.10:01-11:45 | **15**<br>మాఘము<br>శు.చతుర్దశి.11:12<br>ఆశ్లేష.04:44+<br>దు.09:34-10:18<br>23:33-00:25+<br>వ.16:52-18:34 | **16** ○<br>మాఘము<br>శు.పౌర్ణమి.11:55<br>మఖ.05:41+<br>దు.12:30-13:14<br>వ.17:12-18:52 | **17**<br>మాఘము<br>బ.పాడ్యమి.12:10<br>పూ.ఫల్గుని.06:12+<br>దు.11:01-11:45<br>15:27-16:11<br>వ.13:51-15:29 | **18**<br>మాఘము<br>బ.విదియ.11:59<br>ఉత్తర.ఫల్గుని.06:22+<br>దు.09:32-10:16<br>13:14-13:58<br>వ.13:27-15:03 | **19**<br>మాఘము<br>బ.తదియ.11:26<br>హస్త.06:12+<br>దు.07:18-08:02<br>08:02-08:47<br>వ.14:42-16:18 |
| **20**<br>మాఘము<br>బ.చతుర్థి.10:35<br>చిత్తా.05:47+<br>దు.16:57-17:42<br>వ.14:04-15:38 | **21**<br>మాఘము<br>బ.పంచమి.09:27<br>స్వాతి.05:06+<br>దు.13:14-13:59<br>15:28-16:13<br>వ.11:13-12:47 | **22**<br>మాఘము<br>బ.షష్ఠి.08:04<br>సప్తమి.06:26+<br>విశాఖ.04:11+<br>దు.09:29-10:14<br>23:34-00:25+<br>వ.10:29-12:01 | **23**<br>మాఘము<br>బ.అష్టమి.04:33+<br>అనురాధ.03:01+<br>దు.12:29-13:14<br>వ.07:59-09:30 | **24**<br>మాఘము<br>బ.నవమి.02:27+<br>జ్యేష్ఠ.01:37+<br>దు.10:58-11:43<br>15:29-16:14<br>వ.08:17-09:48 | **25**<br>మాఘము<br>బ.దశమి.00:09+<br>మూల.00:02+<br>దు.09:27-10:12<br>13:14-13:59<br>వ.09:06-10:35<br>22:33-00:02+ | **26**<br>మాఘము<br>బ.ఏకాదశి.21:42<br>పూర్వాషాఢ.22:19<br>దు.07:10-07:55<br>07:55-08:41<br>వ.08:57-10:26<br>05:43(+)-07:12+ |
| **27**<br>మాఘము<br>బ.ద్వాదశి.19:12<br>ఉత్తరాషాఢ.20:32<br>దు.17:01-17:47<br>వ.00:15(+)-<br>01:44+ | **28**<br>మాఘము<br>బ.త్రయోదశి.16:46<br>శ్రవణ.18:49<br>దు.13:13-13:59<br>15:30-16:16<br>వ.22:34-00:04+ | | | | | |

### పండగలు

ఫిబ్రవరి 1. చొల్లంగి అమావాస్య 2. మాఘ మాసం ప్రారంభం 3. మార్కండేయ జయంతి 5. శ్రీపంచమి/మదనపంచమి, వసంత పంచమి 7. రథ సప్తమి, సూర్య జయంతి 8. భీష్మాష్టమి 10.మహా నంద నవమి వ్రతం మధ్వ నవమి 12.భీష్మ ఏకాదశి, జయైకాదశి, అంతర్వేది తీర్థం 14.ప్రేమికుల దినోత్సవం విశ్వకర్మ జయంతి 19.ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి దినం 20. సంకష్టహర చతుర్థి 22.ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి 27. విజయైకాదశి వైష్ణవ విజయ ఏకాదశి 28. సోమ ప్రదోష వ్రతం, టైలర్స్ డే , కృష్ణ ద్వాదశీ వ్రతం

www.telugupatrika.net



నిన్ను చూసి చప్పట్లు కొట్టే పది వేళ్ళ కన్నా కన్నీరు తుడిచే ఒక్క వేలు మిన్న.

# REFINANCE AT A LOWER RATE



## Mortgage Interest Rates Drop to Historic Lows!

Act quickly -before rates go back up.

**CALL TODAY!**

---

**Ramesh Bodhireddy**

Mortgage Loan Originator, NMLS: 1837505

SLR Mortgage, Inc.

Tel: **678-982-5858**

Ramesh@SLRMortgage.com

4080 McGinnis Ferry Rd, Suite 1308,

Alpharetta GA 30005

www.SLRMortgage.com

SLR MORTGAGE

Now is the perfect time to refinance into a low 30-year fixed rate mortgage. If you have an ARM, a higher fixed-rate mortgage, or a first and second mortgage that you'd like to consolidate into one loan, then you should call immediately!

### Call Today for Pre-Approval or for free rate quotes on your

- Purchases
- Refinances
- New Construction Loans
- Zero Closing cost Loans
- Commercial Loans

**www.SLRMortgage.com**

is your online resource for personalized mortgage solutions, fast customized quotes, great rates, & service with integrity. We will help you navigate the Mortgage maze,make sure all the legalities are competently handled so that the closing goes smoothly and you can take possession of your new castle!


www.telugupatrika.net



# ధర్మబద్ధుడు.. కర్మయోధుడు

**పరిస్థితుల ప్రభావంతో శత్రుపక్షం వహించినా..
ఆయనెప్పుడూ హరిపక్షమే.
కొన్ని సందర్భాల్లో మౌనం వహించినా..
అవసరమైనపుడు ధర్మాన్ని లోకమంతా ఎలుగెత్తేలా చాటాడు. ఒళ్లంతా బాణాల ముల్లులు.. దేహమంతా రక్తపుధారలు.. కళ్లలో ప్రాణం మిణుకు మిణుకుమంటోన్న సందర్భం.. ఈ పరిస్థితుల్లో ఎవరైనా ఏది ధర్మం? ఏది అధర్మం? ఏది నీతి? ఏది రీతి? పాలకుడు, మనిషనేవాడు ఎలా నడుచుకోవాలి? ఏం చేయాలి? ఏం చేయకూడదు? వంటి మంచి విషయాలు బోధించగలరా?
కానీ, అటువంటి పరిస్థితుల్లోనూ ఆయన సత్యాన్ని చాటారు. ధర్మాన్ని ప్రవరించారు.
తాను అవన్నీ చెప్పగలిగినా.. ఆయన చెప్పినంత స్పష్టంగా చెప్పలేనని ఆ పరమాత్మే స్వయంగా ఆయన చేత చెప్పించాడు.
ఆ కురు వృద్ధుడు.. భీష్మ పితామహుడు.
అపంశయ్యపై ఆయనేం చెప్పారు? ఎవరికి చెప్పారు? అది ఈనాటి కాలమాన పరిస్థితులకూ సరితూగుతుందా?**

**భీష్మాష్టమి, భీష్మ ఏకాదశి, భీష్మ ద్వాదశి (ఫిబ్రవరి 8, 12, 13) సందర్భంగా ప్రత్యేక కథనం.**

ప్రతి నెలా అమావాస్యకు ముందు, పౌర్ణమికి ముందు రెండు ఏకాదశులు వస్తుంటాయి. వీటిలో వేటికవే ముఖ్యమైనవే అయినా.. ప్రధానంగా నాలుగు ఏకాదశులను విశేషమైనవిగా పరిగణిస్తారు. అవి-

**1. ఆషాఢ శుద్ధ ఏకాదశి (తొలి ఏకాదశి/శయన ఏకాదశి).**
**2. కార్తీక శుద్ధ ఏకాదశి**
**3. పుష్య శుద్ధ ఏకాదశి ( వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి)**
**4. మాఘ శుద్ధ ఏకాదశి (భీష్మ ఏకాదశి).**

మాఘ శుద్ధ ఏకాదశి భీష్మ ఏకాదశిగా ప్రతీతి. దీనినే భౌమి ఏకాదశి, జయ ఏకాదశి అని కూడా అంటారు. ఈరోజు కురు పితామహుడైన భీష్ముడిని తలుస్తూ తర్పణాలు విడుస్తారు. భీష్మ ఏకాదశి నాడు భీష్ముడికి తర్పణం సమర్పిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని అంటారు. భీష్ముడి కథ, ఆయన త్యాగనిరతి, రాజధర్మం, విష్ణు సహస్ర నామ స్తోత్ర ఆవిర్భావం వంటివి తెలుసుకోదగినవి. భీష్ముడు ధర్మరాజుకు బోధించిన రాజధర్మం, రాజనీతి సూత్రాలను ప్రస్తుతం 'భీష్మ మేనేజ్‌మెంట్' పేరుతో వ్యక్తిత్వ వికాస పాఠాలుగా బోధిస్తున్నారంటే ఆయన ఎంత ధర్మబద్ధుడో, ఎంత గొప్ప 'మెంటార్' అనేది అర్థం చేసుకోవచ్చు. ఆయన గురించి తెలుసుకోవడానికి ముందు అసలు ఏకాదశికి మన ఆచారంలో ఉన్న ప్రాశస్త్యం ఏమిటో తెలుసుకుందాం.

## ఏకాదశి పర్వం - ఉపవాస ఫలం పూర్వాపరాలు

మన భారతదేశం పుణ్యభూమి. భక్తితత్వానికి పుట్టినిల్లు. అచంచలమైన భక్తి విశ్వాసాలతో భగవదారాధన చేసి, దైవానుగ్రహాన్ని పొందేందుకు మన పూర్వులు ఏర్పరిచిన కొన్ని పర్వదినాలలో ఏకాదశి ఒకటి. మహా విష్ణువుకు అత్యంత ఇష్టమైన

www.telugupatrika.net


గెలవక పోవడం ఓటమి కాదు మళ్లీ ప్రయత్నించక పోవడమే ఓటమి.




- ✔ Purchases
- ✔ Refinances
- ✔ Commercial Loans

Shiva Vure
MLO, NMLS#1876791-GA#68098
Cell: 424.225.1656
www.sslendinginc.com
sslendinginc@gmail.com

SS Lending Inc
Connecting the Dots..

1770 Dahlia Dr, Cumming, GA -30040 NMLS#1885335-GA#68077 Ph:678.956.5969

www.telugupatrika.net

# ఏది రాజధర్మం?



అనగనగా బ్రహ్మదత్తుడనే రాజు. అతడికో చిలుకతో స్నేహం కుదిరింది. ఈ క్రమంలో చిలుకకు ఓ బిడ్డ పుట్టింది. బ్రహ్మదత్తుడి కుమారుడు ఆ చిలుకతో ఆడుకుంటూ ఒకసారి దాని పీక నులిమి చంపేశాడు. దీంతో తల్లి చిలుకకు గుండె మండిపోయింది. రాకుమారుడి రెండు కళ్లనూ పొడిచేసింది. దాంతో రాకుమారుడు అంధుడైపోయాడు. తల్లి చిలుక తన స్నేహితుడైన రాకుమారుడి తండ్రి వద్దకు వెళ్లి జరిగింది చెప్పింది.

‘రాజా! నీ కొడుకు నా బిడ్డను చంపి తప్పు చేశాడు. అందుకు ప్రతిగా నేను అతడి కళ్లను పొడిచి గుడ్డివాడిని చేశాను. ఇందులో నా తప్పేమీ లేదు. అయినా ఇకపై ఇక్కడ ఉండేలేను’ అని బ్రహ్మదత్తుడితో చిలుక అంది.

‘నువ్వన్నది నిజమే. జరిగినదాంట్లో నీ తప్పేమీ లేదు. నా కుమారుడు నీ బిడ్డకు హాని తలపెట్టాడు కాబట్టి ఫలితాన్ని అనుభవించాడు. మరి, నువ్వు నన్ను వదిలి వెళ్లనవసరం ఏమిటి? ఇకపై కూడా నాకు మిత్రుడుగానే ఉండు’ అన్నాడు బ్రహ్మదత్తుడు.

‘రాజా! నీ కొడుకును నేను అంధుడిగా మార్చేశాను. కాబట్టి నీలో నాపై పగ ఏర్పడి తీరుతుంది. ఇది నాలుగు రకాలుగా ఏర్పడవచ్చు. ఇతరుల భూమిని అపహరించడం వల్ల, ఆస్తి పంపకాల్లో అన్నదమ్ముల మధ్య, ఆడవారి మధ్య మాటామాటా పెరగడం వల్ల, ఎదుటి వారి మనసును గాయపరచడం వల్ల పగ పుడుతుంది. అలాంటి ప్రతికూల భావాలు ఒకసారి మొదలైతే ఇక వాటికి అంతం ఉండదు. అలాంటి విద్వేషపూరిత వాతావరణంలో ఎవరినీ నమ్మడానికి లేదు. నేను నీ కొడుకుకు అపకారం చేశాను కాబట్టి నీలో నాపై ద్వేషం మొదలయ్యే ఉంటుంది. కాబట్టి నీ తియ్యటి మాటలు వింటూ నేను ఇక్కడ ఉండలేను’ అంటూ చిలుక రివ్వున ఎగిరిపోయింది’.

**ఇది భీష్ముడు ధర్మరాజుకు ఒక సందర్భంలో చెప్పిన కథ.**

‘ధర్మరాజా! రాజనే వాడు చిలుక మాదిరిగా తన జాగ్రత్తలో తానుండాలి. రాజ్యంలో ఎవరినీ గుడ్డిగా నమ్మకూడదు. సుతిమెత్తగా మాట్లాడుతున్నట్టే ఉండాలే కానీ మనసు దృఢంగా ఉండాలి. అందరినీ నమ్మినట్టుండాలి. కానీ తన జాగ్రత్తతో తానుండాలి. ఎవరితోనూ హద్దులు దాటి చనువుగా ఉండకూడదు. వ్యసనాలకు బానిసై విచక్షణ కోల్పోకూడదు. అనుకున్న పని పూర్తయ్యే దాకా రహస్యాన్ని బయటపెట్టకూడదు. పూర్తిగా తీరని రుణం, పూర్తిగా ఆరని మంట, పూర్తిగా చల్లారని పగ.. ఈ మూడింటి విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలి. అవెప్పుడైనా ప్రాణాంతకంగా పరిణమించే ప్రమాదం ఉంది’ అని భీష్ముడు రాజధర్మం గురించి ధర్మరాజుకు బోధించాడు.

తిథులలో ఏకాదశి మొదటిది. దీనినే ‘హరివాసరము’ అంటారు. ఏకాదశి తిథి నాడు భక్తులు ఉపవాసం ఉంటారు. భగవన్నామ స్మరణ, జప, తన పారాయణాదులతో భగవంతుడికి సమీపం (ఉప)లో మనసును ఉంచడమే (వాసము) ఉపవాసం. ప్రతి ఏకాదశికి ఉండే నియమాలే భీష్మ ఏకాదశికి కూడా వర్తిస్తాయి. భీష్ముడు అందించిన విష్ణు సహస్ర నామాలను భీష్మ ఏకాదశి నాడు జపిస్తే విశేష ఫలితం దక్కుతుందని అంటారు. ఈ కారణంగానే భీష్మ ఏకాదశిని ‘విష్ణు సహస్ర నామ జయంతి’ అని కూడా పిలుస్తారు. భగవద్గీతను పఠించేందుకు కూడా ఇది అనువైన తిథి. భీష్మ ఏకాదశి (12, ఫిబ్రవరి 2022)కి ‘జయ ఏకాదశి’ అనే మరో పేరు కూడా ఉంది. అంటే, ఈనాడు ప్రారంభించే ఏ పనైనా విజయవంతం అవుతుందనేది ఓ నమ్మకం. భీష్మాష్టమి (8, ఫిబ్రవరి 2022) మొదలుకుని భీష్మ ద్వాదశి (13, ఫిబ్రవరి 2022) వరకు ఉన్న ఐదు రోజులకు ‘భీష్మ పంచకం’ అని పేరు. ఏకాదశి రోజున ఉపవాస వ్రతం చేయడం వలన పది రోజుల నుంచి తిన్న ఆహారంలో చేరిన మలినాలు, వ్యర్థాలు, అధికోష్ణ పదార్థాలు కరిగి బయటకు పోతాయి. ఏకాదశి రోజున చేసే ఉపవాసం



వల్ల ఇవన్నీ బయటకు పోయి శరీరం శుభ్రపడుతుంది. ఈరోజు జీర్ణక్రియకు విశ్రాంతి లభిస్తుంది. మనకు ముఖ్యంగా విటమిన్ ‘ఎ’, విటమిన్ ‘సి’ అవసరం. కాబట్టి ద్వాదశి నాడు విటమిన్ ‘ఎ’ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలైన ఆకుకూరలను, విటమిన్ ‘సి’ కలిగిన పండ్లు వంటి వాటిని ఆహారంలో భాగం చేసుకుంటారు.

### విష్ణు సహస్ర నామ ప్రబోధకుడు ఆయనే

భీష్ముడు కురుక్షేత్రంలో తనువు చాలించే సమయంలో ధర్మరాజుకు విష్ణు సహస్ర నామ స్తోత్రాన్ని ఉద్బోధించిన పరమ పవిత్రమైన తిథి– భీష్మ ఏకాదశి. భీష్ముడు పరమపదం కోరిన మాఘ శుద్ధ అష్టమిని భీష్మాష్టమిగానూ, మాఘ శుద్ధ ఏకాదశిని భీష్మ ఏకాదశిగానూ పరిగణిస్తారు. భీష్ముడు తన తండ్రి ఆనందం కోసం, సుఖ సంతోషాల కోసం, స్వసుఖాలను, జీవన మాధుర్యాన్ని తృణప్రాయంగా త్యజించి, ‘నా జీవితంలో వనితకు, వివాహానికి తావులేదు’ అని సత్యవతికి వాగ్దానం చేసి, భీషణ ప్రతిజ్ఞకు కట్టుబడిన త్యాగశీలి. అందుకే ఆయన భీష్ముడయ్యాడు. భీష్ముడికి తాను కోరుకున్న సమయంలో తనువు చాలించగలిగే

www.telugupatrika.net



విజయానికి రహస్యం ఆత్మవిశ్వాసమే. విజయానికి మూలం పట్టుదల.

ITA
IncorpTaxAct
Fast | Accurate | Professional

The Legal process of creating a company can be lengthy and complicated. We will handle the many forms and requirements of legal documents allowing you to focus on the other aspects of your new business.

Want to open a INC., LLC., or Non-profit? Let us handle the legal process!

Create your new company for only $150!



Umang Thakkar

**Call 770-682-3119 to schedule a FREE CONSULTATION and FREE TAX PLANNING Session today**



- Individual Taxes
- Corporate Taxes
- Tax Planning
- Representation
- Audit Support
- Foreign Assets & Income Reporting
- Accounting services
- Payroll Services
- Sales Tax Returns
- Incorporation
- Corporate Compliance
- Registered Agent

www.incorptaxact.com
umang@incorptaxact.com

4080 McGinnis Ferry Road, Ste 204, Alpharetta, Georgia 30005

payroll360

***Payroll & HR Services Simplified***

Accurate | Affordoble | Timely

- Comprehensive Payroll Processing & HR support
- Quarterly & End of year Payroll Tax Returns
  End of year W-2s and 1099s
- Direct Deposit, Individual Employee login & Master Employer Access
- Filling Workers Compensation Audit
- Support with DOL & Payroll Returns Audit
- New Employer Withholding & DOL Registrations
- Multi-state Payroll and Tax Return Fillings
- HR Support with Employee On-boarding,E-Signing of I-9 and W4
- Online Offer Letters, Online Timeclock and Online Time-off Request Overtime calculations
- Online Employee Files



payal@payroll360.pro

***Contact us today!***

4080 Mcginnis Ferry Rd,
Bldg 200 , Ste 204
Alpharetta , GA 30005
(678) 894-9230
payroll@payroll360.pro

www.telugupatrika.net



# మరి.. ఆరోజేం చేశావు తాతా?

అంపశయ్యపై ఉన్న భీష్ముడు ధర్మరాజుకు రాజధర్మాల గురించి బోధిస్తున్నాడు. ఏ క్షణంలోనూ రాజనీతి నుంచి ఇంచు కూడా తప్పుకోవద్దని చెబుతున్నాడు. ధర్మరాజు



శ్రద్ధగా వింటున్నాడు. అంతలో, పక్కనే ఉన్న ద్రౌపది అందుకుంది.

‘ఈరోజు ఇన్ని నీతులు చెబుతున్నావు కదా తాతయ్యా! మరి ఆనాడు నాకు అంత అవమానం జరుగుతుంటే ఈ ధర్మాలు, నీతులు ఏమయ్యాయి?’ అని సూటిగా అడిగేసింది.

‘అవును ద్రౌపదీ! నా దేహం దుర్యోధనుడి ఉప్పు తిన్నది. నా ఆధీనంలో లేదు. నాకు తెలుసు ఆనాడు నీకు అవమానం జరుగుతుందని. కానీ, నా దేహం నా మాట వినలేదు. ఆనాడు అంతటి ఘోరాన్ని, పాపాన్ని మౌనంగా చూశాను కాబట్టే, ఆ పాప ప్రక్షాళన కోసం ఇన్నాళ్లూ అంపశయ్యపై పడి ఉన్నాను’ అని భీష్ముడు ద్రౌపదికి బదులిచ్చాడు. ఇంకా ఆయన ఇలా బదులిచ్చాడు.

‘నాడు హస్తిన సింహాసనాన్ని కాపాడుతానని నా తండ్రికి నేను మాటిచ్చాను. ఆ వాగ్దానానికి కట్టుబడి ఉండిపోయాను. కానీ, పరిస్థితుల ప్రభావంతో విశేష ధర్మాన్ని పక్కన పెట్టాల్సి వచ్చింది. హే ద్రౌపదీ! నా కృష్ణ భక్తిలో ఎలాంటి కల్మషం లేదు. కానీ, నా శరీరం దుష్టమైపోయింది. దాన్ని పరిశుద్ధం చేసుకోవడానికే నేడీ అంపశయ్యపై పడున్నాను. అందుకు కాబట్టి ఈరోజు నేను ధర్మాలను బోధించవచ్చు’ అని వివరణ ఇచ్చాడు.

ఈ విధంగా ఆయన ధర్మరాజుకు, తక్కిన పాండవులకు తన రాజధర్మాలను బోధించడం కొనసాగించాడు.

ఆనాడు అంపశయ్యపై ఉండి భీష్ముడు బోధించిన రాజనీతి, రాజధర్మాలు నేటి పాలకులకు, నేటి సమకాలీన రాజకీయాలకు కూడా వర్తిస్తాయి. మంచి పాలనకు బాటలు వేస్తాయి.

వరం ఉంది. అందుకే ఆయన మార్గశిర మాసంలో అంపశయ్య మీదకు చేరుకున్నా, ఉత్తరాయణ పుణ్య కాలం వచ్చే వరకు వేచి ఉన్నాడు. ఉత్తరాయణం ప్రవేశించిన తరువాత మాఘ శుద్ధ అష్టమి నాడు తనను ఐక్యం చేసుకోవాలని ఆ కృష్ణ పరమాత్మను వేడుకున్నాడు. తనను చూసేందుకు అంపశయ్య వద్దకు వచ్చిన ధర్మరాజుకు రాజనీతిలోని సారాంశమంతా బోధించాడు. అటువంటి భీష్ముడిని కొలిచేందుకు ఆయన నిర్యాణం చెందిన తరువాత వచ్చే మాఘ శుద్ధ ఏకాదశిని భీష్మ ఏకాదశిగా జరుపుకుంటారు. భగవద్గీతను కృష్ణుడు నేరుగా చెప్పాడు కానీ, విష్ణు సహస్ర నామాలను మాత్రం భీష్ముడి ద్వారా చెప్పించాడు. భీష్మ ఏకాదశి నాడు భీష్మాచార్యుడిని తలుచుకుంటే పితృ దేవతలకు స్వర్గలోక ప్రాప్తి కలుగుతుంది. అంతేకాకుండా ఆ రోజు పసుపు రంగు వస్త్రాలు ధరించి విష్ణు సహస్ర నామ స్తోత్రాన్ని వినే వారికి మోక్షం సిద్ధిస్తుందని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి.

దేనివల్ల మనుషులకు శుభం కలుగుతుంది? అన్ని ధర్మాలలోకెల్లా ఉత్తమ ధర్మం ఏది? దేనిని జపించడం వల్ల మనిషి సంసార బంధాల నుంచి విముక్తి పొందుతాడు? అని ధర్మరాజు అంపశయ్యపై ఉన్న భీష్ముడిని అడుగుతాడు.



ధర్మరాజు ప్రశ్నలకు భీష్ముడు జవాబులు చెబుతూ ‘జగత్ ప్రభుం, దేవదేవం అనంతం పురుషోత్తమం’ అని చెబుతూ ‘అనాది నిధానం విష్ణుం, సర్వలోక మహేశ్వరం, లోకాధ్యక్షం స్తువన్నిత్యం, సర్వదు:ఖాతి గో భవేత్. ఆది అంతము లేని, సర్వవ్యాపి అయిన, దేవదేవుడైన, భగవంతుడైన విష్ణు స్తుతి వల్ల సర్వదు:ఖాలు తొలగుతాయి’ అని చెబుతాడు.

‘ఏషమే సర్వ ధర్మానాం ధర్మాధిక తమో మత:’ (‘ఇదియే అన్ని ధర్మముల్లోకి ఉత్తమ ధర్మమని నా మాట’ అంటాడు భీష్ముడు).

## ధర్మానికి కట్టుబడిన యోధుడు

భీష్ముడు కౌరవ, పాండవులకు పితామహుడు. యావజ్జీవం తన యావచ్ఛక్తినీ వినియోగించి కురు సామ్రాజ్యాన్ని సంరంక్షించిన మహా యోధుడు మాత్రమే కాదు.. గొప్ప హరిభక్తుడు. పుట్టిన క్షణం నుంచీ రణరంగంలో ప్రాణత్యాగం చేసే వరకు ఒక్క ధర్మ విరుద్ధమైన పనీ చేసి ఎరుగడు. మచ్చలేని మనిషి. ఆయన ఏ అధర్మమైనా చేసినట్టు కనిపిస్తే, అది చూపు దోషమేనని చెప్పాలి. సకల పాప ప్రక్షాళన, క్షమ గల గంగానదికి స్వయానా పుత్రుడు, అష్ట వసువులలో ఒకరి అవతారమైన దివ్య పురుషుడూ అయిన భీష్ముడు అధర్మం ఎలా చేస్తాడు? గంగమ్మ తల్లి ఆయనను బృహస్పతి, శుక్రాచార్యుడు, పరశు రాముడు వంటి అసమాన ప్రజ్ఞాశాలురైన

www.telugupatrika.net


“గతం గురించి ఆలోచించి భవిష్యత్తును పాడుచేసుకోవడం మూర్ఖుల లక్షణం!!”



# PATEL® BROTHERS



*"Celebrating Our Food.. Our Culture"*

**One Stop Shop for Fresh & Finest Products**

- Fresh Vegetables
- Fresh Sweets
- Ayurvedic Medicines
- Spices
- Dairy
- Frozen Products
- Cookware
- Ready to Eat Items etc.,

BEST TASTE SWAD® IN TOWN

**Winter hours: Sunday to Thursday 10.00 am to 8.00 pm.**
**Friday & Saturday 10.00 am to 8.30 pm.**

**Phone: 770-781-6557, Fax: 770-781-6577**

**email.: suwanee@patelbros.com**

*With Best Compliments from*

**Patel Brothers**
1709 Church Street
Suite #F
Decatur, GA

**Patel Brothers**
3230 Caliber Street
Suite B 100
Suwanee, GA 30024

**Patel Brothers**
2646 George Busbee
Pkwy NW
Kennesaw,
GA 30144

www.telugupatrika.net



# కాకి - హంస

**భీష్ముడు ధర్మరాజుకు రాజనీతి, ధర్మసూత్రాలను బోధిస్తూ అనేక కథలను చెప్పాడు. వాటిలో ఇదొకటి..**

పూర్వం ఓ ధనిక వర్తకుడు ఉండే వాడు. అతడికి ముగ్గురు పిల్లలు. ముగ్గురూ ముచ్చటగా ఓ కాకిని పెంచుతూ ముద్దు చేయసాగారు. ప్రతిరోజూ తాము తినగా మిగిలిన ఎంగిలి ఆహారాన్ని దానికి విదిలిస్తే.. అలా విదిల్చిన ఎంగిలి మెతుకులు తింటూ కాకి భలే గుండ్రంగా తయారైంది. రోజూ మృష్టాన్నం దొరకడంతో కాకి అతిశయం పోయింది. గర్వం పెరిగింది. అసలు తనలాంటి పక్షి ఈ భూమ్మీద లేదన్నంతగా దానికి పొగరు పెరిగిపోయింది. ఆ పొగరుకు తగినట్టుగానే మిగతా పక్షులను చులకన చేయడం మొదలుపెట్టింది.

కాలం ఇలా సాగుతుండగా, ఒకరోజు ఓ హంసల గుంపు ఒకటి వినువీధిలో ఎగురుతూ కాకికి కనిపించింది. వెంటనే కాకి వాటి వద్దకు వెళ్లి.. 'మీ వాలకం చూస్తుంటే నాకు జాలి వేస్తోంది. ఎలాంటి కదలికలు లేకుండా నిదానంగా సాగడం మాత్రమే మీకు తెలుసు. అదే నేనైతేనా? నూటొక్క రకాలుగా ఎగరగలను. ఒక్కో భంగిమలోనూ వందల యోజనాల దూరం ప్రయాణించగలను. కావాలంటే నాతో పోటీ పడి చూడండి' అంటూ హంసలకు సవాల్ విసిరింది.

కాకి మాటలు విన్న ఓ హంస దాని వద్దకు వెళ్లింది.

'మేం ఎక్కడో మానస సరోవరం నుంచి ప్రయాణిస్తున్నాం. అంతలేసి దూరాలను ప్రయాణించగలం కాబట్టే లోకం మమ్మల్ని గౌరవిస్తుంది. మాతో నీకు పోటీ ఏమిటీ?' అంటూ కాకిని ఆ హంస సమాధానపరిచే ప్రయత్నం చేసింది.

కానీ, కాకికి పొగరు తలకెక్కింది కదా! వెనక్కి తగ్గే వినయం కోల్పోయింది.

'నాతో పోటీ అంటే భయపడి ఇలాంటి సాకులు చెబుతున్నావు. నీకు నిజంగా దమ్ముంటే నాతో పోటీకి రా!' అంటూ రెచ్చగొట్టింది.

దాంతో కాకి, హంస పోటీకి సిద్ధమయ్యాయి. ఒక్కసారిగా గగనతలంలోకి ఎగిరాయి. కాకి మంచి హుషారుగా ఎగరడంలో తనకున్న విద్యలన్నీ ప్రదర్శించడం మొదలుపెట్టింది. గాలిలో పల్టీలు కొడుతూ రకరకాల విన్యాసాలు చేసింది. హంస మాత్రం తనకు తెలిసిన ఒకే భంగిమలో నిదానంగా ఎగరసాగింది.

పోటీలో హంస ఎగురుతున్న తీరును చూసి కాకి పగలబడి నవ్వింది.

'ఇలా అయితే గమ్యం చేరుకున్నట్టే! చూస్తుంటే నువ్వు ఏమాత్రం నాతో సరితూగలేవనిపిస్తోంది' అంటూ హంసను ఎగతాళి చేసింది.

కానీ, హంస మాత్రం చిరునవ్వే సమాధానంగా ముందుకు సాగింది. చూస్తూ చూస్తూ ఉండగానే తీరం దూరమైపోయి సముద్రం లోపలికి వెళ్లిపోయింది. ఎటుచూసినా ఎడతెగని నీరే కనిపించసాగింది. అలసిపోయి కాలు మోపేందుకు, ఇసుమంతైనా ఇసుక కనిపించలేదు. దీంతో కాకికి గుండె గుభేల్‌మంది. ధైర్యం తెచ్చుకుని ముందుకు సాగుదామంటే దాని ఒంట్లో ఓపిక నశించిపోయింది. మరికొద్ది క్షణాలకు రెక్కలు కూడా ఆడించలేని స్థితికి చేరుకుంది. ఇక నిదానంగా నీటి మీదకు జారిపోవడం మొదలుపెట్టింది.

'ఓ హంస మిత్రమా! ఇక నేను ఎగరలేకపోతున్నాను. ఈ సమయంలో నువ్వు మాత్రమే నా ప్రాణాలను కాపాడగలవు. దయచేసి నన్ను రక్షించు' అని కాకి వేడుకుంది.

కాకి అరుపులు విని వెనక్కి చూసిన హంసకు విషయం అర్థమైంది. కాకి పొగరు దాని ప్రాణాల మీదకు వచ్చిందని తెలిసింది. అయినా జాలిపడి కాకి చెంతకు వెళ్లి దానిని నోట కరుచుకుని ఒడ్డుకు చేర్చింది.

కాకి పశ్చాత్తాపంతో హంసను చూసి ఇలా అంది..

'మిత్రమా! ఎంగిలి మెతుకులు తిని బలిసిన నేను కన్నూమిన్నూ కానక నిన్ను రెచ్చగొట్టాను. నా ప్రాణాల మీదకు తెచ్చుకున్నాను. పెద్ద మనసుతో నువ్వు నన్ను ఆదుకోకపోతే ఆ సముద్రంలోనే సమాధి అయిపోయే దానిని. ఇక మీదట ఎప్పుడూ నా యోగ్యతను మరిచి గొప్పలకు పోను. దయచేసి నన్ను క్షమించు'.

ఈ కథ ద్వారా అహంకారం, అధికార దర్పం, గర్వంతో విర్రవీగుతూ ఇతరులను చులకనగా చూడరాదని, అలా చేస్తే భంగపాటు తప్పదని ధర్మరాజుకు భీష్ముడు నీతిని బోధించాడు.

ఆచార్యుల వద్ద సర్వ శాస్త్రాలలోనూ సుశిక్షితుడిని చేసిన తరువాతే తెచ్చి తండ్రి శంతనుడికి అప్పగించింది. ఆయనను మించిన ధర్మజ్ఞుడూ, ధర్మాచరణ తత్పరుడూ లేరని ధర్మరాజు, శ్రీకృష్ణుడు అంటారు.

భీష్ముని పుట్టుక అద్భుతం. ఆయన జీవితం మహాద్భుతం. నిర్యాణం అంతకంటే అద్భుతాల్లోకెల్లా అద్భుతం. పితృభక్తితో ఆయన చేసిన యావజ్జీవ బ్రహ్మచర్యాచరణ అనే భీష్మ ప్రతిజ్ఞ న భూతో న భవిష్యతి. చతుర్దశ భువనాల సార్వభౌమత్వమైనా భీష్ముడి కర్తవ్య పాలన ముందు గడ్డిపోచతో సమానం. తనకు ఏ మాత్రమూ ఇష్టం లేని యుద్ధంలో, తను అధర్మపక్షమని భావించే కౌరవుల పక్షాన, తాను ఎంతగానో అభిమానించే పాండుపుత్రులకు విరుద్ధంగా, అపజయం నిశ్చయం అని తెలిసీ, తన యావచ్ఛక్తినీ ఉపయోగించి పోల్గొని, అజేయుడైనా నేలకొరిగిన ఈ కర్తవ్య పరాయణుడి జీవిత చరిత్రలో ప్రతి ఘట్టమూ రోమాంచాన్ని కలిగిస్తుంది.

బాణాలతో శరీరమంతా తూట్లు పడి, అంపశయ్య మీద పరలోక ప్రయాణానికి అనువైన పుణ్యతిథి కోసం ప్రతీక్షిస్తూ ఆయన ధర్మరాజుకు చేసిన ధర్మబోధ సదృశమైంది. 'విష్ణు సహస్ర నామ స్తోత్రం' ఆయన మానవాళికి అందించిన మహిమాన్వితమైన మహా మంత్రం. ఆయనను ప్రహ్లాద, నారద, పరాశర, పుండరీకాది పరమ భాగవతుల శ్రేణిలో నిలపడానికి ఆ ఒక్కటీ చాలు. భీష్ముడు ప్రాణ ప్రయాణ సమయంలో కూడా శ్రీకృష్ణుడిని తనివి తీరా స్తుతించి, ఆయన సమక్షంలోనే, ఆయన అనుమతితోనే శరీర త్యాగం చేసిన ఘట్టం ఉదాత్తమైనది.

భారత సంగ్రామం ముగిసిన తరువాత భీష్ముడు అంపశయ్యపైనే ఉండిపోయాడు. ఎక్కడి వాళ్లు అక్కడికి వెళ్లిపోయారు. సుమారు నెల రోజులు గడిచాయి. పాండవులకు ధర్మబోధ చేయించాలని కృష్ణుడు తలిచాడు.

www.telugupatrika.net



"చావు బ్రతుకులు ఎక్కడో లేవు. ధైర్యంలోనే బ్రతుకు ఉంది. భయంలోనే చావు ఉంది."

# RAMANA
COACHING CENTER
YOUR SUCCESS IS OUR PASSION




## PSAT
7th AND 8th GRADE

## SAT/ACT PREP
9th TO 12th GRADE

## STAY AHEAD & YOUNG WIZARD
5th TO 12th GRADE

VIRTUAL CLASSES

QUALITY EDUCATION

GUARANTEED SCORE IMPROVEMENT
CONDITIONS APPLY*

## CLAIM YOUR

- FREE TRIAL CLASS
- FREE INFO. SESSION
- NO REGISTRATION FEES
- QUALIFIED & EXPERIENCED TEACHERS
- $12.50/HR ONLY (*SAT CLASS)
- $100 OFF ON UPFRONT PAYMENT

DON'T JUST TAKE OUR WORD FOR IT...

*Our Student*

**Mohsin M.**
Score increased by 540 points

*Our Student*

**Akshata T.**
Scored 1590 on her SATs

*Our Student*

**Veer P.**
Score increased by 500 points

*CEO & PRESIDENT*
**Mr. Ramana Atmakuru**

"We hire **experienced** and **qualified** instructors who adopt a **personalized approach** and lead our students to **success**!"

cumming.ga@ramanacoachingcenter.com (470)560-3336

www.telugupatrika.net



ఉన్నట్టుండి కృష్ణుడు పాండవులతో మాట్లాడటం మానేశాడు. పాండవుడు ఎందుకో, ఏమోనని కంగారుపడ్డారు. ఏమైందని కృష్ణుడిని అడిగారు.
'మాంధ్యాతి భగవాన్ భీష్మ: తపోమే తద్గతం మన:' అన్నాడు కృష్ణుడు.
అంటే కురుక్షేత్రంలో అంపశయ్యపై ఉన్న భీష్ముడు నన్ను తలుచుకుంటున్నాడని అర్థం.
'భీష్ముడు నన్ను తలుచుకుంటున్నాడు. అందుకే ఉన్నట్టుండి నా మనసు అటు వెళ్లిపోయింది' అని పాండవులతో చెప్పాడు కృష్ణుడు. ఇంకా వారితో ఇలా అన్నాడు.
'పాండవుల్లారా! రండి. బయల్దేరండి. భీష్ముడి వద్దకు వెళ్దాం. ఎందుకంటే భీష్ముడు ఆస్తికాగ్రేసరుడు. ధర్మాన్ని పోషించి పట్టిన వాడు. శాస్త్రాలను పూర్తిగా ఆకళింపు చేసుకున్న మహనీయుడు. మానవాళి తరించడానికి కావాల్సిన మార్గాలను గురించి స్పష్టంగా తెలిసిన మహనీయుడు. సులభంగా జీవకోటిని తరింపచేయడం ఎలాగో తెలుసుకున్న ఆదర్శవంతుడు. ధర్మం విషయంలో ఏ సంశయం ఉన్నా ప్రామాణికంగా తీర్చగలిగిన వ్యక్తి ఈ భూమ్మీద భీష్ముడు మాత్రమే. ఆయన దేహం నుంచి ప్రాణం నిష్క్రమించే సమయం ఆసన్నమైంది. ఆయన అస్తమిస్తే లోకంలో ధర్మ సంశయాలను తీర్చే వారుండరు. అందుకే సూక్ష్మ విషయాలను తెలుసుకుందురు రండి' అని పాండవులతో సహా కృష్ణుడు అంపశయ్యపై ఉన్న భీష్ముడి వద్దకు బయల్దేరాడు.
అప్పటికి అక్కడ భీష్ముడు ముప్పై రోజులుగా బాణాల అంపశయ్యపై పడి ఉన్నాడు. దేహం నిండా బాణాలు. శక్తి పూర్తిగా క్షీణించిపోయింది. అసలే మాఘ మాసం.. ఎండకు ఎండుతూ, మంచుకు తడుస్తూ, రక్తమోడుతూ ప్రాణాలు విడవడానికి శుభ ఘడియల కోసం కళ్లలో ప్రాణాలు నిలుపుకుని ఉన్నాడు. నీరు లేదు. ఆహారం లేదు. ఎప్పుడంటే అప్పుడు ప్రాణాలు విడవగల శక్తి భీష్ముడి సొంతం. కానీ, ఆయన ఇన్ని బాధలు భరిస్తూ ఎందుకు ఉండిపోయాడు? ఉత్తరాయణ పుణ్యకాలం వరకు ఆగాలని అనుకున్నాడు. అలాగే నాలుగు మంచి మాటలు చెప్పాలనుకున్నాడు.
మాఘ శుద్ధ ఏకాదశి నాడు ప్రాణం విడవాలని భీష్ముడు నిర్ణయించుకున్నాడు. నిజానికి మనసులోనే కృష్ణుడిని సాక్షాత్కరించుకోగలిగిన వాడు భీష్ముడు. తన హృదయ మందిరంలోనే కృష్ణుడితో మాట్లాడగలిగే వాడు. అంత జ్ఞానికి ఆ రోజు.. ఈరోజు ప్రాణం విడవాలనే నియమం కూడా లేదు. 'మాతా పితా భ్రాతా నివాస శరణం సుహ్రుత్ గతి గమ్యం సర్వం నారాయణ' అని నమ్మిన వాడు భీష్ముడు. ఆయన సర్వం శ్రీకృష్ణుడే అని విశ్వసించిన వాడు. కాబట్టి ఆయన ఎప్పుడు ప్రాణాలు విడిచినా భగవంతుడి సాయిజ్యం కలగక మానదు.
అయినా, అన్ని రోజులు భీష్ముడు అంపశయ్యపైనే ఎందుకు ఉండిపోయాడు? భీష్ముడికి తను చేసిన దోషం ఒకటి స్పష్టంగా జ్ఞాపకం ఉంది. చేసిన ప్రతి దోషం శరీరంపైనే రాసి ఉంటుందట. అది తొలగితే తప్ప సద్గతి ఏర్పడదట. మరి, భీష్ముడు ఏం దోషం చేశాడు.?
ద్రౌపదికి నాడు సభామధ్యంలో అవమానం జరుగుతుంటే ఏం చేయలేకపోయాడు. చూస్తుండిపోయాడు. భగవత్ భక్తురాలికి అవమానం జరుగుతుంటే కిమ్మనకుండా ఉండిపోయాడు.



ఆయనే కాదు కట్టుకున్న భర్తలు సైతం కౌరవులకు బానిసలైపోయారు. వారు కూడా తమ భార్యకు జరుగుతున్న అవమానాన్ని అడ్డుకోలేకపోయారు. కౌరవులను ఎదిరించడానికి వారికి అవకాశం లేకుండాపోయింది. కాబట్టి వారు కేవలం సామాన్య ధర్మాన్నే పాటించారు. సాటి మనిషిగా ఆమెను కాపాడాలనే విశేష ధర్మాన్ని పక్కన పెట్టారు.
శ్రీకృష్ణుడు తన భక్తులకు జరిగే అవమానాన్ని సహించలేడు. అలా అవమానించినందుకే వంద మంది కౌరవులను మట్టుబెట్టాడు. ఆ దోషంతో పాండవులకూ అదే గతి పట్టేది. కానీ, అలా చేస్తే చివరకు తను ఎవరిని రక్షించాలని అనుకున్నాడో ఆ ద్రౌపదికే నష్టం జరుగుతుందని వారిని అట్టే ఉంచాడు. ఈ విషయం భగవంతుడే అర్జునుడికి చెప్పాడు.
'ఎప్పుడైతే ద్రౌపదిని నిండు సభలో వారు అవమానించారో అప్పుడే వారిని తీసి పారేశాను. ఇప్పుడు వారు కేవలం కాలిపోయిన కాగితం వలే ఉన్నారే తప్ప, వారిని నేను ఎప్పుడో ఏరి పారేశాను. నీకు ఆ గౌరవం కట్టబెట్టడానికే యుద్ధం చేయాలని చెబుతున్నాను' అని రణరంగంలో అసలు నిజాన్ని బోధించాడు అర్జునుడికి కృష్ణుడు.
అంతేకాదు, యుద్ధం ముగిశాక, 'మీరు కొన్ని విషయాలను ఇంకా నేర్చుకోవాలి' అన్నాడు కృష్ణుడు పాండవులతో.
'ఆ విషయాలు చెప్పించడం కోసమే భీష్మ పితామహుడిని ఇంకా ఉంచాను' అంటూ పాండవులను వెంటబెట్టుకుని భీష్ముడి వద్దకు వచ్చాడు కృష్ణుడు.

**'పితామహా!** పాండవులు వచ్చారు. వారికి ధర్మాన్ని బోధించు' అన్నాడు కృష్ణుడు. అందుకు అనువుగా భీష్మ పితామహుడికి అంపశయ్యపై దేహ బాధలు కలగకుండా వరం ఇచ్చాడు. 'నాతో ఎందుకు చెప్పిస్తున్నావు? నువ్వే చెప్పొచ్చు కదా!' అన్నాడు భీష్ముడు.
'నేనే చెప్పవచ్చు. కానీ, నీలాంటి అనుభవజ్ఞుడు చెబితే వచ్చే స్పష్టత నేను చెబితే ఉండదు. నేను చెబితే అది తత్వం. అదే నువ్వు చెబితే తత్వ ద్రష్టం. తత్వాన్ని చూసిన వాడు తత్వాన్ని చెప్పాలే కానీ, తత్వం తన గురించి తాను చెప్పుకోలేదు. నేల.. తాను ఇంతసారం అని చెప్పుకోగలదా? ఆ నేలలో పండిన మొక్క చెబుతుంది. ఆ నేల ఎంత సారవంతమైనదో!' అంటూ కృష్ణుడు భీష్ముడితో పాండవులకు ధర్మాన్ని బోధింపచేశాడు. అదే సమయంలో విష్ణు సహస్ర నామాలను ఆవిర్భవింప చేశాడు.

www.telugupatrika.net


"ప్రపంచంలో అన్నింటి కంటే అత్యంత కష్టమైన విషయం, ఎదటి వారిని అర్థం చేసుకోవడమే"




www.telugupatrika.net

contact@nilgirisbakery.com

www.nilgirisbakery.com

- Birthday & Wedding Cakes
- Paninis & Wraps
- Freshly Baked Pizzas
- Chaat & Drinks
- Bombay Specials
- Indian Appetizers and Specials
- Cookies & Bread
- Naan, Biryani & Indian Curries available

Thalapakattu Biryani's (Mutton, Chicken)

2569, Peachtree Pkwy, Suit 260, Cumming, GA 30041
Ph : (470) 253-7678 / (678) 216-9110



# సాధన..శోధన

దైవచింతనతోనే పాప భావన పటాపంచలవుతుంది. ఏ మత సంప్రదాయమైనా భగవంతుడిని భక్తితో కొలిస్తే మంచే జరుగుతుందని బోధిస్తుంది.
జీవితంలో ఎన్నో మలుపులు.. మరెన్నో మజిలీలు.. ప్రతి మలుపులో అనుభవాలు, అనుభూతులు.. వాటితో పాటే ప్రతికూలతలు. సుఖాలు పలకరిస్తే ఆనందం. కష్టనష్టాలు ఎదురైతే కలవరం. అన్నిటి పట్ల సమదృష్టి, స్థితప్రజ్ఞత వంటివి మరిచిపోతాం. ఎవరికైనా సరే.. తన దాకా వస్తే కానీ తత్వం బోధపడదు. జీవితమంతా సుఖసంతోషాలతోనే గడిచిపోవాలనేది కల మాత్రమే. ఆచరణలో, అనుభవంలో మాత్రం ఇది అసాధ్యమని తెలిసివస్తుంది. ఆధ్యాత్మిక చింతన, వైరాగ్య భావన మాత్రమే ఇటువంటి కష్టనష్టాలు, సుఖాల నుంచి మనల్ని బయటపడవేసే ఔషధాలు.
మనిషి బతకాల్సిన విధంగా బతకడు. పైగా అనుకూగాలంగా జరిగితే అదృష్టమని, ప్రతికూలత ఎదురైతే ప్రాప్తమని సరిపెట్టుకుంటాడు.

ఎవరి జీవితంలోనైనా బాల్యం ఒక వరం.
యవ్వనం ప్రణయ ప్రలోభాల ప్రమాదం..
వార్ధక్యం ఒక శాపం.

www.telugupatrika.net

## ఆదిత్య హృదయం

ఫిబ్రవరి 7, మాఘ శుద్ధ సప్తమి

### రథ సప్తమి/సూర్య జయంతి



### మాఘం.. జ్ఞాన మాసం

సంవత్సరంలో పదకొండో చాంద్రమాసం, పదవ సౌర మాసం.. మాఘ మాసం. 'మఘ' నక్షత్రయుక్త 'పూర్ణిమ' ఈ మాసంలో రావడం వల్ల ఇది మాఘ మాసమైంది. వాస్తవానికి సంవత్సరంలోని ఆషాఢం, కార్తీకం, మాఘం, వైశాఖ మాసాలు చాలా పవిత్రమైనవి. ఈ 4 మాసాల్లో మాఘ మాసానికి విశిష్ట స్థానం ఉంది. ఈ 4 మాసాల పూర్ణిమ దినాలు పవిత్రమైనవి. ఈ దినాల్లో ప్రధానంగా సముద్ర స్నానాలు చేయడం వల్ల సకల పాపాలు హరిస్తాయని శాస్త్రాలు చెబుతున్నాయి. శరీరాలు సముద్రంలోని ఉప్పునీటిలో సంవత్సరంలో కనీసం నాలుగు సార్లయినా మునగడం వల్ల ఆ ఉప్పుదనం, రోమకూపాల ద్వారా మన శరీరంలోకి వెళ్లి మాలిన్యాలను, వ్యర్థ లవణాలను తొలగిస్తుందని వైద్య శాస్త్రం చెబుతోంది. ఇలాంటి సముద్ర స్నానాలు పూర్ణిమ నాడే ఎందుకు చేయాలంటే– చంద్రుడి 16 కళల శక్తి సముద్రంలో ఉండేది ఆ ఒక్క పూర్ణిమ తిథి నాడే కాబట్టి. పౌరాణికులు మాఘ మాసాన్ని జ్ఞాన మాసంగా అభివర్ణించారు. అహం అనే పాపాన్ని తొలగించేది, అజ్ఞానమనే మృత్యువును హరించేది, నశింపచేసేది మాఘమని వేద ప్రవచనం. అందుకే దీన్ని వేద మాసం అన్నారు.



ఈ నానుడి నిజమే. కానీ, బాల్య దశ నుంచే అప్రమత్తంగా మెలిగితే తుది దశలో తీపి జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ హాయిగా గడపొచ్చు. ఆటపాటలతో బాల్యం గడిచిపోతుంది. చదువులో ఒక్కో మెట్టూ ఎక్కుతూ శ్రద్ధాసక్తులు పెంచుకోవాలి. కవ్వించే బలహీనలతలకు లొంగిపోకూడదు. జీవితంలో స్థిరపడ్డాక భార్యపిల్లలు మన బరువు బాధ్యతలను ఒక్కసారిగా పెంచుతారు. అనుక్షణం పిల్లలు బాగా చదువుతున్నారా లేదా? ఉన్నత స్థానాలకు చేరుకుంటారా లేదా? అన్న బెంగ పీడిస్తుంది. ఆ తరువాత మనం అనుకున్నది జరిగితే గొప్పగా భావిస్తాం. కాకుంటే ప్రాప్తం, తలరాత అంటూ విలపిస్తాం. కర్మకెవరూ అతీతులు కారని వైరాగ్యాన్ని ప్రదర్శిస్తాం. కానీ, చేయాల్సిన కర్మలు (పనులు) సమర్థంగా చేస్తే ఈ 'ఖర్మ' వచ్చేది కాదు కదా అని ఆలోచించం.

విశ్వ విన్యాసంలో మానవాతీత శక్తి ఉందని వివిధ మత గ్రంథాలు చెబుతున్నాయి. అంతవరకు ఎందుకు? మనిషి అంత: శరీర నిర్మాణమే ఒక అద్భుతం. జ్ఞాన కర్మేంద్రియాలు అవిశ్రాంతంగా పకడ్బందీగా పని చేయడమే మానవ మేథస్సుకు అందని విడ్డూరం. అది చర్మచక్షువుకు గోచరించదు. మనో నేత్రంతోనే ఆ విన్యాసాన్ని వీక్షించాలి. ఆ శక్తి సామర్థ్యాలను సాధించడానికి ఎంతో ఆధ్యాత్మిక సాధన అవసరం. నిత్యశోధన జరగాలి. కఠోర మానసిక పరిశ్రమ కావాలి. సమర్థతకు సంయమనం జతకలవాలి. దీన్ని షష్టిపూర్తి తరువాత ఆరంభిద్దామంటే ఆ జాప్యమే కాల సర్పమై కాటేస్తుంది. ఏదో చేయాలని ఉంటుంది. ఏమీ చేయలేని నిస్సహాయత ఆవహించి నిర్వీర్యం చేస్తుంది.

ఈ జీవయాత్రలో ప్రతి క్షణమూ విలువైనది. అమూల్యమైనది. దీన్ని సద్వినియోగం చేసుకున్న వాడే మనిషి సాధకుడవుతాడు. విజేతగా నిలుస్తాడు. కాలం విలువ తెలుసుకున్న వాడే కార్యసాధకుడు అవుతాడు. మనం ఎంచుకున్న లక్ష్యం చేరుకోవడానికి సన్మార్గంలోనే పయనించాలి. అత్యాశకు పోయి అడ్డదారులు తొక్కితే అవి బెడిసికొట్టి మొత్తం జీవితమే నాశనం అవుతుంది. ఆశల సౌధం పేకమేడలా కుప్పకూలిపోతుంది.

మనం మరణించాక కూడా ప్రజల మనసులో మెలగాలి. ఎందరో మహనీయులు ఈ సూత్రాన్ని నియమబద్ధమైన ప్రణాళిక ద్వారా ఆచరించి చూపారు. ప్రతి దశలోనూ అత్యంత జాగరూకతతో వ్యవహరించి, ఎంచుకున్న రంగాల్లో విజయాలు సాధించి చరిత్రలో మహాత్ముల్లా మిగిలారు. ప్రపంచంలో ఏ గ్రంథమైనా 'ధర్మమే జయిస్తుంది. అధర్మం అపజయం పాలవుతుంది' అన్న సిద్ధాంతాన్నే ప్రచారం చేసింది. సత్యం, ప్రేమ, ధర్మం వంటివి సన్మార్గంలో నడిచిన వారందరూ పాటించి చూపారు. ఆ లక్షణాలు ఏ యుగంలోనైనా శాశ్వత మైలురాళ్లుగా నిలిచి భావితరాలకు దిశానిర్దేశం చేస్తాయి.

'నువ్వు చేసే పనిని ప్రేమించు. త్రికరణ శుద్ధిగా ఆచరించు. ఫలితాలను ఆశించకు''.. ఇది గీతా వాక్యం. పనిని ప్రేమించిన

## ఆదిత్య హృదయం

ఫిబ్రవరి 7, మాఘ శుద్ధ సప్తమి

**రథ సప్తమి/సూర్య జయంతి**



### మాఘ స్నాన మహిమ

మాఘపురాణం మాఘమాస మహిమల్ని వివరిస్తోంది. మాఘ స్నాన మహాత్మ్యాన్ని బ్రహ్మాండ పురాణం చెబుతోంది. మాఘ మాసంలో సూర్యోదయానికి ముందు గృహ స్నానం చేస్తే ఆరేళ్ల యజ్ఞ స్నాన ఫలం లభిస్తుందని ప్రతీతి. బావినీటి స్నానం పన్నెండేళ్ల పుణ్య ఫలాన్ని, తటాక స్నానం ద్విగుణం, నదీ స్నానం శత గుణం, త్రివేణీ సంగమ స్నానం నదీ శతగుణ ఫలం ఇస్తాయని పురాణ వచనం. మాఘ మాస స్నానాలకు అధిష్ఠాన దైవం సూర్య భగవానుడు. స్నానానంతరం సూర్యుడికి అర్ఘ్యం సమర్పించడం ఒక ఆచారం. మాఘ మాసంలో సూర్యోదయానికి పూర్వం గృహ స్నానంతోనైనా ఆరు సంవత్సరాల అఘమర్షణ స్నాన ఫలం లభిస్తుందని అంటారు. అందుకే మాఘ మాసం పొడవునా సూర్యుడిని ఆరాధించడం సంప్రదాయం. మృకండ ముని, మనస్విని దంపతుల మాఘ స్నాన పుణ్య ఫలమే వారి కుమారుడైన మార్కండేయుడిని అప మృత్యువు బారి నుంచి తొలగించిందని పురాణ వచనం. మాఘ స్నానంలో దివ్య తీర్థాలను స్మరించి పాప వినాశనం కోరతారు. స్నాన సమయంలో 'ప్రయాగ'ను స్మరిస్తే ఉత్తమ ఫలం లభిస్తుందని విశ్వాసం.

www.telugupatrika.net

"చేసిన ప్రతి పనిలోనూ ఆనందం దొరకక పోవచ్చు... కానీ ఏ పనీ చేయకుండా ఆనందాన్ని పొందలేము..."

వారికి ఏదీ కష్టం కాదు. కార్యసాధకులు నిరంతరం తాము చేసే పనిలో నిమగ్నులవుతారు. విలువైన ప్రతి క్షణాన్నీ వినియోగించుకుని మానవత్వమనే మార్గంలో ప్రయాణించి దృఢ నిశ్చయంతో లక్ష్యాన్ని చేరుకుంటారు.
మనిషి ఆలోచనలు చాలా శక్తివంతమైనవి. అనంతమైనవి. ఎవరి ఆలోచనలు గొప్పగా ఉంటాయో వాళ్లే ప్రపంచాన్ని ఏలుతారు. అందుకే ఎవరైనా ఉన్నతంగా ఆలోచించడం నేర్చుకోవాలి. ఇతిహాసాలు, మత గ్రంథాలు మానవశక్తి అనిర్వచనీయమైనదని నిరూపించాయి.
రామాయణంలో శ్రీరాముడికి ఎదురైనన్ని అవరోధాలు ఇంకెవరికీ తారసపడవు.



అయినా సరే రాముడు తన కర్తవ్యపరాయణతత్వాన్ని, ధర్మాన్ని ఇంచు కూడా విడనాడలేదు. మాట తప్పలేదు. ఎవరితోనూ కోరి శత్రుత్వం వహించలేదు. కర్తవ్య నిర్వహణలో ముందుకు సాగుతూ ఆదర్శ పురుషుడిగా, ఆదర్శ భర్తగా, ఆదర్శ కుమారుడిగా పేరు తెచ్చుకున్నాడు. అందుకే రాక్షసుడైన మారీచుడు కూడా శ్రీరాముడి గొప్పదనాన్ని 'రామో విగ్రహవాన్ ధర్మ' అని కీర్తించాడు.
శ్రీకృష్ణుడు స్థితప్రజ్ఞతకు, కార్యసాధనకు ప్రతీక. యుద్ధ రంగంలో వికల మనస్కుడైన అర్జునుడిని కార్యోన్ముఖుడిని చేసి అసాధారణ విజేతగా నిలిపాడు.
శ్రీకృష్ణుడు అర్జునుడికి చేసిన గీతోపదేశం మానవాళికి ప్రతీక్షణం స్ఫూర్తిని కలిగిస్తుంది. అసలైన వ్యక్తిత్వ వికాసమంటే ఏమిటో గీత ద్వారా బోధించాడు శ్రీకృష్ణుడు. కార్యసాధకుడికి ఏదీ కష్టం కాబోదని రుజువు చేశాడు. ప్రయత్నాన్ని ఎప్పుడూ మానవద్దని హితోపదేశం చేశాడు. మన ఆలోచనలే మనకు మేలు చేస్తాయి. మంచితనం మంచిని పెంచుతుంది. మంచిని కోరేవాడు మాన్యుడై తీరుతాడు. 'నాకు చేతకాదు' అనే వాక్యం తన పదకోశంలోనే లేదనే వాడు నెపోలియన్.
ఏ విజయానికైనా మూలసూత్రాలు మూడు.

1. **దృఢమైన కోరిక.**
2. **నైపుణ్యం.**
3. **విషయ పరిజ్ఞానం.**

వీటినే త్రిశక్తులు అంటారు. వీటిలో ఏది లోపించినా పని పూర్తి కాదు. వీటన్నింటి కలయిక వల్లే గాంధీజీ మహాత్ముడు అయ్యాడు. పరాయి పాలనను పారదోలాడు. విజయాలను కోరుకునే వారికి అపజయాలు కూడా ఎదురవుతాయి. అది సహజం. వాటికి ఎదురు నిలిచి పోరాడిన వాడే లక్ష్య సాధకుడు కాగలడు. ప్రతి మనిషి పరమావధి ధనార్జన మాత్రమే కాదు. జీవిత సార్థకత చాలా ముఖ్యం. 'నేను ఈ ప్రపంచానికి ఏం చేశాను?' అని నిరంతరం ప్రశ్నించుకుంటూ ఉండాలి. ప్రతి జీవిలో అనంతమైన శక్తి అంతర్గతంగా ఉంటుంది. దాన్ని లోక కల్యాణం కోసం వినియోగిస్తే మనిషి మహనీయుడిగా ఈ భూమ్మీద నిలిచిపోతాడు. మానవ ప్రయత్నం లేకపోతే ఏ చిన్న కార్యక్రమమైనా సుసంపన్నం కాదు.

www.telugupatrika.net

## ఆదిత్య హృదయం

ఫిబ్రవరి 7, మాఘ శుద్ధ సప్తమి

**రథ సప్తమి/సూర్య జయంతి**

# రేగు చేసే మేలు.. చిక్కుడుతో ఆరోగ్యం బాగు

రథ సప్తమి నాడు రేగుపండ్లు నెత్తిమీద పెట్టుకోవడంలో కూడా ఆంతర్యం ఉంది. భవిష్యోత్తర పురాణంలోరథ సప్తమి నాడు ఏడు జిల్లేడు ఆకులు కానీ, ఏడు రేగు ఆకులు కానీ, రెండు రకాల ఆకులు కానీ తలపై పెట్టుకుని స్నానం చేయాలని ఉంది. కానీ, ఆంధ్ర దేశంలో జిల్లేడు ఆకుల దొంతర మీద రేగుపండ్లు ఉంచుకుని స్నానం చేయడమే ఆచారం. శిశిర రుతువైన మాఘ ఫాల్గుణ మాసాల్లో రేగుపండ్లు విస్తారంగా దొరుకుతాయి. 'ఫలశైశిర' అని రేగుకు సంస్కృత నామముంది. రథ సప్తమికి ఇంచుమించు ఒక నెల ముందు వచ్చే సంక్రాంతి భోగి పండుగ నాడు చిన్నపిల్లలకు రేగుపండ్లు తలపై పోసి దిగబారేలా చేస్తారు. అలా పోయడం వల్ల పీడ (దిష్టి) వదిలిపోతుందని మనవాళ్ల నమ్మకం. ఆనాడు రేగుపండ్ల మూలంగా ఒక్క చిన్నపిల్లలకే





జరిగే మంచి.. రథసప్తమి నాడు అందరికీ జరుగుతుందని అనుకోవాల్సి ఉంటుంది. రేగు పండ్లతో పాటు ఆకులు కూడా మంచి ఔషధ గుణాలు కలిగినవే. వీటిని మాఘ మాసంలో తప్పక తీసుకోవాలని అంటారు. ఇక, చిక్కుడు కాయల వినియోగం కూడా రథసప్తమి నాడు ఉంది. ఇది చేసే మేలు ఏమిటో, దీని వెనుక ఉన్న ఆరోగ్య రహస్యం ఏమిటో చూద్దాం..

- రథసప్తమి నాడు వాడే పూజలో చిక్కుడు కాయలతో పాటు ఆకులనూ వాడతారు.
- చిక్కుడు కార్తిక మాసం నాటికి కదురంత మొక్క ఉంటే మాఘ మాసం నాటికి నా మహిమ చూపుతానన్నట్టు విస్తరిస్తుందని పెద్దలు అంటారు.
- ప్రకృతిని ఆరాధించే మన పెద్దలు మాఘ మాసంలో బాగా పూచి, కాచే చిక్కుడును కూడా మాఘ మాసపు పర్వాలలో చేర్చి రథ సప్తమి నాటి ఆరాధన ద్రవ్యాలలో ఒకటిగా చేర్చారు.
- రథసప్తమి నాడు చిక్కుడు కాయలతో, వెదురు పుల్లలతో రథాన్ని చేసి దాని మీద చిక్కుడు ఆకుల్ని పరిచి నైవేద్యానికి ఆధారపాత్రగా ఉపయోగించే ఆచారం ఉంది.
- నైవేద్యం పెట్టడానికి వేడి పొంగలి చిక్కుడు ఆకు మీదనే వేసి చల్లార్చడం చేత ఆకులో ఉండే పసరు, ఆర్ద్రత పొంగలికి ఎక్కి ఒక విధమైన రసాయనిక మార్పు వస్తుంది. ఆ పదార్థ సేవనం ఆరోగ్య వర్ధకం అవుతుంది.


జీవితమే నీకు టీచర్ ...! అది నీకు నిరంతరం పాఠాలు నేర్పుతూనే ఉంటుంది.






# CUMMING DENTAL SMILES

www.telugupatrika.net

## CALL TODAY:770-205-0466

EXCELLENT CUSTOMER SERVICE
AFFORDABLE DENTISTRY
FLEXIBLE PAYMENT PLANS
0% INTEREST FINANCING
EMERGENCIES WELCOME
ACCEPT MOST INSURANCES

REAL SAVINGS, REAL DISCOUNTS
SAVE MONEY ON EVERY PROCEDURE
NO EXCEPTIONS
NO LIMITATIONS
NO WAITING PERIODS
NO CLAIMS TO SUBMIT
NO MAXIMUMS

## WHY US

Gentle, Anxiety Free Care
0% Interest - Free Financing
Payment Plans Offered
Digital X-Rays, Insurance Friendly
Family & Total Dental Care
Emergencies Welcome, Comfortable Visits

## MEMBERSHIP PLAN
## $9/ MONTH

LIMITED TIME OFFER
CANCEL ANYTIME
ASK US HOW MUCH YOU CAN SAVE



Dr. Praveen Gudipati
DMD; MPH; FAGD

**5570 Bethelview road, #700**
**Cumming, GA 30040**
**www.cumming dental smiles.com**

ముద్దులొలికే పిల్లలకు ముద్దు ముద్దు అయిన పేర్లు పెడితే.. ఆ పేర్లతో పిలిస్తే లభించే మురిపమే వేరు. అందుకే మీ కోసం దేవతా స్తోత్రాలు, శ్లోకాలు అన్వేషించి, దైవ సంబంధమైన పేర్లను అందిస్తున్నాం. ఇవి మీ పిల్లల అందాన్ని మరింత ఇనుమడింప చేయడమే కాదు.. మీ పిల్లలకు, మీకు కూడా మరింత 'పేరు' తెస్తాయి. ప్రయత్నించి చూడండి..

# సహస్ర.. అక్షర.. ఖ్యాతి

www.telugupatrika.net

దేవేరి
వసంత
పంచమి
సృష్టి
శ్రీమాత
విజ్ఞ
వాహిని
వీణ
మాల
ధారిణి
హార
తుషార
ఫణీశ
కుంద
మందార
పయోధి
కచ్ఛపి
సామర్థ్య
నవ
జ్యోతిర్మయి

హృదయ
జ్ఞాన
పూజ
ఆజ్ఞ
దయ
పుష్కర
పుష్కర్
శబ్ద
స్తోత్ర
వేద
పురాణి
వాణి
తత్వ
ప్రభావ
ధ్యాన
గ్రంథ
రచన
విద్య
విద్యాధరి
శారద

విశారద
విపుల
పవిత్ర
మందిర
శృంగేరి
మంజు
మంజుశ్రీ
వజ్ర
ఆర్య
శృత
వాగ్దేవి
సహస్ర
శత
భారతి
ఖ్యాతి
వాగీశ్వరి
కౌమారి
ధాత్రి
బుద్ధి
బ్రాహ్మి



హైందవి
ఐందవి
వల్లభ
గీర్దేవి
భగవతి
వర్ణ
శ్రీ
బింబ
నిత్య
ధ్యాన
ప్రార్థన

నామ
సూక్త
వైభవి
గాథ
సంకలన
కళ
ఐశ్వీ
(ఆశీర్వదించ బడినది)
ఆశ్వీ
(విజయం)

శ్రద్ధ
అక్షర
మాయ
అనిషా
(ప్రకాశం)
బ్రాహ్మణి
గిర్వాని
(రాణి)
హంసిని
శర్వాని


"వ్యక్తిత్వాన్ని కోల్పోయిన వ్యక్తి తన సర్వస్వాన్ని కోల్పోయినట్టే !!"



ఆంగ్లమాన క్యాలెండర్ ప్రకారం సంవత్సర క్రమంలో రెండో నెల- ఫిబ్రవరి. ఇది మనకు, తెలుగు పంచాంగం ప్రకారం మాఘ మాసం. చైత్రాది మాస పరిగణనలో ఇది పదకొండవ మాసం. ఫిబ్రవరి నెల పుష్య మాసం - మాఘ మాసాల కలయిక. ఫిబ్రవరి 1వ తేదీ వరకు పుష్య మాస తిథి.. ఆపై ఫిబ్రవరి 28వ తేదీ వరకు మాఘ మాస తిథులు కొనసాగుతాయి. మాఘ మాసంలో వచ్చే పర్వాలలో రథ సప్తమి ప్రధానమైనది. ఇంకా చొల్లంగి అమావాస్య, శ్రీపంచమి, భీష్మ ద్వాదశి, శయన ఏకాదశి వంటి పర్వాలు ముఖ్యమైనవి.

# పుణ్యఫల 'మాఘం'

2022- ఫిబ్రవరి 1, మంగళవారం, పుష్య బహుళ అమావాస్య నుంచి
2022- ఫిబ్రవరి 28, సోమవారం, మాఘ బహుళ త్రయోదశి వరకు..

**శ్రీప్లవ నామ సంవత్సరం- పుష్యం- మాఘ మాసం- శిశిర రుతువు- ఉత్తరాయణం**



శూన్య మాసంగా పరిగణించే పుష్య మాసం తరువాత వచ్చే శుభకరమైన, కల్యాణకారమైన మాసం- మాఘ మాసం. యజ్ఞ యాగాదులకు ఇది శ్రేష్ఠమైన మాసం. యజ్ఞాలకు అధి దేవుడు ఇంద్రుడు. అందుకే ఇంద్రుడికి 'మఘవుడు' అనీ పేరు. మాఘాధిపత్యాన క్రతువులు జరిగే మాసం కాబట్టి ఇది మాఘ మాసం అయ్యింది. అలాగే, చంద్రుడు మఘ నక్షత్రాన ఉండే మాసం కాబట్టి కూడా ఈ మాసాన్ని మాఘం అన్నారు. మాఘ మాసం శిశిర రుతువులో వస్తుంది. ఉసిరికలు విస్తృతంగా విరగకాస్తాయి. ఇక, పవిత్రమైన సముద్ర, నదీ స్నానాలకు ఈ మాసం ఆటపట్టు. చేసిన పాపాలను పోగొట్టుకోవడానికి మాఘ మాస స్నానాలు ఒక అవకాశమని ఆధ్యాత్మిక గ్రంథాలు వివరిస్తున్నాయి. మాఘ మాసం శిశిర రుతువులో వస్తుంది. చెట్లు ఆకులు రాలుస్తాయి. చలి తీవ్రత అంతగా ఉండదు. వానలు కూడా పెద్దగా ఉండవు. వాతావరణం బాగుంటుంది. మాఘ మాసంలో ఉదయాన్నే స్నానం.. సంధ్యా సమయంలో దీపారాధన, నువ్వుల దానం, తిల భక్షణం వంటివి ఆచరించాల్సిన ప్రధాన విధులు. ప్రత్యక్ష దైవమైన సూర్యనారాయణుడు మాఘ శుద్ధ సప్తమి నాడు రథాన్ని అధిరోహిస్తాడని, ఇది ఆయన జయంతి తిథి అని అంటారు. ఈ మాసంలో గృహ నిర్మాణం ఆరంభిస్తే ధనలాభం కలుగుతుందని మత్స్య పురాణంలో ఉంది. ఈ మాసంలో ప్రధాన విధాయ కృత్యం- మాఘ స్నానాలే.

www.telugupatrika.net



## మాఘ మాసపు ఆదివారం..

ఒక్కో మాసంలో కొన్ని వారాలు ప్రధానమై ఉంటాయి. ఈ లెక్కన మాఘ మాసంలో వచ్చే ఆదివారాలు ఎంతో మహత్తయినవి. ఈ మాసంలో వచ్చే ఆదివారాల్లో (2022, ఫిబ్రవరి 6, 13, 20, 27) సూర్యపూజ చేసిన వారికి ఆరోగ్యం కలుగుతుంది.
ప్రాత: స్నానం అతి ముఖ్యం. సూర్యుడు మకరరాశి గతుడు ఎప్పుడు అవుతాడో అప్పటి నుంచి ప్రాత: స్నానం తప్పక చేయాలి. మాఘ మాసంలో నదులలో కానీ, చెరువుల్లోకానీ, మడుగుల్లోకానీ, కొలనులో కానీ, బావిలో కానీ తుదకు నీటి పడియలో కానీ స్నానం చేస్తే ప్రయాగలో స్నానం చేసిన ఫలం అబ్బుతుంది. ఒకవేళ ఏదైనా అనారోగ్యం, అశక్తత వల్ల స్నానం చేయడానికి సమర్థత లేనివారు పొద్దు పొడిచిన జాము లోపల స్నానం చేయాలి. చలికి వెరవక మంచు చేత చలిమీరి హెచ్చిన నదీ జలాల్లో స్నానం మంచిది. మాఘ మాసంలో అరుణోదయాన దీపారాధనం, తిలహోమ తిలదానం, తిలభక్షణం, మాఘ స్నానం ముఖ్యమైనవని అంటారు.

మాఘ మాస స్నాన విధులు

◈ వైశాఖ – కార్తీక మాసాలకు మాదిరిగా మాఘ స్నానాలు కూడా పవిత్రమైనవి. పాపరాహిత్యం కోసం నదీ స్నానాలు చేయడం మాఘ మాస సంప్రదాయం.

◈ సూర్యుడు ఉన్న రాశిని బట్టి ప్రత్యూష కాలంలో సూర్య కిరణాలు ఒక ప్రత్యేక కోణంలో భూమిని చేరుతాయి. ఆ సమయాల్లో సూర్య కిరణాల్లో ఉండే అతినీలలోహిత, పరారుణ కిరణాల సాంద్రతల్లో మార్పులు వస్తాయి. దీని ప్రకారం జనవరి 20 నుంచి మార్చి 30 వరకు సూర్యోదయానికి ముందు చేసే స్నానాలు చాలా ఆరోగ్యవంతమైనవని, వేగంగా ప్రవహించే నీళ్లలో చేసే స్నానాలు శ్రేష్ఠమైనవనీ ఆధునిక అధ్యయనాలు సైతం చెబుతున్నాయి.

✓ మాఘ మాస స్నానాలకు అధిష్ఠాన దైవం సూర్య భగవానుడు. స్నానానంతరం సూర్యుడికి అర్ఘ్యం సమర్పించడం ఒక ఆచారం.

◈ మాఘ మాసంలో సూర్యోదయానికి ముందు గృహ స్నానంతోనైనా ఆరు సంవత్సరాల అఘమర్షణ స్నాన ఫలం లభిస్తుందంటారు.

◈ మాఘ మాసంలో చేసే స్నానాల్లో ఉదయ స్నానమే అత్యంత శ్రేష్ఠమని శాస్త్రాలు చెబుతున్నాయి.

ఇక మాఘ మాసంలో వచ్చే వివిధ తిథులు, ఆయా తిథుల్లో వచ్చే ముఖ్య పండుగలు, పర్వాల గురించి తెలుసుకుందాం.



## సూర్యారాధన ఎందుకు?

‘అఘము’ అనే పదానికి సంస్కృతంలో పాపం అని అర్థం. అలాంటి అఘాలను నశింపచేసేది మాఘం. మాఘ మాసం సూర్యారాధన ప్రధానమైనది. తెల్లవారుజామునే స్నానం చేయడం ఈ మాసపు విధాయకృత్యాల్లో ప్రధానమైనది.
మాఘ మాసం ఉత్తరాయణం ప్రారంభమై సూర్యుడు మకరరాశిలో సంచరించే కాలం. అటు చాంద్రమానంలోనూ, ఇటు సౌరమానంలోనూ సూర్యుడికి ప్రాధాన్యత గల మాసంగా మాఘం నిలుస్తుంది. సూర్యుడి ఆరాధన మనకు వేద కాలం నుంచీ ఉంది. ప్రపంచం యావత్తూ సూర్యుడి గమనంపైనే ఆధారపడి ఉంది. అందుకే ప్రపంచం మొత్తం ఆయనను గమనిస్తూనే ఉంటుంది. భౌతికంగా ఈ భూమ్మీద జీవులకు ప్రాణం నిలిచి ఉండటానికి కారణం సూర్యుడే. అన్ని శక్తులు ఆయన నుంచే సకల జీవులకూ లభిస్తున్నాయి. సమస్త శక్తులకూ సూర్య కిరణాలే కారణమని ఆధునిక విజ్ఞాన శాస్త్రం చెబుతోంది.
ప్రాంత: కాలంలో స్నానం చేస్తే సూర్యుడు సంతృప్తి చెందుతాడని అంటారు. నిలువ ఉన్న చల్లని నీళ్లతో కంటే గోరువెచ్చని నీటితో తలారా ఈ నెలంతా సూర్యోదయానికి ముందే సముద్రంలో కానీ, నద్దుల్లో కానీ, కాలువల్లో కానీ, బావుల్లో కానీ స్నానం ఆచరించాలి. ఈ విధంగా శుచిగా స్నానం చేయడం ద్వారా సూర్యుడిని ఆహ్వానించాలనేది ఒక నియమం.
ఇక సూర్యుడు సకల శక్తి ప్రదాత.
పాండవులు అరణ్యవాసానికి వెళ్లినపుడు పాండవుల వెంట వచ్చిన వారందరికీ అన్నం పెట్టడానికి సూర్యుడే అక్షయపాత్ర ఇచ్చాడని అంటారు.
కీచకుడు ద్రౌపది వెంటపడినపుడు ఆమె ఒక్క చేతితో కీచకుడిని పక్కకు తోసివేస్తుంది. దీంతో అంత బలవంతుడు ఒక్క ఉదుటున కిందపడిపోతాడు. ఆ సమయంలో ద్రౌపదికి అంత శక్తి సూర్యారాధన వల్లే వచ్చిందని ఒక కథ ఉంది.
సూర్య మంత్రాన్ని అగస్త్య మహాముని రాముడికి ప్రసాదించిన మరుసటి రోజునే రావణ వధ జరిగిందని, అది మాఘ మాసంలోనే జరిగిందని ఒక కథ చెబుతోంది.
సూర్యుడి వల్ల ఆరోగ్యం, ఆహారం, బలం, శక్తి సమకూరుతాయని భావించడం వల్లనే వేద కాలం నుంచీ సూర్యారాధన మన ఆచారమైంది. మాఘ మాసంలో మరింతగా ఆయనను ఆరాధించాలి.

www.telugupatrika.net


తల్లిదండ్రులకు మనస్ఫూర్తిగా నమస్కరించినవాడే... సమాజంచే నమస్కరింపబడతాడు!!!

SDK INSURANCE

AN ALL ENCOMPASSING SOLUTION TO YOUR EVERY INSURANCE NEED.



Insurance Companies We are Affiliated with + More

HUMANA, MassMutual, TRANSAMERICA, Protective, Anthem, Banner Life, UnitedHealthcare, Lincoln Financial Group, aetna, Kaiser Permanente, ATHENE, SBLI, AIG, ambetter, Prudential, PennMutual, Nationwide, GUARDIAN, AMERICAN NATIONAL, NEW YORK LIFE

Health | Life | Disability | Medicare | Vision | Long Term Care | Dental

Serving Families, Small Business, and Professionals for their Insurance Needs since 1986.

Call Sunil Sachdeva at 678-521-8484

www.sdkinsurance.com | sunil@sdkinsurance.com | renu@sdkinsurance.com


www.telugupatrika.net


LET US HELP PROTECT YOUR DREAMS.



Kaushalkumar Thakkar, Agent
5400 Lawrenceville Hwy, Suite A
Lilburn, GA 30047
Bus: (770) 280-4340
Mobile: 404.933.7262
Fax: 855.823.8170
kthakkar@amfam.com

Mittal Thakkar, Agency
Branch Manager
for Kaushal Thakkar, Agent
875 Oak Rd Ste 105
Lawrenceville, GA 30044
Bus: (770) 280-4340

AMERICAN FAMILY INSURANCE

24-HOUR CLAIMS REPORTING & CUSTOMER SERVICE 1-800-MYAMFAM (692-6326)

HOME | AUTO | LIFE | BUSINESS | FARM & RANCH AMFAM.COM

American Family Mutual Insurance Company, S.I. and Its Operating Companies, American Family Insurance Company, American Family Life Insurance Company, 6000 American Parkway, Madison, WI 53783 010996 – Rev. 7/17 ©2015 – 6978353



Om Sri Maha Ganapathaye Namaha



Hindu Priest

Phanikumar K. Pidaparthi

Working as Freelance Priest
Available for all Poojas

Cell: 404-944-6366
Ph:770-994-1754
E-mail: phanik71@gmail.com

Well Experienced, Knowledgeable about Hindu Traditional Values and can explain about Poojas. Serving in & out of Georgia, and living in Cumming-GA. Fluent in English, Telugu and Tamil

Ganapathy Homam, Navagraha Homam, Ayushya Homam, Sudarshana Homam Gruhapravesham (New House Pooja),

All Functions can be performed professionally up to your Satisfaction. God bless all.
May everyone be with, full of Courage, Compassion, Grace, Love, Mercy and Forgiveness.

*May the blessings of the Lord be always with you and your family. Thank you all*



## పుష్య బహుళ అమావాస్య/ చొల్లంగి అమావాస్య

### ఫిబ్రవరి 1, మంగళవారం

పుష్య మాసపు చివరి తిథి– పుష్య బహుళ అమావాస్య. గదాధర పద్ధతి అనే వ్రత గ్రంథంలో ఈ తిథిని బకులామాస్యగా వర్ణించారు. తిథి తత్వం అనే మరో గ్రంథంలో అర్థోదయామావాస్యగా పేర్కొన్నారు. అయితే, మన తెలుగు వారు మాత్రం దీనిని చొల్లంగి అమావాస్య అంటారు. ఇది మహోదయ కాలం. ఈ పుణ్య కాలంలో అన్ని నదుల జలాలు గంగానది జలంతో సమానమైన పవిత్రతను సంతరించుకుంటాయని అంటారు. ఈ తిథి నాడు సముద్ర స్నానం చేస్తే సమస్త దోషాలూ తొలగిపోతాయని శాస్త్ర వచనం. సముద్రంలో కలిసే ఏదైనా జీవనదిలో ఈనాడు స్నానం చేసి పితృ తర్పణం విడిస్తే వారి పితరులు ఇరవై ఒక్క తరాల వారు నరకలోక యాతనల నుంచి బయటపడి స్వర్గలోకానికి వెళ్తారని పురాణ వచనం. గోదావరి తీర ప్రాంతాన బకులామావాస్యనే చొల్లంగి అమావాస్య అంటారు. చొల్లంగి అనేది ఒక ఊరి పేరు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా కాకినాడకు దక్షిణంగా యానాం రోడ్డు మీద మూడు మైళ్ల దూరంలో ఈ గ్రామం ఉంది. చొల్లంగి, వేళంగి, కోరంగి, తొమ్మంగి, తొండంగి, ఆంద్రంగి తదితర గ్రామ నామాలు సాదృశ్య నిబంధన కలవని అంటారు. ఇక, చొల్లంగి విషయానికి వస్తే, ఇది సముద్ర తీర గ్రామం. గోదావరి ఏడుపాయల్లోనూ ఒకటైన తుల్యభాగ నదీ పాయ ఇక్కడ సాగరంలో సంగమిస్తుంది. జీవనది అయిన గోదావరి పాయల్లో ఒకటి సముద్రంలో కలిసే చోటు కావడం చేత ఇక్కడ స్నానం చేస్తే నదిలోనూ, సముద్రంలోనూ కూడా ఏకకాలంలో స్నానం చేసిన ఫలం కలిగి విశేష ఫలం సిద్ధిస్తుందని ప్రతీతి. చొల్లంగిలో ఆంజనేయ స్వామి ఆలయం కూడా ఉంది.

ఇక, గోదావరి జిల్లాల్లో ఈనాడే 'సప్తసాగర యాత్ర' చేపట్టే ఆచారం కూడా ఉంది. గోదావరికి ఏడు పాయలున్నాయని చెప్పుకున్నాం కదా!. గౌతముడు, తుల్యుడు, ఆత్రేయుడు, భరద్వాజుడు, కౌశికుడు, జమదగ్ని, వశిష్ఠుడు అనే ఏడుగురు మహర్షుల పేరుతో ఈ ఏడు గోదావరి శాఖలు సప్త గోదావరి శాఖలుగా ప్రసిద్ధి చెందాయి. ఈ ఏడు ప్రదేశాలకు వెళ్లి స్నానం చేసి రావడాన్నే ఆంధ్రప్రదేశ్‌లోని ఉభయ గోదావరి జిల్లాల్లో సప్తసాగరయాత్ర అంటారు. ఈ యాత్ర చొల్లంగి స్నానంతో అనగా, పుష్య బహుళ అమావాస్య నాడు ప్రారంభమవుతుంది. ఏడు తావులు చూసుకుని ప్రాయకంగా మాఘశుద్ధ ఏకాదశి నాటికి వశిష్ఠా సాగర సంగమస్థానమైన అంతర్వేదిలోని సాగర తీరానికి చేరతారు. ఆనాడు అక్కడ గొప్ప తీర్థం జరుగుతుంది. ఆ ఏకాదశికి అంతర్వేది ఏకాదశి అని పేరు. సప్త సాగరయాత్రకు ఇలా ప్రారంభ, ముగింపు దినాలు పర్వదినాలయ్యాయి.



## మాఘ స్నాన విశేషం

**మాఘస్నాయీ వరారోహ దుర్గతిం నైవ పశ్యతి**
**తన్నాస్తి పాతకం యత్తు మాఘస్నానం న శోధయేత్**
**అగ్ని ప్రవేశాదధికం మాఘస్నానంన శోధయేత్**
**జీవితా భుజ్యతే దు:ఖం మృతేన బహుళం సుఖమ్**
**ఏతస్మాత్కారణేద్భద్రే మాఘ స్నానం నం విశిష్యతే**

మాఘ స్నానానికి ఒక ప్రత్యేకత ఉంది. చాలామంది మాఘ మాసం కోసం ఎదురు చూస్తుంటారు. దీనికి కారణం ఈ మాఘ స్నానాల వెనుక ఉన్న ప్రత్యేకత, ప్రయోజనాలే. మాఘ మాసం స్నానాలకు ప్రసిద్ధి. మాఘ స్నానం ఇహపర దాయకం. సూర్యుడు ఉదయించే సమయంలో స్నానం చేస్తే మహా పాతకాలు నశిస్తాయని కమలాకర భట్టు రచించిన **'నిర్ణయసింధు'**లో ఉంది.

బ్రహ్మచారులు, గృహస్తులు, వానప్రస్తులు, సన్యాసాశ్రమాల వారు, అన్ని వర్ణాల వారు, వర్గాల వారు, ప్రాంతాల వారు మాఘ స్నానాలను ఆచరించవచ్చు. సముద్రాలు, నదులు, కాలువలు, బావులు, ఇతర నీటి వనరులలో స్నానం చేయలేని వారు మాఘ మాసంలో సూర్యుడు మకరరాశిలో ఉండే సమయంలో సూర్యోదయానికి ముందు వేడి నీటితోనైనా ఇంట్లో స్నానం చేస్తే ఆరు సంవత్సరాల అఘమర్షణ స్నాన ఫలం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. అయితే మాఘ మాసంలో ఇంట్లోనే స్నానం చేసే వారు గంగాయమునాది దివ్య తీర్థాలను స్మరించి స్నానం చేయాలని నిర్ణయసింధులో రాశారు.



**దు:ఖ దారిద్ర్య నాశయ శ్రీ విష్ణోస్త్రోషణాయచ**
**ప్రాత:స్నానం కరో మధ్యమాఘే పాప వినాశనం**
**మకరస్తే రవౌ మాఘే గోవిందాచ్యుత మాధవ**
**స్నానేనా నేన మేదేవ యధోక్త ఫలదోభవ**

అనే పై శ్లోకం పఠిస్తూ మాఘ స్నానం ఆచరించాలి. మాఘ మాసం పొడవునా సమయాభావం వల్ల, అనారోగ్యం వల్ల, ఇతర అశక్తుల వల్ల స్నానం చేయలేని వారు మాఘ మాసంలో వచ్చే పాడ్యమి, విదియ, తదియ తిథులలో స్నానం చేసి, మళ్లీ త్రయోదశి, చతుర్దశి, మాఘ పూర్ణిమ తిథులలో చేయవచ్చు.

ఉత్తరాయణ పుణ్యకాలం ప్రవేశించిన తరువాతే మాఘ మాసం రావడం వల్ల మాఘ మాస స్నానాలకు అంత వైశిష్ట్యం చేకూరింది. ఉత్తరాయణంలో చేసే పనులన్నీ విశేష ఫలితాలను ఇస్తాయని అంటారు.

www.telugupatrika.net


నువ్వుండే తీరు నీ ఎదుగుదలకు మూలం అవుతుంది. నువ్వు గడిపే సమయం నీ భవిష్యత్తుని నిర్ణయిస్తుంది.





Sunil Reddy, Realtor

# LOOKING FOR YOUR DREAM HOME?

## Please call me to understand my best value offerings to buy or sell your home.

## About me

- Getting the best deal out of a real estate transaction, be it identifying a dream home or managing a hard-earned investment, is my passion.
- I have been successfully investing in residential & commercial properties for several years. My success in real estate investments has urged me to become a real estate agent with the only objective to benefit my clients from my experience of getting a best deal.
- I have been in the corporate services industry serving both internal and external customers for more than 25 years. I have always strived for 100% customer satisfaction by putting them in front of everything else.
- I strive to bring the same values to my real estate business. I personally guarantee that your valued trust in me will only grow stronger on closing a deal and you would have earned a lifetime friend in the real estate business.

## My Services

- Identify your dream home
- Selling your home for the best value
- Strategies to invest in income producing properties in line with your long-term goals & risk potential
- Residential leasing

AllTrust Realty

2475 Northwinds Pkwy #200, Alpharetta, GA 30009

Email :sreddy@homesbysr.com

O: 678 671-6616 Cell : 770 299-9287



www.telugupatrika.net



## మాఘ శుద్ధ పాడ్యమి/ మాఘ మాసం ప్రారంభం

**ఫిబ్రవరి 2, బుధవారం**

మాఘ శుద్ధ పాడ్యమితో మాఘ మాస తిథులు ప్రారంభమవుతున్నాయి. అమావాస్య వెళ్లిన మొదటి రోజిది. ఈనాటి నుంచి మళ్లీ చంద్ర దర్శనం ప్రారంభమవుతుంది.

## మాఘ శుద్ధ విదియ

**ఫిబ్రవరి 2, బుధవారం**

మాఘ శుద్ధ పాడ్యమి ఘడియల్లోనే విదియ తిథి కూడా ప్రవేశిస్తుంది. ఈనాడు ప్రాయకంగా ఆచరించాల్సిన ముఖ్య పూజా



విధులేమీ లేవు. మాఘ శుద్ధ విదియ త్యాగరాజ స్వామి ఆరాధన తిథిగా ప్రసిద్ధి. ఈనాడు త్యాగరాజ కృతులను ఆలయాల్లో ఆలపించడం ఆనవాయితీ. త్యాగరాజ స్వామి దక్షిణాది రాష్ట్రాలలో ఈనాడు విశేష ఆరాధనలు అందుకుంటారు.

## మాఘ శుద్ధ తదియ

**ఫిబ్రవరి 3, గురువారం**

మాఘ శుద్ధ తదియ మార్కండేయ మహర్షి జయంతి తిథిగా ప్రసిద్ధి. మృకండుడు, మనస్విని దంపతుల కుమారుడు మార్కండేయుడు. గొప్ప శివభక్తుడు. ఆయువు తీరినా.. తన శివదీక్షతో యముడిని సైతం జయించిన బాలుడీ మార్కండేయుడు. ఇంకా మాఘ శుద్ధ తదియ నాడు గుడలవణ దానం చేయాలని అంటారు. ఇంకా ఈనాడు ఉమాపూజ, లలితా వ్రతం, హరతృతీయా వ్రతం, దేవ్యా ఆందోళన వ్రతం చేయాలని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో ఉంది.

## మాఘ శుద్ధ చతుర్థి/తిల చతుర్థి

**ఫిబ్రవరి 4, శుక్రవారం**

మాఘ శుద్ధ చతుర్థి తిథిని తిల చతుర్థి అని కూడా అంటారు. ఈనాడు తిల దానం చేస్తే కోటిరెట్లు ఫలం ఇస్తుందని అంటారు. ఇంకా ఈ తిథి నాడు ఉమాపూజ చేయాలని నీలమత పురాణంలో ఉంది. చతుర్వర్గ చింతామణిలో పేర్కొన్న ప్రకారం.. ఈనాడు వరద గౌరీపూజ, శాంతా చతుర్థి వ్రతం ఆచరించాలి. ఈనాడు గణేశ పూజ చేయాలని, ముఖ్యంగా డుంఠి గణపతిని పూజించాలని కూడా వివిధ గ్రంథాలలో ఉంది. మాఘ శుద్ధ చవితికి కుంద చతుర్థి అని కూడా పేరు. ఈనాడు శివపూజ చేయాలని, శివుడిని మొల్ల పువ్వులతో పూజించాలని అంటారు.

## మాఘ శుద్ధ పంచమి/శ్రీ పంచమి/ వసంత పంచమి

**ఫిబ్రవరి 5, శనివారం**

వసంత మాస ఆగమనానికి సంకేతం.. శ్రీపంచమిగా వ్యవహరించే మాఘ శుద్ధ పంచమిని ఇది వసంతానికి స్వాగతం పలికే పర్వమని చెప్పవచ్చు. అందుకే దీన్ని వసంత పంచమి అనీ అంటారు, వసంత పంచమి అనే పేరును బట్టి దీన్ని రుతు సంబంధమైన పండుగగా భావించవచ్చు. మాఘ - ఫాల్గుణ మాసాలు శిశిర రుతువు. చైత్ర - వైశాఖాలు వసంత రుతువు. శిశిర రుతువు ప్రారంభంలోనే వసంత రుతు సంబంధంగా ఈ వసంత పంచమి పర్వాన్ని నిర్వహించడాన్ని బట్టి బహుశా రాగల వసంత రుతు సూచనలకు స్వాగత సన్నాహంగా ఈ పర్వం ఏర్పడి ఉండవచ్చు అనేది పండితుల మాట. హేమాద్రి అనే పండితుడు చెప్పిన ప్రకారం ఈనాడు.. హరిని పూజించాలి. దాంతోపాటు వసంత పంచమి పర్వం కూడా నిర్వహించుకోవాలి. తైల స్నానం, నూతన వస్త్రధారణం ముఖ్యం. దక్షిణాదిన వసంత పంచమి అంతగా ప్రాముఖ్యమై లేదు. రాజపుటానాలో దీని ప్రాబవం ఎక్కువ. ఈనాడు వారు రంగుబట్టలు ధరించి బుక్కా, వసంతం చల్లుకుంటారు. వసంత పంచమి విద్యారంభ దినం. వంగ దేశంలో దీనిని శ్రీపంచమి అంటారు. ఈనాడు సరస్వతీ పూజ చేస్తారు. పుస్తకాలు, కలాలు సరస్వతీదేవి వద్ద ఉంచి, రోజంతా సరదాగా గడుపుతారు. సాయంత్రం దేవి విగ్రహాన్ని సమీపంలోని జలాశయంలో నిమజ్జనం చేస్తారు. తెలంగాణలో గల బాసర సరస్వతీ క్షేత్రంలో, సిద్దిపేట జిల్లా వర్గల్‌లో గల



విద్యాధరి మాత ఆలయాల్లో ఈనాడు విశేష పూజలు జరుగుతాయి. పిల్లల చేత అక్షర శ్రీకారాలు దిద్దిస్తారు.

ఇంకా ఈ పర్వానికి రతి కామదమనోత్సవం, మదన పంచమి అనే పేర్లు కూడా ఉన్నాయి. ఈనాడే రతీదేవి కామదేవ పూజ చేసినట్టు కొన్ని పురాణాల్లో ఉంది. రుతు రాజు అయిన వసంతుడికి, కామదేవుడికి మంచి స్నేహం. కాబట్టి ఈనాడు రతీదేవికి కామదేవుడికి వసంతుడికి పూజ చేయాలనే ఆచారం ఏర్పడింది.

పూర్వం మాఘ శుద్ధ పంచమి నాడు 'యవేష్టి' అనే యజ్ఞం చేసే వారని తెలుస్తోంది. ఇప్పుడిది అంతగా ఆచరణలో లేదు. 'యవ' అంటే ఒక ధాన్య విశేషం. 'ఇష్టి' అనగా యజ్ఞం. సంక్రాంతికి ఇంటికి వచ్చే ధాన్యాన్ని ఈనాడు అన్నం వండి కులదేవతకు నైవేద్యం పెట్టి తినే ఆచారం కొన్ని ప్రాంతాల్లో ఇంకా నిలిచి ఉంది. దానినే పూర్వం 'యవేష్టి'గా వ్యవహరించే వారు.

మొత్తానికి మాఘ శుద్ధ పంచమి తిథి ఎన్నో విధాలుగా ప్రశస్తమై ఉంది. అందుకే పంచాంగకర్తలు ఈ తిథిని శ్రీపంచమి, మదన పంచమి, వసంతోత్సవారంభం, వసంత పంచమి, రతికామ దమనోత్సవం, సరస్వతీ జయంతిగా వ్యవహరిస్తారు.

www.telugupatrika.net



దూరంగా నాటిన మొక్కలు కూడా దగ్గరవుతాయి.!!! కాని మనుషులు ఎదిగే కొద్దీ మనస్సులు దూరమవుతున్నాయి

## మాఘ శుద్ధ షష్ఠి
### ఫిబ్రవరి 6, ఆదివారం

మాఘ శుద్ధ షష్ఠి కుమారస్వామి ఆరాధన తిథి. ఈ తిథి నాటి పర్వానికి వరుణ షష్ఠి అని కూడా పేరు. విష్ణు స్వరూపుడైన వరుణ దేవుడిని ఈనాడు ఎర్రచందనం, ఎర్రని వస్త్రాలు, పుష్పాలు, ధూపం, దీపంతో పూజించాలని అంటారు. చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో పేర్కొన్న ప్రకారం.. మాఘ శుద్ధ షష్ఠి నాడు విశోకాషష్ఠీ, మందారషష్ఠి, కామషష్ఠి వ్రతాలను కూడా ఆచరించాలని రాశారు.

## మాఘ శుద్ధ సప్తమి/రథ సప్తమి
### ఫిబ్రవరి 7, సోమవారం

మాఘ మాసపు తిథులలో ప్రశస్తమైనది మాఘ శుద్ధ సప్తమి. దీనినే తెలుగునాట రథ సప్తమిగా వ్యవహరిస్తారు. దీనినే సూర్య జయంతి పర్వమనీ అంటారు. ఏడాదికి ఇరవై నాలుగు సప్తములు. వీటిలో మహత్తు గల సప్తమి కావడం వల్ల మాఘ శుద్ధ సప్తమిని మహా సప్తమి అని కూడా వ్యవహరిస్తారు. ఇంకా మాఘ శుద్ధ సప్తమి అనేక పేర్లు ఉన్నాయి. ఆ విశేషాల్లోకి వెళ్తే..

**మన్వాది దినం:** సూర్యునికి వివస్వంతుడు అనే పేరుంది. వివస్వంతుని కుమారుడు వైవస్వతుడు. వైవస్వతుడు ఏడవ మనువు. అతని మన్వంతరానికి రథ సప్తమి మొదటి తిథి. వైవస్వత మన్వాది దినం కనుక ఇది పితృ దేవతలకు ప్రియకరమైనది. ఇదే మన్వాది దినం. ప్రస్తుతం జరుగుతూ ఉన్నది వైవస్వత మన్వంతరమే. పితృ దేవతల ప్రీత్యర్థం ఈనాడు తర్పణాదులను విడవాల్సి ఉంటుంది.

సంవత్సరాది: వైవస్వత మన్వాది తిథి భాగవతంలో సంవత్సరాదిగా చెప్పబడింది. దీనిని బట్టి ఈ తిథి ఒకప్పుడు దేశంలో ఉగాది పండుగగా ఉండేదని తెలుస్తోంది.

తెలుగుదేశంలో కూడా రథసప్తమి ఒకప్పుడు ఉగాది పండుగ అయి ఉండేదనడానికి ఆనాడు ప్రారంభమయ్యే అనేక వ్రతాలు ఆధారంగా ఉంటున్నాయి. నిత్య శృంగారం, నిత్య అన్నదానం, ఫల తాంబూలం, దంపతి



తాంబూలం, పుష్ప తాంబూలం, పొడపువ్వుల వ్రతం, చద్దికూటి మంగళవారాలు, చద్దికూటి ఆదివారాలు, చద్దికూటి శుక్రవారాలు, మాఘగౌరి, కాటుకగౌరి, గండాల గౌరి, ఉదయ కుంకుమ, చిట్టి బొట్టు, సౌభాగ్య తదియ, కందవ్రతం, చిత్రగుప్తుని వ్రతం మొదలైన నోములన్నీ రథ సప్తమి నాడే పడతారు. వ్రతాలన్నీ సాధారణంగా ఉగాది నాడే ప్రారంభం కావడం ఆచారం. కాబట్టి ఇన్ని వ్రతాల ప్రారంభ దినమైన రథ సప్తమి కూడా ఒకప్పుడు ఉగాది తిథేనని భావించవచ్చు.

**రథసప్తమి:** చతుర్వర్గ చింతామణి అనే వ్రత



గ్రంథంలో ఈనాడు ఆచరించదగిన మంత్ర సహితమైన అనే వ్రతాలను గురించి పేర్కొన్నారు. అవన్నీ సూర్యునికి, తద్వారా ఆరోగ్యానికి సంబంధించినవే. ప్రాచీక కాలంలో ఇది మనకు ఉగాది అయినా, కాకున్నా మిక్కిలి ప్రాచీనమైన మన పండుగలలో రథ సప్తమి ఒకటి. ఏటా మాఘ శుక్ల సప్తమి మనకు రథ సప్తమి పర్వం. ఈనాటి ఉదయాన్నే జిల్లేడు ఆకుల్లో రేగిపండ్లు పెట్టి అవి నెత్తి మీద పెట్టుకుని స్నానం చేస్తారు. కొంచెం పొద్దెక్కిన తరువాత పాలు పొంగిస్తారు. చిక్కుడు కాయల్ని రెంటిని వెదురుపుల్లతో చతురం అయ్యేలా గుచ్చి దాని మీద చిక్కుడు ఆకు పరిచి ఆ చిక్కుడు ఆకుల్లో పొంగలి పెట్టి సూర్యుడికి నివేదిస్తారు. చిక్కుడు కాయలతో చేసిన దానిని సూర్య రథం అంటారు. చిక్కుడు ఆకులపై వేడి వేడి పొంగళిని పరచడం, జిల్లేడు ఆకుల్ని నెత్తి మీద పెట్టుకుని సూర్యుడికి అభిముఖంగా నిలిచి స్నానం చేయడం, అంతకుముందు పిల్లలు, పెద్దల తల మీదుగా రేగుపండ్లు పోయడం వంటి వాటి వెనుక ఎన్నో ఆరోగ్య రహస్యాలు ఇమిడి ఉన్నాయి.

**సూర్య జయంతి:** రథ సప్తమిని పంచాంగకర్తలు సూర్య జయంతిగా కూడా పరిగణిస్తున్నారు. దీనిని రాజపుటానాలో సౌర సప్తమి అనీ, వంగ దేశంలో భాస్కర సప్తమి అనీ, కొన్ని తావులోల జయంతి సప్తమి అనీ, మరికొన్ని ప్రాంతాల్లో మహా సప్తమి అనీ వ్యవహరిస్తారు. ఈ నామాలను బట్టి మొత్తానికి ఇది సూర్య సంబంధ పర్వమనే విషయం రూఢి అవుతుంది. ఈశ్వరుడు మాఘ శుద్ధ సప్తమి నాడే సూర్యుడిని సృష్టించాడు. అందుచేత ఈ దినం సూర్య జయంతి దినం అయ్యింది.

సౌర సప్తమి, భాస్కర సప్తమి అనే పేర్లు సూర్య జయంతికి పర్యాయపదాలు.

**జయంతి/మహా సప్తమి:** మాఘ శుద్ధ సప్తమికే జయంతి సప్తమి, మహా సప్తమి అనే పేర్లు కూడా ఉన్నాయి. అయితే ఈ పర్వాలు మాత్రం సూర్య సంబంధమైనవి కాకపోవచ్చని అంటారు. జయంతి సప్తమి అంటే విజయవంతమైన సప్తమి అని అర్థం. ఈనాడు ప్రారంభించిన పనులన్నీ జయప్రదంగా జరుగుతాయనే నమ్మకం ఉండటం వల్ల దీనికి జయంతి సప్తమి అనే పేరు వచ్చి ఉంటుంది. ఇక, మహా సప్తమి విషయానికి వస్తే– ఏడాదికి వచ్చే ఇరవై నాలుగు సప్తమి తిథుల్లో మాఘ శుద్ధ సప్తమి ప్రశస్తమైనది. కాబట్టి ఈ సప్తమి తిథిని మహా సప్తమి అన్నారు.

**నర్మద జయంతి:** ఇక, మాఘ శుద్ధ సప్తమికి నర్మద జయంతి అనే మరో పేరు కూడా ఉంది.

www.telugupatrika.net

# INDIACO®

NOBODY GIVES YOU INDIA LIKE WE DO!

WE ARE HIRING! SCAN THIS CODE TO JOIN OUR TEAM NOW

Puja Supplies, Fasting Items, Eco-Friendly Holi Colors, Pichkari, Idols For Worship, Indian Sweets, Snacks, Lamp Oil, Diyas, And Much More

## AVAILABLE AT INDIACO ATLANTA FOR YOUR THIS YEAR'S UPCOMING FESTIVE CELEBRATIONS!




**11720 MEDLOCK BRIDGE RD SUITE- 545, JOHNS CREEK, GA 30097**

INDIACO.COM/ATLANTA| SUPPORT@INDIACO.COM | (470) 545-0064 | FIND US ON: FACEBOOK.COM/INDIACOATLANTA

## IN 2022 INDIACO WILL BE HOME DELIVERING GROCERIES THROUGH GHAR BAZAAR IN ATLANTA!



EXPERIENCE THE MOST CONVENIENT WAY OF SHOPPING YOUR INDIAN GROCERIES!

GHAR BAZAAR MOBILE APP WILL BE AVAILABLE FOR ATLANTA SOON!

## WHY ORDER THROUGH THE GHAR BAZAAR APP?

- FREE HOME DELIVERY (T&C apply)
- SAME LOW IN-STORE PRICES
- FROZEN, FRESH FRUITS, VEGETABLES & DAIRY DELIVERED IN TEMPERATURE CONTROLLED VEHICLES.
- ENJOY GROCERY SHOPPING FROM ANYWHERE
- NO MEMBERSHIP FEE

GHAR BAZAAR

FOR LATEST UPDATES STAY TUNED TO FACEBOOK.COM/GHARBAZAARDFW & WWW.INDIACO.COM/ATLANTA


www.telugupatrika.net

# RAJULA'S KITCHEN ATLANTA (INSIDE INDIACO STORE)

## 11720 MEDLOCK BRIDGE RD SUITE- 545, JOHNS CREEK, GA 30097

WWW.RKUSA.COM | (470) 275-3122 | SUPPORT@RKUSA.COM






100% VEGETARIAN FOOD

Vegan OPTIONS AVAILABLE

**STREET STYLE CHAATS, FRESH JUICES, INDIAN SWEETS, SNACKS, AND MUCH MORE . SCAN THE CODE TO CHECKOUT OUR MENU NOW!**

MANGO LASSI




FRESHLY SQUEEZED SUGARCANE JUICE

DAILY FRESH!

SPECIAL OFFER!

**$0.99 PER PACK (5PCS/PACK)**

LIMIT 2 PACKS




FAMILY SIZE 10 PIECES ROTI PACKS AVAILABLE TOO!

## THE HOME OF $0.99 ROTIS!

This offer is available until Mar 05, 2022 or while supplies last. We are not responsible for any typographical errors. We reserve the right to refuse service to any one or change terms of this offer without giving prior notice to anyone.

WE MAKE FRESH EGG FREE PAVS TOO!




RAJULA'S KITCHEN FRESH IDLI/DOSA BATTER (4 LBS & 8LBS) COMING SOON!

FRESH PICKLES & SWEETS AVAILABLE TOO!




FIND US ON: FACEBOOK.COM/RAJULASKITCHEN

www.telugupatrika.net



## మాఘ శుద్ధ అష్టమి /భీష్మాష్టమి
### ఫిబ్రవరి 8, మంగళవారం

మాఘ శుక్ల అష్టమి భీష్మాష్టమి. భీష్మాష్టమి రోజున భీష్మునికి తిలాంజలి ఇచ్చే వారికి సంతానప్రాప్తి కలుగుతుందని అంటారు. మాఘ శుద్ధ సప్తమి మొదలు మాఘ శుద్ధ ఏకాదశి వరకు గల ఐదు రోజులను భీష్మ పంచకం అంటారు. భీష్ముడు అంపశయ్యపై పరుండిన రోజు మాఘ శుద్ధ అష్టమి. కాబట్టి ఇది భీష్మాష్టమి అయింది. ఈనాటి నుంచి ఐదు రోజులలో రోజుకొక ప్రాణం చొప్పున తన పంచ ప్రాణాలను విడిచాడని అంటారు. అలా ప్రాణం విడిచిన రోజు మాఘ శుద్ధ ఏకాదశి.



కాబట్టి భీష్ముడు మాఘ శుద్ధ ఏకాదశి నాడే మరణించినట్టు తెలుస్తోంది. మహా భారతంలో కూడా ఈ దినమే భీష్ముని నిర్యాణ దినంగా చెప్పారు. భీష్మ ద్వాదశి వ్రతం ఈనాడే ప్రారంభిస్తారని నిర్ణయ సింధువు అనే వ్రత గ్రంథంలో రాశారు. భీష్మాష్టమి ఒక్క వంగ దేశంలోనే చేస్తారు. ఇంకా పంచాంగకర్తలు ఈనాటి వివరణలో నందినీ దేవిపూజ చేయాలని కూడా రాస్తారు. మాఘ శుద్ధ అష్టమి నాడు భీష్మునికి శ్రాద్ధం, తర్పణం విడిచిన వారికి సంవత్సర పాపం నశిస్తుందని అంటారు. పద్మ పురాణంలోనూ, హేమాద్రి వ్రత ఖండంలోనూ పై వివరాలు ఉన్నాయి.

## మాఘ శుద్ధ నవమి
### ఫిబ్రవరి 10, గురువారం

మాఘ శుద్ధ నవమి నాడు మహానంద నవమి వ్రతాన్ని ఆచరిస్తారు. దీనినే మధ్వ నవమి అని కూడా అంటారు. ఈ వ్రతం గురించిన వివరాలు స్మృతి కౌస్తుభం అనే వ్రత గ్రంథంలో ఉన్నాయి.

## మాఘ శుద్ధ దశమి
### ఫిబ్రవరి 11, శుక్రవారం

దశమి తిథి సాధారణంగా దుర్గాపూజకు అనువైనది. మాఘ శుద్ధ దశమి నాడు ప్రత్యేకంగా ఆచరించాల్సిన పూజా విధులేమీ లేవు.

## మాఘ శుద్ధ ఏకాదశి/జయైకాదశి/ భీష్మ ఏకాదశి
### ఫిబ్రవరి 12, శనివారం

మాఘ శుద్ధ ఏకాదశి నాడే భీష్ముడు నిర్యాణం చెందాడని అంటారు. కాబట్టి ఇది భీష్మైకాదశి పర్వం అయింది. తిథి తత్త్వం అనే వ్రత గ్రంథంలో ఈనాడు భీష్మ ఏకాదశి వ్రతం ఆచరించాలని ఉంది. అలాగే, ఈ ఏకాదశిని అమాదేర్ జ్యోతిషీ అనే వ్రత గ్రంథం జయైకాదశిగా పేర్కొంది. దీనికి సంబంధించి ఒక కథ వ్యాప్తిలో ఉంది. ఒకనాడు ఇంద్రసభలో పుష్పవంతుడు అనే గంధర్వుడు నాట్యం చేస్తున్నాడు. తన భార్యను చూస్తూ నాట్యం తప్పుగా చేశాడు. అందుకు ఇంద్రుడికి కోపం వచ్చింది. పుష్పవంతుడిని, అతని భార్యను రాక్షసులు కావాల్సిందిగా శపించాడు. రాక్షసులై తిరుగుతున్న ఆ దంపతులకు మాఘ శుద్ధ ఏకాదశి నాడు తినడానికి ఏమీ దొరకలేదు. అందుచేత వారు అనివార్యంగా ఉపవాసం ఉండాల్సి వచ్చింది. ఆ ఉపవాస ఫలితంగా వారు శాప విముక్తులయ్యారు. ఇక, గోదావరి సంగమ క్షేత్రమైన తూర్పు గోదావరి జిల్లా అంతర్వేదిలో గల శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారికి ఈనాడు కల్యాణోత్సవం ఘనంగా జరుగుతుంది. ఇదే అంతర్వేది తీర్థంగా ప్రసిద్ధి.

## మాఘ శుద్ధ ద్వాదశి
### ఫిబ్రవరి 13, ఆదివారం

మాఘ శుద్ధ ద్వాదశి భీష్మ ద్వాదశి అని పంచాంగకర్తలు పేర్కొంటుంటే.. వివిధ వ్రత గ్రంథాలలో దీనిని భీమ ద్వాదశిగా చెప్పారు. మొత్తానికి భీష్ముడికి సంబంధించిన మూడు పర్వాలు మాఘ మాసంలో వరుసగా వస్తుండటం విశేషం. మాఘ శుద్ధ ద్వాదశినే షట్ తిలా (ఆరు తిలల) ద్వాదశి అని అంటారు. ఈనాడు ఇంకా వరాహ ద్వాదశీ వ్రతం, భీమ ద్వాదశీ వ్రతం కూడా చేస్తారని వివిధ వ్రత గ్రంథాలను బట్టి తెలుస్తోంది. మాఘ శుద్ధ ద్వాదశి నాడే కుంభ సంక్రమణం. అలాగే, ‘భారత కోకిల’గా ప్రసిద్ధురాలైన స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజిని నాయుడు జయంతి దినం కూడా ఈనాడే.

## మాఘ శుద్ధ త్రయోదశి/ విశ్వకర్మ జయంతి
### ఫిబ్రవరి 14, సోమవారం

మాఘ శుద్ధ త్రయోదశి తిథిని కల్పాదిగా పేర్కొంటారు. అలాగే, ఈ తిథి విశ్వకర్మ జయంతి దినంగానే ఎక్కువ ప్రసిద్ధి. విశ్వకర్మ దేవశిల్పి. ఆయన అన్ని కళలకు, అన్ని



శిల్పాలకు, అన్ని విధాలైన చేతి పనులకు, అన్ని రకాలైన వృత్తులకు ఆద్యబ్రహ్మ. కాబట్టి విద్యారణ్య జయంతి, యాజ్ఞవల్క్య జయంతి దినాల వలే విశ్వకర్మ జయంతినీ వైభవోపేతంగా జరుపుకుంటారు. ఈయన దేవతలకు కావాల్సిన నగరాలు, మేడలు, మిద్దెలు, రథాలు, ఆయుధాలు తయారు చేసి ఇచ్చాడు. సూర్యుడిని నేర్పుగా సానబట్టి.. రాలిన ఆ చూర్ణంతో విష్ణుమూర్తికి చక్రాయుధాన్ని (సుదర్శన చక్రం) తయారు చేసి ఇచ్చాడు. ఇంకా శివుడికి త్రిశూలాన్ని, ఇంద్రుడికి వజ్రాయుధాన్ని, రావణుడికి

www.telugupatrika.net



ఎదుటివారిలో తప్పులు వెతకడమే పనిగా పెట్టుకుంటే బంధువులూ స్నేహితులూ ఎవరూ మిగలరు.”

లంకా నగరాన్ని, శ్రీకృష్ణుడికి ద్వారకా బృందావనాన్నీ ఈయనే నిర్మించి ఇచ్చాడు. విశ్వకర్మ కొడుకు నలుడు సుగ్రీవుని కొలువులో ఉండేవాడు. రాముడు సముద్రాన్ని దాటడానికి కట్టిన వారధికి చీఫ్ ఇంజనీర్ ఇతడే. విశ్వకర్మ పాండవులకు ఇంద్రప్రస్థ నగరాన్ని నిర్మించి ఇచ్చాడు.

విశ్వకర్మ జయంతి నాడు కార్మికులు తమ పనికి విశ్రాంతినిస్తారు. విందు వినోదాలతో ఆనందంగా గడుపుతారు. తమ పనిముట్లను దైవ సమానంగా భావించి పూజిస్తారు.

మన దేశంలో హంస వాహనంపై కొలువుదీరిన విశ్వకర్మ విగ్రహాలను పలుచోట్ల చూడవచ్చు. అందులో కొన్నిటికి ఒకే ముఖం ఉంటుంది. మరికొన్నిటికి పంచముఖాలు ఉంటాయి. ఆయన చేతుల్లో ఉత్పత్తి సాధనాలు(పనిముట్లు) అనేకం కనిపిస్తాయి.

ఇంకా ఈనాడు ప్రదోష వ్రతం కూడా ఆచరిస్తారు. అలాగే, పాశ్చాత్య దేశాలతో పాటు ఆ దేశాల సంస్కృతి ప్రభావంతో మనం కొనితెచ్చుకున్న వాలెంటైన్స్ డే (ప్రేమికుల రోజు)ను ఈరోజే జరుపుకుంటారు.

## మాఘ శుద్ధ చతుర్దశి
### ఫిబ్రవరి 15, మంగళవారం

మాఘ శుద్ధ చతుర్దశి నాడు ప్రత్యేకించి ఆచరించదగిన వ్రతాలు, పూజాదులేమీ లేవు. కాకపోతే, చతుర్దశి తిథి శివుడికి ప్రీతికరమైనది. కాబట్టి ఆయన ప్రీత్యర్థం అభిషేకాలు, పూజలు చేసుకోవచ్చు. అలాగే, ఈనాడు ముస్లింలకు హజ్రత్ అలీ జయంతి పర్వదినం.

## మాఘ శుద్ధ పౌర్ణమి/మహా మాఘి
### ఫిబ్రవరి 16, బుధవారం

మాఘ శుద్ధ పూర్ణిమకే మహా మాఘి, మాఘ పూర్ణిమ అని పేరు. నక్షత్ర మండల మార్గాన్ని అనుసరించి చంద్రుడు భూమి చుట్టూ తిరుగుతూ ఉంటాడు. ఆ మార్గంలో లెక్కపెట్టలేనన్ని నక్షత్రాలు ఉంటాయి. అలా ఆకాశవీధిలో గల అనేకానేక నక్షత్రాలలో మఘ ఒకటి. ఈ నక్షత్ర మార్గాన్ని మన పెద్దలు ఇరవై ఏడు భాగాలుగా విభజించారు. ఆ భాగాలు ఇంచుమించుగా సమానంగా ఉంటాయి. ఒక్కో భాగానికి ఒక్కో పేరు పెట్టారు. ఆ భాగంలో ఎక్కువ కాంతివంతంగా ఉండే నక్షత్రాన్ని బట్టి ఆ భాగానికి ఆ నక్షత్రంతో కూడిన పేరు పెట్టారు. అటువంటి ఇరవై ఏడు భాగాలలో



మఘ ఒకటి.

మఘతో పాటు మరో నాలుగు నక్షత్రాలు పల్లకి ఆకారంలో చెదిరి ఉంటాయి. నెలకోసారి చంద్రుడు ఆ నక్షత్రంలో ప్రవేశిస్తుంటాడు. కానీ ఏడాదిలో ఒకసారి మాత్రమే అతను పదహారు కళలలో వెలుగొందుతూ మఘ నక్షత్రంలో ప్రవేశిస్తాడు. అదే మాఘ పూర్ణిమ. మన పంచాంగకర్తలు దీనిని మహా మాఘీ అన్నారు. నాడు తిల పాత్ర కంచుక కంబళాది దానాలు చేయాలని పెద్దలంటారు. మఘ నక్షత్రానికి అధి దేవత బృహస్పతి. కాబట్టి ఈనాడు ఆయనను పూజించాలని అంటారు. గురుడు సింహరాశిలో సంచరించి తమిళనాడులోని కుంభకోణంలో



మహామాఘి ఉత్సవం వైభవంగా జరుపుతారు.

మాఘ మాసంలో అరుణోదయాన స్నానం చేయడం మన మత విధులలో ఒకటి. చలికి వెరవక మంచుతో ఉన్నా సరే నదీ జలాల్లో స్నానం చేయాలని మన పెద్దలు మాఘ మాసపు విధిగా నిర్ణయించారు. మాఘ స్నానంతో పాటు తిలహోమం, తిలదానం, తిల భక్షణం కావించాలని చెబుతారు. ఈ ఆచారాలన్నీ ఆరోగ్యప్రదమైనవి. మాఘ మాసం పొడవునా ఈ ఆచారాలను పాటించలేకపోయినా కనీసం ఆ మాసపు పర్వాల్లో అయినా పాటించడం మంచిదని శాస్త్రాలు చెబుతున్నాయి.

ఇక, మాఘ పూర్ణిమకు కాళహస్తిలో స్వర్ణముఖి నదీ స్నానం మహత్తు కలదని అంటారు. రామేశ్వరం వద్ద సేతువులో రత్నాకరం మహోదధుల సంగమం ఒకటుంది. ఇక్కడ స్నానం కూడా విశేషమైనదే. ప్రయాగలో త్రివేణీ సంగమంలో మాఘ పూర్ణిమ స్నానం మహా



పాతక నాశినిగా ఉంటుందని అంటారు.

అలాగే, మాఘ పూర్ణిమ సతీదేవి ప్రాదుర్భవించిన దినమని పురాణ కథ. ఈశ్వరి (పార్వతి) ఒకసారి దక్షిణావర్త శంఖపు ఆకారాన్ని ధరించి సరయూ నదిలోని కాళింది మడుగులోని ఒక పద్మంలో పడింది. దక్ష ప్రజాపతి అక్కడ స్నానం చేస్తూ పద్మంలోని శంఖాన్ని చూశాడు. అది దక్షిణావర్తమై ఉంది. దక్షిణావర్త శంఖం అపురూపమైనది. అది ఎవరి వద్ద ఉంటుందో వారికి గొప్ప భాగ్యం పడుతుంది. ఈ సంగతులు తెలిసిన వాడు కావడం చేత దక్ష ప్రజాపతి ఆ శంఖాన్ని అందుకోబోయాడు. అతని హస్త స్పర్శ తగలడంతోనే ఆ శంఖం ఒక చక్కని చిన్నారి కన్నెగా మారింది. ఆ బాలికను అల్లారుముద్దుగా పెంచుకున్నాడు. ఆ బిడ్డే సతీదేవి. శంఖం బాలికగా మారిన రోజు మాఘ పూర్ణిమ. అందుచేత మాఘ పూర్ణిమ అత్యంత పవిత్రమైన దినం అయ్యింది.

మాఘ పూర్ణిమ నాడు బ్రహ్మవైవర్త పురాణం దానం చేస్తే బ్రహ్మలోక ప్రాప్తి కలుగుతుందని శాస్త్ర వచనం. ఇంకా మాఘ శుద్ధ పౌర్ణమి నాడు కొన్నిచోట్ల లలితా జయంతి దినంగానూ జరుపుకుంటారు. అలాగే, ఈనాడు గురు రవిదాస్ జయంతి దినం. తెలంగాణలో గల ఆదివాసీ దేవతలైన సమ్మక్క సారలమ్మల మేడారం జాతర కూడా మాఘ శుద్ధ పౌర్ణమి నాటి నుంచే ప్రారంభం అవుతుంది.

www.telugupatrika.net

# అమెరికా తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

38 YEARS

www.telugupatrika.net









చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా... అన్నారు మన పెద్దలు. మన 'తెలుగు'కు మనమే వెలుగుబాట కావాలి. మన సంస్కృతీ సంప్రదాయాలకు మనమే ప్రతీకగా నిలవాలి. మన 'భాష'ను మనమే కాపాడుకోవాలి. ఈ ప్రయత్నంలో తెలుగు జిలుగులను నేల నలుచెరగులా విరజిమ్మాలనే తలంపుతో అక్షర శ్రీకారం చుట్టుకొంది 'తెలుగు పత్రిక'. ఇది మన పత్రిక... మన అచ్చతెనుగు పత్రిక. ఈ అక్షర మహాయజ్ఞంలో విదేశాల్లో ఉన్న తెలుగువారంతా భాగస్వాములు కావాలి. అందుకే...

**మీ మీ రచనలు పంపండి... మీ అభిప్రాయాలు తెలపండి.**
**మీ బంధువులకు, మిత్రులకు స్వచ్ఛమైన తెలుగులో**
**ఈ పత్రిక ద్వారా శుభాకాంక్షలు అందజేయండి.**

మీ వ్యాపార ప్రకటనలకు తెలుగుపత్రికను వారధిగా ఎంచుకోండి. తెలుగు కీర్తికి ప్రతీకగా నిలిచే తెలుగు పత్రికను ఆశీర్వదించండి. అక్కున చేర్చుకోండి. ఆదరించండి.

**For more details please contact:**
vidyagraphicsusa@gmail.com,
www.telugupatrika.net

## Our Address:

**Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041,
USA

www.telugupatrika.net

CONNECTING THE COMMUNITY

# BRIDGE

INTERNATIONAL ENGLISH MONTHLY













**Beloved Readers,**

**We are very excited to announce the launch of our English "Bridge Magazine" in the month of January 2022 all over the United States!**

**"Bridge Magazine" is established to bridge the gap between our Indian and American cultures.**

**From the upcoming month, Telugu Patrika and "Bridge magazine" will be published in alternate months.**

**Below is the schedule**

| Bridge Magazine | Telugu Patrika |
|---|---|
| 2022 January | 2022 February |
| 2022 March | 2022 April |
| 2022 May | 2022 June |
| 2022 July | 2022 August |
| 2022 September | 2022 October |
| 2022 November | 2022 December |

**For more details please contact:** vidyagraphicsusa@gmail.com

**Our Address:** **Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy
Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041, USA

www.telugupatrika.net



**మాఘ బహుళ పాడ్యమి**
**ఫిబ్రవరి 17, గురువారం**

ఈనాటి నుంచి బహుళ (కృష్ణ) తిథులు ఆరంభమవుతాయి. మాఘ కృష్ణ పాడ్యమి తిథి నాడు సౌభాగ్య వాప్తి వ్రతం ఆచరించాలని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో ఉంది.

**మాఘ బహుళ తదియ**
**ఫిబ్రవరి 19, శనివారం**

ఈనాడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి దినం. ఈనాడు ఆయన స్మృత్యర్థం మహారాష్ట్రతో పాటు తెలుగు నాట విశేష కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే, ఈనాటి నుంచి గురుమౌఢ్యం ప్రారంభం అవుతుంది.



**మాఘ బహుళ చతుర్థి**
**ఫిబ్రవరి 20, ఆదివారం**

మాఘ బహుళ చతుర్థి.. గణేశ పూజకు విశేషమైనది. ఈనాడు సంకష్టహర చతుర్థి.

**మాఘ బహుళ షష్ఠి**
**ఫిబ్రవరి 22, మంగళవారం**

మాఘ బహుళ షష్ఠి కుమారస్వామిని ఆరాధించడానికి విశేషమైన దినం. అలాగే, ఈనాడు భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తొలి తరం యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్థంతి దినం కూడా.

**మాఘ బహుళ సప్తమి**
**ఫిబ్రవరి 23, బుధవారం**

సప్తమి తిథులు సూర్యారాధనకు సంబంధించినవి. ఈ మాఘ కృష్ణ సప్తమి



తిథి కూడా ప్రధానంగా సూర్యారాధనకు ఉద్దేశించినదే. ఈనాడు నిక్షుభార్క సప్తమి, సర్వ వ్యాప్త సప్తమి మున్నగు వ్రతాలు ఆచరించాలని చతుర్వర్గ చింతామణిలో ఉంది. రామ భక్తురాలైన శబరి జయంతి కూడా ఈనాడే.

**మాఘ బహుళ అష్టమి**
**ఫిబ్రవరి 24, గురువారం**

మాఘ బహుళ అష్టమి నాడు జానకి జయంతి నిర్వహిస్తారు. ఇంకా ఈనాడు మంగళావ్రతం ఆచరించాలని కూడా అంటారు. దీనినే సీతాష్టమి అనీ, కాలాష్టమీ అని కూడా అంటారని ఆమాదేర్ జ్యోతిషీ అనే గ్రంథంలో ఉంది. ఉత్తరాది రాష్ట్రాలలో ఈనాడు జానకి జయంతిని జరుపుకుంటారు.

## మాఘంలోనే రామాయణంలోని ప్రధాన ఘట్టాలు..

◈ మాఘ మాసపు తిథులకు రామాయణానికి చాలా సంబంధం ఉంది. అంగద రాయబారం మొదలుకుని రావణవధకు ముందు వచ్చిన యుద్ధ విరామం వరకు జరిగిన ప్రధాన ఘట్టాలన్నీ మాఘ మాస తిథులతోనే ముడిపడి ఉన్నాయి.

◈ మాఘ శుద్ధ ప్రతిపత్తి నాడు అంగద రాయబారం జరిగింది.

◈ మాఘ శుద్ధ విదియ మొదలుకుని అష్టమి వరకు వానర సేనకు, రాక్షసులకు మధ్య వివిధ



యుద్ధాలు భీకరంగా జరిగాయి.

◈ మాఘ శుద్ధ నవమి నాటి రాత్రి రావణుడి కుమారుడైన ఇంద్రజిత్తు.. రామలక్ష్మణులను నాగపాశంతో బంధించాడు.

◈ మాఘ శుద్ధ దశమి నాడు వాయువు శ్రీరాముడి చెవిలో మంత్ర స్వరూపం జపిస్తాడు. ఆ మంత్ర ప్రభావంతో గరుత్మంతుడు రామలక్ష్మణులను చేరుకుంటాడు. దీంతో అప్పటి వరకు రామలక్ష్మణులను బంధించిన నాగపాశములు విడివడిపోతాయి.

✓ మాఘ శుద్ధ ఏకాదశి, ద్వాదశి తిథుల సమయంలోనే ధూమ్రాక్ష వధ జరుగుతుంది.

◈ త్రయోదశి తిథి నాడు అకంపనుడిని వధిస్తారు.

✓ మాఘ శుద్ధ చతుర్దశి మొదలు కృష్ణ ప్రతిపత్తు వరకు ప్రహస్తవధ, మరో మూడ్రోజులు సంకుల సమరం జరుగుతాయి.

◈ పంచమి మొదలు అష్టమి వరకు కుంభకర్ణుని నిద్ర నుంచి మేల్కొలిపే ఘట్టం.. ఇది జరిగిన తదుపరి ఆరు రోజులకు కుంభకర్ణుడిని రామలక్ష్మణులు వధిస్తారు.

◈ అమావాస్య నాడు లంకలో యుద్ధ విరామం.

www.telugupatrika.net



ఒక విలువైన క్షణం గురించి ఎప్పుడు తెలుస్తుందో తెలుసా... అది జ్ఞాపకంగా మారిన తర్వాత..!!!



### మాఘ బహుళ దశమి
**ఫిబ్రవరి 26, శనివారం**

మాఘ బహుళ దశమిని స్మార్త దశమి అంటారు. అలాగే, విజయ దశమిగా కూడా వ్యవహరిస్తారు. ఇంకా ఈనాడు దయానంద సరస్వతి జయంతి దినం కూడా.

### మాఘ బహుళ ఏకాదశి/విజయైకాదశి
**ఫిబ్రవరి 27, ఆదివారం**

మాఘ బహుళ ఏకాదశి నాడే శ్రీరాముడు రావణుడి లంకపై దండెత్తడానికి అనువుగా చేపట్టిన సేతువు నిర్మాణాన్ని విజయవం తంగా పూర్తి చేశాడని అంటారు. అందుకే ఈ తిథి నాడు వివిధ పనుల విజయవంతానికి శ్రీకారం చుట్టే ఆచారం తమిళనాడు తదితర దక్షిణాది రాష్ట్రాలలో ఆచరణలో ఉంది. అలాగే, ఆమాదేర్ జ్యోతిషీ అనే గ్రంథంలో మాఘ బహుళ (కృష్ణ) ఏకాదశి తిథిని విజయైకాదశిగా పేర్కొంది. దీనినే వైష్ణవ విజయ ఏకాదశి అని కూడా అంటారు.




### మాఘ బహుళ ద్వాదశి
**ఫిబ్రవరి 28, సోమవారం**

మాఘ బహుళ ద్వాదశి నాడు ప్రదోష వ్రతం, సోమ ప్రదోష వ్రతం వంటివి ఆచరిస్తారు. అలాగే, ఈనాడు దర్జీల దినోత్సవం (టైలర్స్ డే).
మూల, ఆషాఢ నక్షత్రాలతో కూడిన మాఘ కృష్ణ ద్వాదశిని నీల ద్వాదశి అని కూడా అంటారని నీలమత పురాణం చెబుతుండగా, ఈ తిథికి ముందురోజున ఉపవాసం ఉండి ఈనాడు నువ్వులు దానం చేయాలని అందులో ఉంది. చతుర్వర్గ చింతామణిలో రాసిన ప్రకారం.. ఈనాడు తిల ద్వాదశీ వ్రతం, కృష్ణ ద్వాదశీ వ్రతం ఆచరించాలి.

## పరస్త్రీ వ్యామోహం కూడదని చెప్పే మాఘ స్నాన పుణ్యఫలం కథ

పరస్త్రీ వ్యామోహం పరమ పాపకరమని మన హిందూ సంప్రదాయం. దీనిని మన పురాణాలు మహా పాతకంగా వర్ణించాయి. మాఘ పురాణం తొమ్మిదో అధ్యాయంలో దీనికి సంబంధించి ఒక కథ ఉంది. మాఘ స్నానం యొక్క పుణ్యఫలాన్ని వివరించడం ఈ కథ ఉద్దేశం. పర్వం మిత్రవిందుడనే ఒక ముని శిష్యులకు వేదాన్ని నేర్పుతుండే వాడు. తుంగభద్రా నదీ తీరంలో ఒక పవిత్ర ప్రదేశంలో ఆయన ఆశ్రమం నిరంతరం శిష్యులు ఉచ్ఛరించే వేద పాఠాలతో మార్మోగుతూ ఉండేది. మిత్రవిందుడికి అతి సౌందర్యవతి అయిన భార్య ఉండేది. ధర్మబద్ధంగా గృహస్థాశ్రమ ధర్మాన్ని పాటిస్తూ మిత్రవిందుడు జీవితాన్ని గడుపుతుండే వాడు. ఇదిలా ఉండగా, ఒకరోజు రాక్షస సంహారం కోసం దిక్పాలకులను, శూరులైన దేవతలను వెంటపెట్టుకుని దేవేంద్రుడు బయల్దేరాడు. రాక్షస సంహారం చేసి ధర్మ రక్షణ చేయాల్సిన ఇంద్రుడు ఆ సమయంలో మిత్రవిందుడి ఆశ్రమ సమీపానికి వచ్చి, ఆయన భార్యను చూసి మోహిస్తాడు. అప్పటికి అవకాశం లేక దేవతలు, దిక్పాలకులతో కలిసి రాక్షసులను సంహరిస్తూ ముందుకు వెళ్తాడు. కానీ, అతడి మనసంతా ఆ మునిపత్నిపైనే ఉంది. ఓ రోజున తెల్లవారే వేళ ఇంద్రుడు మిత్రవిందుడి ఆశ్రమానికి వచ్చాడు. 'ఎవరు నువ్వు? ఏం కావాలి?' అని మిత్రవిందుడు అతడిని ప్రశ్నిస్తాడు. తాను దేవేంద్రుడినని చెబుతాడు. ఎందుకు వచ్చావని అడిగితే, ఇంద్రుడు సమాధానం చెప్పలేక తలదించుకుంటాడు. అయితే మిత్రవిందుడు తన దివ్యదృష్టితో ఇంద్రుడి మనసులోని కోరికను గ్రహిస్తాడు. సాక్షాత్తూ ఇంద్రుడే అయినా, సమస్త దేవతలకు ప్రభువే అయినా కూడా ఆ ముని ఉపేక్షించలేదు. అంతటి పాపానికి పూనుకున్న నీకు గాడిద ముఖం ప్రాప్తిస్తుందని, స్వర్గానికి తిరిగి వెళ్లే దివ్యశక్తులు నశిస్తాయని శపిస్తాడు. వెంటనే శాపం పనిచేసింది. ఇంద్రుడికి మిగతా శరీరం బాగానే ఉన్నా.. ముఖం మాత్రం గాడిద ముఖం వచ్చేసింది. భయంకరంగా ఉన్న తన ముఖాన్ని చూసుకుని ఇంద్రుడు సిగ్గుపడతాడు. గాడిద ముఖంతో పాటు బుద్ధి కూడా మారిపోవడంతో అక్కడున్న గడ్డిగాదం తినసాగాడు. తన దీనస్థితికి కుమిలిపోతూ ఇంద్రుడు పక్కనే ఉన్న గుహలోకి వెళ్తాడు. అక్కడ పన్నెండేళ్ల పాటు అలాగే గడుపుతాడు. ఇంద్రుడు స్వర్గంలో లేడని, ఎక్కడికో వెళ్లిపోయాడని దేవతలంతా వెతుకుతుండటాన్ని రాక్షసులు గ్రహించారు. వెంటనే ఎక్కడెక్కడి రాక్షసులో వచ్చి దేవతలను ఓడించి, హింసించి, స్వర్గాన్ని ఆక్రమించుకున్నారు. అప్పుడు విష్ణువు జరిగినదంతా గ్రహించి, ఒక్కడు తప్పు చేసినా అతడిని అనుసరించి ఉండే వారంతా కష్టాలు అనుభవించాల్సి ఉంటుందని అంటాడు. దీనికి విరుగుడుగా మాఘ మాస స్నాన వ్రతం గురించి విష్ణువు దేవతలకు చెబుతాడు. దీంతో దేవతలంతా ఇంద్రుడు దాక్కున్న గుహ వద్దకు వెళ్లి ఆయనను తీసుకెళ్లి తుంగభద్ర నదిలో శుచిగా స్నానం చేయిస్తారు. కాకతాళీయంగా అది మాఘ మాసం కావడంతో ఆ స్నాన ఫలం ఫలితంగా ఇంద్రుడి పాపం నశించి మామూలు రూపం పొందుతాడు.



www.telugupatrika.net

# అత్యాశకు పోతే..

రాజానగరం అనే ఊరిలో ఒక వృద్ధురాలు ఉండేది. ఆమె వద్ద నూరు బంగారు నాణేలు ఉండేవి. వయసు మీదపడుతుండటంతో ఆమె తీర్థయాత్రలకు వెళ్లాలనుకుంది.
తన దగ్గరున్న నాణేలను ఒక సంచిలో వేసి లక్కతో కట్టేసింది. వాటిని పొరుగింట్లో ఉండే షావుకారుకు ఇచ్చి, 'అయ్యా! ఒకవేళ నేను తిరిగి వస్తే నా నాణేల సంచి తీసుకుని నీ సేవకు ప్రతిఫలంగా నీకు పది బంగారు నాణేలు ఇస్తాను. నేను రాకుంటే ఈ సంచిలోని నాణేలు మొత్తం నువ్వే తీసుకో' అని చెప్పి తీర్థయాత్రలకు వెళ్లిపోయింది.
ఆమె వెళ్లిపోయిన వెంటనే షావుకారు సంచిలోని బంగారు నాణేలను బయటకు తీశాడు. వాటిని లెక్కపెట్టాడు. వాటిని ఎలాగైనా దక్కించుకోవాలని పన్నాగం పన్నాడు.



కొన్నాళ్లకు వృద్ధురాలు తిరిగి వచ్చి, తన బంగారు నాణేల సంచి ఇవ్వాలని అడిగింది. షావుకారు ఆమెకు సంచిని ఇచ్చాడు. ఇంటికెళ్లాక, ఇచ్చిన మాట ప్రకారం, షావుకారుకు పది బంగారు నాణేలు ఇవ్వడం కోసం సంచిని తెరవగా, బంగారు నాణేల స్థానంలో ఇనుప గుండ్లు ఉన్నాయి. ఆమె వాటిని తీసుకుని షావుకారు వద్దకెళ్లి జరిగింది చెప్పింది. కానీ, షావుకారు తనకేమీ తెలియదని బుకాయించాడు. పైగా తనకివ్వాల్సిన పది బంగారు నాణేలు ఇవ్వాలని పట్టుబట్టాడు. వృద్ధురాలు న్యాయం కోసం రాజును ఆశ్రయించింది. జరిగిందంతా ఆయనకు చెప్పింది. రాజు షావుకారును న్యాయస్థానానికి రప్పించాడు. "ఈ విషయమై నువ్వు ఏం చెప్పాలని అనుకుంటున్నావు?' అని రాజు షావుకారును ప్రశ్నించాడు.
"నాకేమీ తెలియదు మహారాజా! ఈ అవ్వ నాకు ఒక లక్కతో బిగించిన సంచిని భద్రపరచాలని ఇచ్చింది. తిరిగి నేను ఆ సంచిని జాగ్రత్తగా అందించాను. ఇంత వరకు ఆమె చెప్పినట్టు నాకు రావాల్సిన రుసుము అందలేదు" అన్నాడు షావుకారు.
ఇద్దరి వాదనలు విన్న రాజు సంచిని నిశితంగా పరిశీలించాడు. సంచికి చేసిన రంధ్రం, దానిని నిపుణతతో కుట్టిన క్రమం రాజును ఆలోచింపచేశాయి. రాజు వృద్ధురాలిని, షావుకారును రెండ్రోజుల తరువాత రావాలని కబురంపాడు. ఈ క్రమంలో రాజు నగరంలోని నిపుణులైన కుట్టు పనివారిని తన ఆస్థానానికి రప్పించి వారికి ఆ సంచిని చూపించాడు. వారిలో ఒకడు ఆ సంచిని షావుకారు అడిగితే కుట్టించానని చెప్పాడు. రెండు రోజులు గడిచిన తరువాత, వృద్ధురాలు, షావుకారు రాజుగారి ఆస్థానంలో హాజరయ్యారు. రాజు వృద్ధురాలికి అనుకూలంగా తీర్పును చెప్పాడు. అప్పటికీ తాను ఏ తప్పూ చేయలేదని షావుకారు వాదించాడు. అప్పుడు రాజు సదరు కుట్టు పనివాడిని చూపించి, "ఇప్పుడు ఏం చెబుతావు?" అని అడిగాడు.
దీంతో షావుకారు బిక్కచచ్చిపోయాడు. తన తప్పును అంగీకరించాడు.
మొత్తం బంగారు నాణేలను వృద్ధురాలికి తిరిగి ఇవ్వాలని రాజు గారు షావుకారును ఆదేశించారు. షావుకారు తనకు రావాల్సిన పది బంగారు నాణేలను కూడా జరిమానా రూపంలో కోల్పోయాడు.
అయితే, వృద్ధురాలి కోరిక మేరకు రాజు.. షావుకారుకు జైలుశిక్ష విధించకుండా వదిలేశాడు.

## ఆదిత్య హృదయం

ఫిబ్రవరి 7, మాఘ శుద్ధ సప్తమి
**రథ సప్తమి/సూర్య జయంతి**



### సూర్యుడి రథసారథి ఎవరు

సూర్యుడి రథసారథి అనూరుడు. పక్షి రాజు గరుత్మంతుడికి ఇతడు సోదరుడు. శిరస్సు నుంచి నడుము వరకు మాత్రమే ఉన్న శరీరంతో అనూరుడు జన్మిస్తాడు. పుట్టుకతోనే ఇతనికి తొడలు లేకపోవడం వల్ల అనూరుడు అనే పేరు వచ్చింది. పురాణాలలో దీని వెనుకో ఆసక్తికరమైన కథ ఉంది. కశ్యప ప్రజాపతి తన భార్యలైన వినత, కద్రువలకు సంతానం కలగాలనే కోరికతో పుత్ర కామేష్టి యాగం తలపెడతాడు. కద్రువ పొడవైన శరీరం కలిగిన వెయ్యి మంది సంతానాన్ని, వినత తేజోవంతులైన ఇద్దరు సంతానాన్ని కోరుకుంటారు. ఫలితంగా కద్రువకు వాసుకి, తక్షకుడు మొదలైన వెయ్యి సర్పాలు పిల్లలుగా జన్మిస్తారు. వినతకు నడుము పై భాగం వరకు మాత్రమే ఏర్పడిన బిడ్డ జన్మిస్తాడు. ఊరువులు ఏర్పడక ముందే పుట్టాడు కాబట్టి అనూరుడనే పేరు వచ్చింది. రెండో బిడ్డ గరుత్మంతుడు. కర్మసాక్షి సూర్యుడు తనకు రథసారథిగా అనూరుడిని స్వీకరిస్తాడు. అతని శరీర స్థితికి తగినట్టు.. కదలనవసరం లేకుండా, రథం ఎక్కి దిగే అవసరం లేకుండా, నిరంతరం ప్రయాణించే తన రథంపై అతనికి సూర్యుడు చోటిస్తాడు.

www.telugupatrika.net


మనిషి అంతరిక్షానికి ఎగురగలుగుతున్నాడు... కాని తన అంతరంగాన్ని తెలుసుకోలేకపోతున్నాడు!!




www.telugupatrika.net



మన తెలుగు నాట పిల్లల మనో వికాసానికి చిన్ననాటే బాట వేసేవి.. అందమైన ఆటపాటలే. మన పిల్లల ఆటపాటలన్నీ సరదాకీ, కాలక్షేపానికీ మాత్రమే కాదు.. వారిలో వికాసం కలిగించేందుకే.. అటువంటి తెలుగింటి ఆటపాటల పరిచయమే... ఈ శీర్షిక

## మా చిట్టి

ప్రొద్దున్నె మా చిట్టి నిద్రలేచింది
నిద్రలేచీ చిట్టి మొగము కడిగింది
గోమయము తెచ్చింది గొబ్బి చేసింది
గొబ్బి చుట్టూ తిరిగి పాట పాడింది

గొబ్బిదేవి తల్లి ఓ గొబ్బిదేవి
చేమంతి పూవంటి చెల్లినివ్వావే
తామరాపూవంటి తమ్మునివ్వావే
మల్లెపూవ్వు వంటి మరిదినివ్వావే
మొగలి పూవ్వు వంటి మగనినివ్వావే

తలుపుచాటున నక్కి బావ విన్నాడు
పకపకామని బావ పగలబడ్డాడు
ఇదియేమె మరదలా యిట్లు కోరేవు
మొగలిపూవ్వు వంటి మగని కోరితివి
ముళ్లతో గీరేను నీ వళ్లు సుమ్మి

ఆ మాట వినగానే మా చిట్టికపుడు
సిగొచ్చి పరుగెత్త తల్లి దగ్గరకు

## కంచిమేక

చిలుకా చెల్లెలెందుకోస
మలిగిందబ్బాయీ?
చిట్టీ పొట్టీ నీతి కథలు చెప్తా..
వింటుందా?
కంచీ మేకా జబ్బు చేసి
కలవారిస్తుంటే,
తోడీ మేకాలన్నీ దాన్ని
చూడా వచ్చేవి
చూచీ పోకా వేడీ వెచ్చా
చూచీ నట్టుండీ
ప్రోగూ చేసీ కొన్నా గడ్డీ
పోచాలన్నింటీ,
వీసామంతా మిగులా కుండా
వేసి పోయినవీ
కదలా లేకా కంచీ మేకా
కన్నీరెట్టిందీ
నీళ్లూ మేతా లేకా తుదకూ
నీలిగి చచ్చిందీ
ఇట్టీ చుట్టాలుంటే
లాభమేమీ చెప్పండి?
చేరానిస్తే యిల్లూ గుల్లా
చేసి పోతారూ!

## పండుకోతి

కొండ మీద
కోతిమూక
కూరుచున్నదీ
కూరుచుండీ కిచకిచాని
కేరుచున్నదీ
గండెవంటి కోతి పిల్లా
గంతూ లేయూచూ
పండు కోతి వీపు మిది
పుండు చూచిందీ
చూచీ వచ్చి పుండు గిల్లి
పీచూ రేపిందీ
తక్కూ కోతేలన్నీ వచ్చి
దాని మోస్తారే
తుక్కుబడ గిల్లి దాని
దుంపా దెంపేవి
పండు కోతి పుండు వాచి
బాధ హెచ్చిందీ
కంటనీరు పెట్టి వాయి
గ్రమ్మి చచ్చిందీ.
కోతి పనులు చేస్తే
కొంప గూలి పోతుందీ
మోటు మూక తోడీ
పొత్తు ముప్పు తెస్తుందీ

## ఆదిత్య హృదయం

ఫిబ్రవరి 7, మాఘ శుద్ధ సప్తమి

**రథ సప్తమి/సూర్య జయంతి**



### వేయి కిరణాల రేడు

సూర్యుడు వెయ్యి (1000) కిరణాలతో ప్రకాశిస్తుంటాడని భవిష్య పురాణం చెబుతోంది. సూర్యుడు ప్రయాణించే రథం రథం కాదని, అది దివ్య తేజమని అంటారు. ఇంకా భవిష్య పురాణం సూర్యుడి గురించి ఏం చెబుతోందంటే..

◈ సూర్యుడి వెయ్యి కిరణాల్లో.. చందన, మంద, కుతు, అమృత అనే పేర్లతో నాలుగు విభాగాలుగా 400 కిరణాలు ప్రసరిస్తుంటాయి. ఇవే వర్షాలకు కారణం.

◈ 300 కిరణాలు పసుపు వర్ణంలో ప్రకాశిస్తూ మంచుతో కప్పి ఉన్నట్టుగా కనిపిస్తాయి. వీటిని చంద్ర కిరణాలని అంటారు.

◈ మరో 300 కిరణాలు మానవులకు ఓషధులను అందిస్తాయి.

◈ సూర్యుడు వర్ష, శరదృతువుల్లో 300 కిరణాలతో ప్రకాశిస్తూ విస్తారంగా వర్షాలను కురిపిస్తాడు.

◈ హేమంత, శిశిర రుతువుల్లో 300 కిరణాలతో వెలుగుతూ మంచు కురిపిస్తాడు.

www.telugupatrika.net



అదృష్టం పై ఉన్నఆశ నిన్ను సోమరిని చేస్తే కష్టంపై ఉన్న నమ్మకం నిన్ను గొప్పవాడిని చేస్తుంది...!!




www.telugupatrika.net

మనం నిత్యం వాడే మాటల్లో అనేక జాతీయాలు దొర్లుతుంటాయి. వాటిని చాలా వరకు యథాలాపంగా వాడేస్తుంటాం కానీ, నిజానికి వాటికి నిజమైన అర్థమేమిటో చాలామందికి తెలియదు. కానీ, వాడుకలో మాత్రం చాలా 'పలుకుబడి'లో ఉంటాయి. అంటే, ఎక్కువగా వ్యావహారికంలో ఉంటాయి. వాటి అర్థం తెలియకున్నా.. సరిగ్గా ఆ సందర్భానికి తగినట్టు మాత్రం వీటిని వాడేయడమే ప్రత్యేకత. అలా వాడేస్తుండే కొన్ని పలుకుబడుల గురించి తెలుసుకుందాం.

# నోట్లో నాలుక లేకుంటే ఏం లాభం?

## ఛీ కుక్కా అంటే ఏమక్కా అన్నట్టు..

కొంతమంది ఎదుటి వారు నిందించినపుడు దానికి తగిన రీతిలో నర్మగర్భంగా సమాధానాలు చెబుతుంటారు. అలా మాటకు మాట అనడం కూడా ఒక గొప్ప కళ. అటువంటి కళ ఉన్న ఒకామెను మరో ఆమె 'ఛీ కుక్కా! అవతలికి ఫో!' అని గట్టిగా కసిరిందట. దాటిని మాటలు నేర్చిన ఎదుటామె ఏమాత్రం బాధపడకుండా, 'ఏమక్కా! పిలుస్తున్నావు?' అన్నదట. కుక్క అక్క కుక్కే అవుతుంది కానీ మరొకటి కాదు కదా!. అలా చాలా తెలివిగ ఎవరైనా ఎక్కడైనా మాటకు మాట సమాధానంగా చెబుతున్నపుడు ఈ జాతీయాన్ని వాడటం కనిపిస్తుంది.

## చేపల చెరువుకు కొంగను కాపలా ఉంచినట్టు..

అసంబద్ధమైన నిర్ణయం తీసుకోవడం, రక్షణ కావలిసిన చోట శత్రువుకు అవకాశం కల్పించడం అనేలాంటి అర్థాలతో 'చేపల చెరువుకు కొంగను కాపలా ఉంచినట్టు' అనే జాతీయాన్ని ప్రయోగిస్తుండటం కనిపిస్తుంది. చేపలు కొంగకు ఆహారం. అటువంటి చేపల చెరువు దగ్గరకు కొంగలు రాకుండా రైతులు జాగ్రత్త పడుతుంటారు. అలాంటిది ఏకంగా కొంగను తీసుకువచ్చి చేపల చెరువుకు కాపలా పెడితే ఏం జరుగుతుందో ఎవరైనా ఊహించవచ్చు. అలాగే, కొన్ని సందర్భాలలో అనాలోచితంగా వ్యవహరించిన కొందరు శత్రువుకు స్థానం కల్పించి మోసపోతుంటారు. అటువంటి పరిస్థితులను గురించి వివరించాల్సి వచ్చినపుడు ఈ జాతీయాన్ని ప్రయోగించడం కనిపిస్తుంది.

## చేతిలో పని ఉన్నా నోట్లో నాలుక ఉండాలన్నట్టు..

భావవ్యక్తీకరణ నైపుణ్యాల అవసరాన్ని, దాని ప్రాముఖ్యాన్ని గురించి ఈ జాతీయం తెలియ చెబుతుంది. ఇటీవల కాలంలో గొప్ప గొప్ప ఉన్నత విద్యలు ఎన్ని చదివినా భావ వ్యక్తీకరణ నైపుణ్యం లేనందు వల్ల ఉద్యోగాలలో యువత నిలబడలేకపోతున్నారన్న సత్యం తెలిసిందే. ఈ సత్యాన్ని ఇంతకు ముందెప్పుడో మన పెద్దలు గుర్తించారు కనుకనే ఈ జాతీయాన్ని వాడుకలోకి తెచ్చారు.



'చేతిలో పని ఉన్నా నోట్లో నాలుక ఉండాలన్నట్టు వీడు ఎంత చదివితేనేం? అధికారులు అడిగిన దానికి సరైన పద్ధతిలో సమాధానాలు చెప్పనందు వల్లనే నెగ్గుకు రాలేకపోయాడు' అని ఉదహరించడం వాడుకలో ఉంది. చదువొక్కటే కాదు.. కాసింత లోకజ్ఞానం కూడా ఉండాలన్న వికాసాన్ని బోధిస్తుంది జాతీయం.

## ఆదిత్య హృదయం

ఫిబ్రవరి 7, మాఘ శుద్ధ సప్తమి

**రథ సప్తమి/సూర్య జయంతి**



## సూర్యుడే సమస్తం

శ్రీకృష్ణుడు తన కుమారుడైన సాంబుడితో సూర్య వైభవాన్ని గురించి వివరిస్తాడు. భవిష్య పురాణం 48వ అధ్యాయంలో ఈ వివరాలు ఉన్నాయి.

'సూర్యుడి కంటే అధికమైన, శాశ్వతమైన దైవం మరొకరు లేరు. సూర్యుడి నుంచే సమస్తమైన జగత్తు ఆవిర్భవించింది. గ్రహాలు, నక్షత్రాలు, యోగాలు, కరణాలు, మేషాది రాశులు, ఆదిత్యులు, వసువులు, అశ్వినులు, ఇంద్రుడు, బ్రహ్మ, భూలోక, భువర్లోక సువర్లోకాది సమస్త లోకాలు, పర్వతాలు, వృక్షాలు, నదులతో సహా ప్రాణి ప్రపంచమంతటి పుట్టుకకు సూర్యుడే కారణం. సూర్యుడి కన్నా మించిన శ్రేష్టమైన దైవం లేదు.

ఉండదు. ఉండబోదు కూడా' అని తన కుమారుడికి కృష్ణుడు సూర్య వైభవాన్ని గురించి వివరిస్తాడు.



www.telugupatrika.net



గెలుపు గురించి అతిగా ఆలోచించొద్దు... వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకో చాలు!!!"

# Maruthi foods
Since 2008

Now we are in
# CUMMING

Fresh
Telugu Curries &
Pickles available

## South Indian Sweets & Snacks



Serving Atlanta Since 2008

Andhra Style Sweets & Snacks

We cater for all Occasions!

www.telugupatrika.net

**Dosa, Idli Batter also available**

1790 Peachtree Parkway, Suite 212, Cumming, GA 30041

www.maruthifoods.com,

To place an order: (404)-578-7500, 770-232-0121

Monday Closed

Tues-Sunday : 10.00am - 3.00pm, 5.00pm - 9.00pm



# అండగా ఏడుకొండల వాడుండగా..

ప్రియమైన సోదరీమణులు ఉమ, గీతకు..

జీవితంలో మనం మాట్లాడుకునే చాలా విషయాలు, చెప్పుకునే చాలా కబుర్లు.. ఇవన్నీ మాకెందుకని అనుకుని ఏదో క్షణంలో అనుకుంటాం. కానీ, అవన్నీ ఇప్పుడు కాకపోయినా, ఎపుడైనా జీవితంలో అందరికీ అవసరమైనవే. అందుకే రాస్తున్నాను. ఈ విషయాలన్నీ ఎవరికీ అవసరం లేకపోయినా నాకు చాలా అవసరం. అందుకే నేను రాసే చాలా ఉత్తరాలు చూడటానికి ఇతర వ్యక్తులకు రాస్తున్నట్లు అనిపించినా, నిజానికి అవి నాకు నేను రాసుకున్న ఉత్తరాలు. ఇవన్నీ నిజానికి నాకు ఉపయోగపడినంతగా వేరెవ్వరికీ ఉపయోగపడవు.




నేను సాధారణంగా ఎవరికీ ఏ సలహా ఇవ్వను. మీకు ఏది మంచిదో అది చేయమంటాను. కాని ఇలా చెప్పటంలో ఒక వీక్ పాయింట్ ఉంది. జరిగేదంతా మన మంచికే కాబట్టి, జరిపించేదంతా 'ఆయనే' కాబట్టి, మనం దేనికీ బాధ్యులం కాము– అన్న పాయింట్‌ను ఆసరాగా తీసుకొని 'మనస్సు' – 'మాయ' ప్రభావంతో అంతరాత్మ హెచ్చరికలను పక్కకు నెట్టి – తనను తాను సమర్ధించుకుంటూ చేయకూడని పనులు చేయటానికి మామూలుగా ఎవరికీ నేను ఏ సలహా ఇవ్వను. కాని ఎప్పుడైనా ఒక వేళ advice ఇస్తే పైన చెప్పిన three dimensions దృష్టిలో పెట్టుకుని అది అతి ముఖ్యమైతేనే ఇస్తాను. దాని పూర్తి అర్థం మీ గెస్‌కు చాలా వరకు తట్టకపోవచ్చు. అది 'ఇది వరకటి కన్నీళ్ల'ను తుడవటానికి చేసే ప్రయత్నమూ కావచ్చు. 'రాబోయే కన్నీళ్ల'ను నివారించటానికి చేసే ప్రయత్నమూ కావచ్చు. మొదటి జూశీఅత్ ముఖ్యంగా అర్థం అవుతుంది. కాని రెండవ పాయింట్ అర్థం కాదు. అందువల్ల అలాంటి సందర్భంలో నేనిచ్చే adviceకు ఎవరికి తోచిన కారణాన్ని వారు ఊహించుకోవచ్చు. కొన్నిసార్లు ఇంకో రకంగా అర్థం చేసుకునే ఆస్కారం ఉంది. అందువల్ల ఈ అనుభవాన్నంతా దృష్టిలో ఉంచుకుని advice ఇవ్వటం తగ్గించేశాను. ఎవరికి తోచింది వాళ్లను చేయమంటున్నాను. కాకపోతే – 'అంతరాత్మ' చేసే హెచ్చరికలను పాటిస్తూ జాగ్రత్తపడితే రాబోయే అనర్థాన్ని నివారించుకోవచ్చు. మనసుకు ఆనందం కలిగించే ప్రతి పనీ అన్ని వేళలా సరైనది కాకపోవచ్చు. ఉదయ్‌కు ఆడుకోవటం ఆనందం. ఇంకొకరికి సినిమాలు చూడటం ఆనందం. ఇలా ఎన్నో రకాలుగా మనసు చేసే 'మాయ'కు తాత్కాలికంగా అది పొందే ఆనందం కోసం మోసపోవచ్చు. జ్ఞాని అనే వ్యక్తి ఇక్కడే జాగ్రత్తగా ఉండాలి. కేవలం ఆ క్షణంలో జరిగేదే కాకుండా, రాబోయే విపత్తును కూడా దృష్టిలో ఉంచుకుని మెలగాలి. 'అంతరాత్మ అనుమతి' తీసుకోవాలి. దోసెడు ఆనందం కోసం కడవెడు కన్నీళ్లు కార్చటమెందుకు?. అందువల్ల – ఎపుడైనా సలహా అవసరమైనా 'అంతరాత్మ' ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని, మనకుండే విచక్షణ జ్ఞానాన్ని ఉపయోగించి, మనసు, మాయ సహాయంతో వేసే మారువేషాలను జాగ్రత్తగా గమనిస్తూ–మనకేది మంచిదో మనమే నిర్ణయించుకోవాలి.

'మాయ' బాధ అందరికన్నా నాకు ఎక్కువగా ఉంది. అందువల్ల ఇవన్నీ మీకు రాయటం వల్ల, నాకు నేను మననం చేసుకుంటూ నా జాగ్రత్తకు నేను వాడుకుంటున్నాను. నాలాగే అటువంటి పరిస్థితిలో ఉండే అందరికీ ఉపయోగపడవచ్చు కూడా.

నిజానికి ఇవన్నీ అందరికీ తెలిసినవే. పైగా గుండెను చీల్చే కొండచిలువ లాంటి 'మాయ' బుసకొడుతున్నా, అండగా, దండగా ఏడుకొండలవాడుండగా, పండుగ కాదా! దండుగ కాదా ఈ ఉత్తరాలన్నీ. నిజానికి ఇవన్నీ ఉత్త'రాలు' (empty stones).

'మాయా' పొరను అపుడపుడు కాస్త పక్కకు తొలగించి చూస్తే నిజమేమిటో తెలుస్తుంది. దు:ఖం అదంతట అదే దూరమవుతుంది. మన జీవితాల్లో దు:ఖం చాలా భాగం కంపేరిజన్ వల్ల వస్తుంది. అసలు ఈ కంపేరిజన్ మాయ వల్లే కలుగుతుంది. ప్రపంచంలో నిజానికి ఒక దానికన్నా మిన్నయైన వస్తువు లేదా తక్కువైన వస్తువు ఏదీ లేదు. అన్ని వస్తువుల విలువా ఒకటే. అందరు వ్యక్తులూ సమానమే. కాని ఒకరి కన్నా ఇంకొకరు ఏదో విధంగా ఎక్కువ అదృష్టవంతులైనట్లు, ఎక్కువ ఆనందాన్ని అనుభవిస్తున్నట్లు కనిపిస్తుంది. ఇది పూర్తిగా అసత్యం. అలా ఉండటానికి వీల్లేదు. God is a Communist. He does not allow any kind of degress of comparison. Degrees of comparison do not exist in the grammar book of life. If they appear to be there, it is only because of the medium of 'Maya' that distorts the reality.

ఈ జీవిత జాతరలో అమ్మే అన్ని బొమ్మల విలువ ఒకటే. బొమ్మల్లో ఎన్నో తేడాలున్నట్టు కనబడినా, అమ్మే వానికి తెలుసు అన్నింటి విలువ ఒకటేనని. నాకు నా చిన్ననాటి విశేషాలు గుర్తుకొస్తున్నాయి. మా ఊర్లో ప్రతి డిసెంబర్‌లో చాలా పెద్ద జాతర జరుగుతుంది. అక్కడ కొన్ని హర్ ఏక్ మాల్ షాప్స్ అని ఉండేవి. మీరు కూడా చూసే ఉంటారు. అందులో ఎన్నో రకాలైన వస్తువులుంటాయి. కాని ఏ వస్తువు కొన్నా ఒకటే రేటు ఉండేది. ఏ వస్తువైనా

www.telugupatrika.net



జీవితం అంటే ఎదుటి వారిని సంతోషపెట్టటం కాదు... మన సంతోషాలను ఎదుటివారితో పంచుకోవడం..



రూ. 5, లేదా రూ. 2 అంటూ అమ్మే వాళ్లు. కాని నాకు మాత్రం ప్రతి బొమ్మా ఇంకొక బొమ్మ కన్నా వేరుగా ఉండేది. ఒకటి కొన్న తర్వాత ఇంకొకటి కొంటే ఆ బొమ్మ ఇంకొక బొమ్మ కన్నా వేరుగా ఉండేది. ఒకటి కొన్న తర్వాత ఇంకొకటి కొంటే బాగుండేది అని అనిపించేది. ఒకటే రేటు ఉన్నందువల్ల ఒక్కోసారి వెళ్లి బొమ్మల్ని మార్చుకునే వాడిని. అయినా అసంతృప్తి కంటిన్యూ అయ్యేది. ఇంకో బొమ్మ నా బొమ్మ కన్నా అందంగా కనబడేది. 'మాయ' అంటే ఇదే. అన్ని బొమ్మల విలువ ఒకటేనని ఈ బొమ్మల్ని తయారు చేసి ప్రదర్శించే ఒక్క దేవుడికే తెలుసు.

ఒక్కసారి బయటికి వచ్చి చూడండి. ఎంతోమంది మనకన్నా అదృష్టవంతులుగా, ఎంతో ఆనందంగా ఉన్నట్లు, మన దగ్గర లేని ఎన్నో అందమైన వస్తువులు వాళ్ల దగ్గర ఉన్నట్లు భ్రమ కలుగుతుంది. ఈ భ్రమలో నుంచే దు:ఖం, భయం మొదలవుతాయి. ఈ హర్ ఏక్ మాల్ షాప్‌లో ఉన్న అన్ని వస్తువుల్లోనూ 'హరి' ఉన్నాడు. ఆయన్ను గుర్తిస్తే చాలు. ఉన్న ప్రతి వస్తువు విలువ ఒక్కటేనని తెలుస్తుంది. పైపై తేడాలు – ఎంత దు:ఖాన్ని కలిగిస్తాయి? లేని భ్రమలు ఎంత భయాన్ని సంతాపాన్ని కలిగిస్తాయి? ఒక వ్యక్తికి తన స్నేహితునికి వచ్చిన ఐ.ఏ.ఎస్. తనకి రాలేదని బాధ ఉంటుంది. ఇంకో వ్యక్తికి మినిస్టర్ కాలేదనే బాధ. తనకన్నా ఇంకొకరు అందంగా ఉన్నారని బాధ. ఇంకొకరి దగ్గర ఉన్నంత డబ్బూ, ఆస్తీ తన దగ్గర లేదని మరొకరి బాధ. తగినంతగా చదువుకోలేదని ఇంకొకరి బాధ. తనకు తన స్నేహితురాలంతటి అందమైన భర్త లేదని బాధ. ఇంకొకతనికి తన కుమారుడు యోగ్యుడు కాలేదని బాధ. ఇంకొక వ్యక్తికి, కూతురు పెళ్లి కాలేదని బాధ లేదా అనువైన అల్లుడు రాలేదని బాధ, లేదా, అనుకూలవతియైన కోడలు రాలేదని బాధ. ఇంకొక వ్యక్తికి ఆరోగ్యం లేదని బాధ. ఇంకో వ్యక్తికి తనకున్నన్ని బాధలు ఎదుటి వ్యక్తికి లేవని బాధ. ఇంకొంతమందికి– ఇంకా కొన్ని మనం ఊహించని బాధలు – వీటన్నింటిని broad - power, wealth, woman (man) కింద విభజించవచ్చు. బాధంతా అనుకున్నంత పవర్ లేదని, వెల్త్ లేదని, ఇష్టపడిన స్త్రీ లేదా పురుషుడు (man/woman) లభించలేదని బాధ – ఇక హెల్త్ గురించి అందరికీ కామన్ బాధ.

ఏమ్మా! చూస్తున్నారా! చదువుతున్నారా? పైన చెప్పిన తేడాలన్నీ – కేవలం భ్రమ. Total illusion. All of them are exactly equal; equally happy, equally unhappy. ఒక్కరి దగ్గర ఉన్నవి తన దగ్గర లేవని వాటికై ఎంత బాధననుభవిస్తూ తాపత్రయ పడతారో! Remember God is a merciless Communist. He does not allow anybody else to be greater than you are. అదంతా పూర్తి భ్రమ. This is a very great Vedantic truth. It is a verified and verifiable reality. ఈ నిజం పూర్తిగా తెలిసిన నాడు దు:ఖం రమ్మన్నా రాదు. ఆనందం పొమ్మన్నా పోదు. ప్రపంచంలో ఏదన్నా అబద్ధం కావచ్చుగాని, ఈ నిజం మాత్రం అబద్ధం కాదు. Power, wealth, woman (man) Healthలో ఏవి ఎంత పాళ్లలో ఉన్నా కూడా మనకన్నా ఎక్కువ ఆనందంగా ఉండటానికి వీల్లేదు. కాని ఉన్నట్లు ఎంత భ్రమ గొల్పుతుందో ! That is Maya.. ఇన్ని ఇచ్చినా – అలాంటి వ్యక్తిని కూడా God does not allow to be happier than you are. You are an exact equivalent to him or her. మన దగ్గర లేని ఆనందమేదో ఇతరుల దగ్గర ఉందని, ఇక్కడ దొరకనిదేదో అక్కడ ఉందని – ఎపుడూ భ్రమ పడకండి. మాయను ఛేదించిన వారికే ఇది తెలుస్తుంది. ఇది తెలియక పోవటం వల్లే ప్రపంచమంతా దు:ఖమయమైంది. ఈర్ష్య, ద్వేషం కూడా ఈ illusionలో నుంచే పుడతాయి. ఎంత ఖరీదైన వస్తువైనా, ఎంత అందమైన స్త్రీ అయినా, పురుషుడైనా, ఎంత ఉన్నతమైన పదవైనా, – పరిపూర్ణ ఆనందాన్ని ఇస్తాయని చెప్పడానికి వీల్లేదు. ఎందుకంటే ఈ ప్రపంచంలో ఏదీ ఎవరికీ పూర్తి ఆనందాన్ని ఇవ్వలేవు. కాని కచ్చితంగా ఆనందాన్ని ఇస్తున్నట్లు కనబడతాయి. అక్కడే మొదలవుతుంది. వాటికై – వేదన, వాటికై పరుగు, వాటికై బాధ – పరుగెడుతూనే ఉంటారు. జీవితమంతా 'మాయ' చేసిన గాయాలు, రక్తమయం, దు:ఖమయం. రిక్తజీవితంలో (empty life) రక్తమెందుకు కార్చాలి? ఈ ప్రశ్నను ఎవరు ఎవరిని అడగాలి? ఎవరు ఎవరికి సమాధానం చెప్పాలి! ఎవరికి వారు, బుద్ధునిలా శోధించి, సాధించుకోవలసిన సత్యం.

**- శ్రీరామ్**

## ఆదిత్య హృదయం

**ఫిబ్రవరి 7, మాఘ శుద్ధ సప్తమి**

**రథ సప్తమి/సూర్య జయంతి**



## ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్

ప్రభాత సూర్యుడికి ఉదయాన్నే నమస్కరించడం మన ఆచారం. వేదం కూడా 'నమస్కార ప్రియో భాను: అంటుంది. అంటే సూర్యుడు నమస్కార ప్రియుడు. బాలభానుడి కిరణాలు నేరుగా శరీరానికి తాకేలా చేసే యోగ ప్రక్రియ మనసునీ, శరీరాన్నీ ఉత్తేజంగా ఉంచుతుంది. ఆది శంకరుల వారి ఆరు మతాల్లో(శైవం, వైష్ణవం, శాక్తేయం, గణాపత్యం, స్కాందం, సౌరం) సౌరం అంటే సూర్యోపాసనే. సూర్యారాధన ఆత్మశక్తిని రెట్టింపు చేస్తుంది. మనో బలాన్ని పెంచి వ్యాకులతను దూరం చేస్తుంది. **'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్'** అంటారందుకే. సూర్యారాధనతో జ్ఞానం, సద్గుణం, వర్చస్సు, బలం, ధనం, సంతానం, పాప నాశనం, ఆయుర్వృద్ధి, సకల రోగనివారణ, సర్వబాధా విముక్తి పొందవచ్చు. వేకువన బాలాదిత్యుడిగా, మధ్యాహ్నం మార్తాండునిగా, సంధ్యవేళ మణిదీపంలా మెరిసే సూర్యుడు మనిషి పాప పుణ్యాలకు ప్రత్యక్ష సాక్షి. ఆయన వల్లే మానవ జాతిలో పాపభీతి, పుణ్య ప్రీతి పరిఢవిల్లుతున్నాయి. ఈ నమ్మకం తోనే లోకమంతా సూర్యుడిని ఆరాధి స్తోంది. **'లోకరక్షామణి దైవచూడా మణి ఆత్మరక్షానమో పాపశిక్షా నమో'** అని కృతజ్ఞతాంజలి ఘటిస్తుంది.

www.telugupatrika.net



# నీవు తప్ప వేరెవరు?

**వేయి నామాల దేవుడిని వేనవేల పదాలతో అభిషేకించాడు అన్నమాచార్యుడు. ఆరు వందల సంవత్సరాల క్రితం అచ్చ తెనుగు కీర్తనలు నేటికీ నిత్యనూతనం. ఉదయాన్నే శ్రీ వేంకటేశ్వరుడికి పదార్చన అన్నమయ్య పదాలతోనే. అటువంటి అన్నమయ్య కీర్తనలు.. వాటికి నేటి తెలుగు అర్థాలు..**

www.telugupatrika.net

**అచ్చుతు డనియెడి నామము**
**గలిగినయట్టి నీవెకాక**
**కుచ్చి నీకు నేశరణని కొలిచితి**
**గురుతుగ గావగదే**
**అణురూపగు మశకములోపలనణగిన నీకంటే**
**గుణించి యెంచి చూచినను కొంచె**
**మింక నేది**
**ప్రణుతింపంగ బ్రహ్మాండకోట్లు**
**భరియించు నీకంటే**
**గణనకు నెక్కుడు నీవేకాక ఘన మిక నేది**
**దాకొని జగములు పుట్టించు**
**బ్రహ్మకు తండ్రివి నీవే**
**కైకొనిచదువుల దెలిసిచూడ రక్షకు**
**లిక మరి వేరీ**
**యేకోదశముగ వపత్రమున యీదేటి నీకంటే**
**దీకొని పలికిన కాలంబుల కొనదేవుడు**
**మరి వేడీ**
**శ్రీవేంకటమున వరము లొసగేటి**
**శ్రీపతి నీకంటే**
**తావున గన్నులజూడగ బ్రత్యక్ష దైవము**
**మరి వేడీ**
**వేవేలకు వైకుంఠవిభుడవై వెలసిన నీకంటే**
**భావించి చూచిన నంతరంగమున బరోక్షదైవము**
**మరి వేడీ**

శ్రీమన్నారాయణుడిని అత్యద్భుతంగా స్తుతించాడు ఈ కీర్తనలో అన్నమయ్య. 'కుచ్చి' అంటే



కుంచించుకుపోయి లేక బాగా వట్టిపోయి అని అర్థం. అచ్చుతువంటే 'చ్యుతి' లేక నాశనమెరుగని వాడు.

'ఓ ప్రభూ! అచ్యుతుడనే పేరు గల నీవు కాక రక్షించే వారెవరు ఉన్నారు? అణకువతో నిన్ను శరణని కొలిచితే చాలు. ఈ మాటే గుర్తుగా మమ్ము గావగదే!' అంటున్నాడు అన్నమయ్య భక్తిని ప్రకటించాలి అంటే శరణాగతిని మించిన ఉపాయం లేదు. ఈ కీర్తనకు వివరణ ఇవ్వడం అనుకున్నంత తేలిక కాదని పల్లవి చూడగానే అర్థమవుతుంది. అయితేనేమి? ఆదిలోనే ఆదిదేవునితో అంతయు నీవే హరి పుండరీక్ష అని అన్నమయ్య మొదటే దేవదేవుని స్తుతించాడు కాబట్టి ఇక, ఈ కీర్తనలోని భావార్థాన్ని అర్థం చేసుకోవడంలో మనకు భయం లేదు. పదండి.. వివరణలోకి వెళ్దాం.

భావ వివరణ:

ఓ దేవదేవా! అచ్చుతుడు (అచ్యుతుడు) అనే పేరు గల నీవు తప్పించి, మాకు మరొక దిక్కులేదు. నీకు నేను కుచ్చి (వినమ్రుడనై) నీవే శరణని కొలిచితిని. నన్ను గురుతుగ (నన్నే లక్ష్యముగా) కావగదే (రక్షింపు తండ్రీ).

అణు రూపంలో ఉన్న (అత్యల్ప పరిమాణం గల) మశకము (దోమ) లోపల కూడా అణగియున్న నీకంటే లెక్క కట్టడానికి, కొంచెమింకనేది (అల్ప ప్రాణియేది) ప్రణుతింపగా (కీర్తించగా) అనంత కోటి బ్రహ్మాండములను నీ ఉదరములో భరిస్తున్నావు. గణనకు నెక్కిన (ప్రసిద్ధుడైన) దెవరు? ఎవ్వరూ లేరయ్యా!.

దాకొని (అవ్యక్తుడవై) జగములనన్నింటినీ సృజించు పరమేష్టి అయిన బ్రహ్మదేవుడిని సృజించి నీవు ఆయనకు తండ్రిగారైనావు. ఆనాడు సోమకుడు అనే రాక్షసుడు ఆయన దగ్గర నుంచి చదువులను (వేదములను) కాజేస్తే నీవు గైకొని (పూనుకుని) వాడిని చంపి, వాటిని కాపాడినావు. నీకంటే రక్షకులెవరు?

ఉదకముగా (ఒక్క నీరు తప్ప ఇంకేమీ లేనట్టుగా) ఉన్నప్పుడు, వటపత్రశాయివై (ఒక్క మర్రియాకుపై పవళించిన శిశువు వలే యీదేటి (తేలిన) నీకంటే ఢీకొని పలికిన (ధైర్యంగా చెప్పాలంటే) కాలంబుల కొనదేలిన (యుగాంతాలలో కూడా ఉండే) దేవుడు మరివేడి (ఇంకలేదయ్యా).

శ్రీ వేంకటాద్రి మీద వెలసి వరములనొసగే శ్రీపతీ! న కంటే తావున గన్నుల జూడ (నెలకొని చూడాలంటే) ఇంకొక ప్రత్యక్ష దైవము లేనే లేదు. వేనవేలకు (వేలకొద్దీ శరణాగతుల కొరకు) వైకుంఠపతివై ఈ తిరుమలలో వెలసిన నీ కంటే అంతరంగమున (మానసాకాశమున) భావించి చూచిన (భావనలో నిలిపి సందర్శించిన) ఇంక మరియొక పరోక్ష దైవము (ఇంద్రియములకు గోచరింపని పరమాత్మ) మరి వేరెవ్వరు లేరు. (ఇంకా ఎవరున్నారు?).



అబద్ధం చెప్పడం శాపం లాంటిది, నిజాయితీ వరం లాంటిది.

CPA SM
America Counts on CPAs




## We will answer all of your Questions.. as they impact your Tax and Financial situations...!

Our primary goal is to assist our clients to realize their business and financial objectives, by providing the highest quality of Accounting, Tax and advisory services.

Reddy CPA the clients are assured that a dedicated experienced professional will manage their account. On behalf of our clients we are aggressive and diligent to find creative solutions to their accounting, tax and financial issues. We are deeply committed to superior client service, and believe in providing honest and considered advice to those who engage our services.

**Services**

- Tax Preparation and Planning
- Tax Advisory
- Business incorporation
- Payroll Service
- Business Accounting and Financial
- Statements
- Unlimited Consultations
- Books a Mess: No Problem!

Please contact us if you have any questions and we can assist you

reddy CPA

1255 Peachtree Pkwy,
Cumming, GA 30041, USA.

Email: info@reddycpa.com

O:770 599 5111,
F:770999 0695

www.reddycpa.com

www.telugupatrika.net

అమెరికా TELUGU PATRIKA

# అమెరికా తెలుగుపత్రిక

తెలుగువారి మానస పుత్రిక

38 YEARS

www.telugupatrika.net









చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా... అన్నారు మన పెద్దలు. మన 'తెలుగు'కు మనమే వెలుగుబాట కావాలి. మన సంస్కృతీ సంప్రదాయాలకు మనమే ప్రతీకగా నిలవాలి. మన 'భాష'ను మనమే కాపాడుకోవాలి. ఈ ప్రయత్నంలో తెలుగు జిలుగులను నేల నలుచెరగులా విరజిమ్మాలనే తలంపుతో అక్షర శ్రీకారం చుట్టుకొంది 'తెలుగు పత్రిక'. ఇది మన పత్రిక... మన అచ్చతెనుగు పత్రిక. ఈ అక్షర మహాయజ్ఞంలో విదేశాల్లో ఉన్న తెలుగువారంతా భాగస్వాములు కావాలి. అందుకే...

**మీ మీ రచనలు పంపండి... మీ అభిప్రాయాలు తెలపండి.**
**మీ బంధువులకు, మిత్రులకు స్వచ్ఛమైన తెలుగులో**
**ఈ పత్రిక ద్వారా శుభాకాంక్షలు అందజేయండి.**

మీ వ్యాపార ప్రకటనలకు తెలుగుపత్రికను వారధిగా ఎంచుకోండి. తెలుగు కీర్తికి ప్రతీకగా నిలిచే తెలుగు పత్రికను ఆశీర్వదించండి. అక్కున చేర్చుకోండి. ఆదరించండి.

**For more details please contact:**
vidyagraphicsusa@gmail.com,
www.telugupatrika.net

## Our Address:

**Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041,
USA

CONNECTING THE COMMUNITY

# BRIDGE

INTERNATIONAL ENGLISH MONTHLY

**Beloved Readers,**

**We are very excited to announce the launch of our English "Bridge Magazine" in the month of January 2022 all over the United States!**

**"Bridge Magazine" is established to bridge the gap between our Indian and American cultures.**

**From the upcoming month, Telugu Patrika and "Bridge magazine" will be published in alternate months.**

**Below is the schedule**

| Bridge Magazine | Telugu Patrika |
|---|---|
| 2022 January | 2022 February |
| 2022 March | 2022 April |
| 2022 May | 2022 June |
| 2022 July | 2022 August |
| 2022 September | 2022 October |
| 2022 November | 2022 December |

**For more details please contact:** vidyagraphicsusa@gmail.com

**Our Address:** **Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041, USA













www.telugupatrika.net

# శాండిల్యుడికి శారదా దర్శనం



సరస్వతి దేవికి ఇష్టమైన ప్రసాదాలు ఏవి? శ్రీ పంచమి నాడు ఆమెను ఎలా పూజించాలి?

చదువుల తల్లి సరస్వతి. విద్య, జ్ఞానాలకు ఆమె అధి దేవత. శ్రీ పంచమి పర్వం సరస్వతిదేవి పూజకు ఉద్ధిష్టమైనది. మాఘ శుద్ధ పంచమి నాడు చదువుల తల్లిని విద్యార్థులు విశేషంగా పూజిస్తారు. తమ పుస్తకాలను, కలాలను తల్లి వద్ద ఉంచి అనుగ్రహాన్ని కోరుతారు. సరస్వతి దర్శన మాత్రంతోనే మనసు అనంతమైన ప్రశాంతతను పొందుతుంది. సరస్వతి తెల్లని దవళ వస్త్రాలను ధరిస్తుంది. తెల్లని పూలతో అలంకరించిన వీణను ధరించి ఉంటుంది.

తెలుపు స్వచ్ఛతకు, పవిత్రతకు చిహ్నం. అలాంటి శ్వేతవర్ణంలోని అమ్మవారిని దర్శించడం వల్ల వెంటనే మసను ప్రశాంతమవుతుంది.

ఇక, ఆ దేవికి ఇష్టమైన నైవేద్యాలేమిటో చూద్దాం. పాలు, పెరుగు, వెన్న, తేనె, పాయసం.. ఇవి చదువుల తల్లికి ఇష్టమైన నైవేద్యాలు.

మన దేశంలో సరస్వతి క్షేత్రాల్లో ప్రముఖమైనది ఏది?

కశ్మీర్‌లోని శారదా మందిరం అత్యంత పురాతనమైనది. ప్రస్తుతం పాకిస్తాన్ అధీనంలో ఉన్న కశ్మీర్ భూభాగంలో ఉన్న ఈమందిరం చారిత్రకంగా చాలా ప్రాముఖ్యత కలది. కశ్మీర్ చరిత్రకారుడైన కల్హణుడు తన 'రాజ తరంగిణి'లో ఈ మందిరం గురించి విపులంగా రాశాడు. పూర్వం 'నమస్తే శారదా దేవి కాశ్మీర మండల వాసిని' అనే ప్రార్థన దేశమంతటా వాడుకలో ఉండేది. శాండిల్య మునికి శారదా దేవి కశ్మీర్‌లోని ఎగువ కిషన్‌గంజ్ లోయ ప్రాంతంలోనే ప్రత్యక్షమైందని అంటారు. దేశంలోని సకల పండితులకు ఇది పరమ పవిత్ర క్షేత్రం. ఆది శంకరాచార్యులు, రామానుజాచార్యులు వంటి గురువులు ఇక్కడికి వచ్చి దేవి దర్శనం చేసుకున్నారని అంటారు. ఈ మందిరం ఉన్న స్థలాన్ని కల్హణుడు 8వ శతాబ్దం నాటి తన కశ్మీర రాజ చరిత్రలో వర్ణించాడు. అంతకంటే ముందు కాలంలోని గ్రంథమైన 'శారదా మహత్యం'లో ఈ మందిరానికి వెళ్లే యాత్రికుల ప్రయాణ మార్గం గురించిన వర్ణన ఉంది. ఈ రెండు వర్ణనల ప్రకారం ఈ మందిరం ఎగువ కిషన్‌గంజ్ లోయ ప్రాంతంలో ఉండాలి. శాండిల్య మునికి శారదా దేవి ప్రత్యక్షమైందని చెప్పే స్థలంలోనే ఈ మందిరం నిర్మితమైంది. ప్రధానాలయం ఇరవై రెండు చదరపు అడుగుల ఆకారంలో ఉంటుంది. 10వ శతాబ్దంలో 'అల్ బెరూని' కూడా ఈ మందిరాన్ని వర్ణించాడు.

ఇంకా దేశంలోని శృంగేరి పీఠం జగద్గురువు ఆదిశంకరాచార్యుల వారిచే ప్రతిష్ఠించబడింది. ఇది కర్ణాటక రాష్ట్రంలో ఉంది.

తమిళనాడులోని కుకునూర్‌లో గల సరస్వతీ మందిరం కూడా చాలా చారిత్రక ప్రసిద్ధి కలది.

రాజస్తాన్‌లోని పిలానీలో బిర్లా కుటుంబీకులు నిర్మించిన శారదా మందిరం ఆధునికమైనది. దీనిని విద్యావిహార్ మందిర్‌గా పిలుస్తారు.

ఇక, మన తెలుగు రాష్ట్రాల్లోని తెలంగాణలో పూర్వ ఆదిలాబాద్ జిల్లా బాసరలో సరస్వతి క్షేత్రం చాలా ప్రసిద్ధమైనది. ఇక్కడ నిత్య అక్షర శ్రీకారాలు జరుగుతుంటాయి. చాళుక్యుల కాలంలో ఈ ఆలయం నిర్మితమైనదని అంటారు. సిద్దిపేట జిల్లా వర్గల్‌లోని విద్యాధరి సరస్వతి క్షేత్రం, సూర్యాపేట జిల్లా అడ్లూరులో గల సరస్వతి ఆలయం కూడా ప్రముఖమైనవే.

ఇక, క్రీస్తు పూర్వం కాలానికి చెందిన అనేక సరస్వతి విగ్రహాలు పాట్నా, కోల్‌కతాలో గల మ్యూజియంలలో ఉన్నాయి.

## ఆదిత్య హృదయం

ఫిబ్రవరి 7, మాఘ శుద్ధ సప్తమి

**రథ సప్తమి/సూర్య జయంతి**



### సూర్య నమస్కారాలు

యోగా అందరికీ అనువైన వ్యాయామ పద్ధతి. యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం, సూర్య నమస్కారాలు.. ఇవన్నీ యోగాలో ఒక భాగం. యోగా కంటే సూర్య నమస్కారాలు వంద రెట్లు శ్రేష్ఠమైనవి. కచ్చితంగా చెప్పాలంటే యోగా లేదా సూర్య నమస్కారాలు వ్యాయామ పద్ధతులు కావు. శరీరాన్ని ఏమాత్రం అలసట బారినపడ నివ్వకుండా చక్కని భంగిమలో లేదా ఆకృతిలో ఉంచడం సూర్య నమస్కారా ల ప్రత్యేకత. సూర్యుడు ఉదయం బ్రహ్మ స్వరూపంలో ప్రకృతిలో జీవాన్ని నింపి, మధ్యాహ్నం మహేశ్వరునిలా తన కిరణాల ద్వారా సృష్టి దైవిక వికారాలను రూపుమాపి, సాయంకాలం విష్ణు రూపంగా భాసిల్లే తన కిరణాల వెలుగును మనోరంజకంగా ప్రసరింప చేస్తూ ఆనందాన్ని కలిగిస్తాడు. సూర్య నమస్కారాల్లో పన్నెండు (12) రకాల ఆసనాలు ఉన్నాయి. ఈ పన్నెండు ఆసనాలను చేస్తే ఒక వృత్తం పూర్తయినట్టు లెక్క. వీటిలో ఒకటి నుంచి ఐదు వరకు, ఎనిమిది నుంచి 12 వరకు గల ఆసనాలు ఒకే విధంగా ఉంటాయి. కుడి, ఎడమల తేడా మాత్రమే ఉంటుంది. అయితే ప్రతి ఆసనానికి ఒక ప్రయోజనం ఉంటుంది.

www.telugupatrika.net



గర్వం మనిషిని ఓటమి వైపు నడిపిస్తుంది.



# బాబా నీ రూపం అద్భుతం





అందరి అంతరాల్లో సర్వాంతర్యామిగా కొలువై ఉండే
బాబా లేనిచోట ఈ లోకంలో ఎక్కడుంది?
సరిగ్గా మధ్యాహ్న వేళకు షిర్డీ వీధుల్లో
ఇంటింటికి ఏదో రూపంలో భిక్షకు వెళ్తారు...
ఉదయం, సాయంత్రం వేళల్లో సేవకుడి రూపంలో
లెండీ వనంలోని మొక్కలకు నీళ్లు పోస్తారు.
ఎవరైనా భక్తుడు బాధతో అర్థిస్తే ఆర్తిగా అక్కున చేర్చుకుని స్వాంతన కలిగిస్తారు.
ఎవరైనా సహాయం కోరితే పరుగున వెళ్ళి చేయూతనిస్తారు.
అలసిసొలసిన భక్తులకు ఆపన్నహస్తం అందించి సేద దీరుస్తారు.
ఒకటా, రెండా.. ఒకే సమయంలో వేనవేల రూపాల్లో
భక్తజన బాంధవుడై పిలిస్తే పలుకుతారు.
భక్తులంతా ఆయన బంధుగణమే.. జగమంతా ఆయన స్వస్వర్శ్నలీల..
పరేశ్వర స్వరూపమై అవతరించి ఈ నేలను పావనమొనర్చిన
బాబా గురించి చెప్పడానికి అక్షరాలేం సరిపోతాయి?
ఆయన అవతార ప్రాశస్త్యాన్ని దర్శించడానికి వేయి కనులైనా చాలవు కదా!
అయినా.. ఒక చిన్న ప్రయత్నం చేసింది 'సాయివిద్య ఫౌండేషన్'.
శ్రీసాయి సచ్చరిత్రలోని అద్భుత ఘట్టాలకు అద్దం పట్టే
బాబా చిత్రాలను ఏర్చికూర్చి అద్భుతమైన ఆల్బమ్‌ను రూపొందించింది.
వీటిని చూడటంతోనే సచ్చరిత్రలోని సన్నివేశాలు కళ్లకు కడతాయి.
బాబా చిన్ముద్ర రూపం చిరకాలం మదిలో పదిలంగా ఉండిపోతుంది.
అంతర్జాతీయ నాణ్యత ముద్ర ప్రమాణాలతో బాబా ఆశీర్వాదంతో రూపుదిద్దుకున్న
ఈ ఆల్బమ్‌ను సొంతం చేసుకోవడం అంటే.. బాబాను మీ వాడిని చేసుకోవడమే



It's a Life Time Opportunity

Cost of the Album Now only **61 Dollars** +Postage Charges

## SHIRDI SAI LIFE SIZED ALBUM




వెంటనే మీ కాపీని బుక్ చేసుకోండి

TELUGU PATRIKA
Vidya Graphics Pvt. Ltd.
Plot No.49, LIG Dharmareddy Nagar, Phase-I
Kukatpally, Hyderabad - 500 085. INDIA.
Ph: 040 - 23445566, 23052633

VIDYA GRAPHICS. INC
2105 Matthews View,
Cumming GA 30041, USA
Ph: +1 678 640 7682
www.saividyafoundation.org

www.telugupatrika.net



It's a Life Time Opportunity

Cost of the Album Now only **61 Dollars** +Postage Charges

# నమో నారాయణాయః





ఈ కలియుగంలో భక్తులపాలిట కొంగు బంగారమై
వారు కోరిందే తడువుగా వారి కోర్కెలు తీర్చే
కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి
'వేం' అనగా సమస్త పాపాలను,
'కట' దహించునది అని అర్థం.
స్వామివారి నామం ఒక్కసారి స్మరిస్తే చాలు చేసిన పాపాలన్నీ
పటాపంచలవుతాయి.
ఆయన్ని కనులారా దర్శించుకున్న చాలు ముక్తి మార్గం లభిస్తుంది.
సాలగ్రామ శిలామూర్తిగా స్వయం వ్యక్తుడై సాక్షాత్కరించి,
దివ్య మంగళ విగ్రహ సౌందర్యంతో భక్తులకు దర్శనమిస్తూ
అఖిలాండకోటి బ్రహ్మాండాలను చల్లగా కాపాడే స్వామి
తిరుమల పుణ్యక్షేత్రంలో కొలువుదీరిన వెంకటేశ్వరుడు.
అంతర్జాతీయ నాణ్యత ముద్రణ ప్రమాణాలతో
వేంకటేశ్వరుని ఆశీర్వాదంతో రూపుదిద్దుకున్న ఈ అల్బమ్‌ను
సొంతం చేసుకోవడం అంటే.. వేంకటేశ్వరుని మీ వాడిని చేసుకోవడమే.

## BALAJI LIFE SIZED ALBUM

LIMITED EDITION




TELUGU PATRIKA
Vidya Graphics Pvt. Ltd.
Plot No.49, LIG Dharmareddy Nagar, Phase-I
Kukatpally, Hyderabad - 500 085. INDIA.
Ph: 040 - 23445566, 23052633

VIDYA GRAPHICS. INC
2105 Matthews View,
Cumming GA 30041, USA
Ph: +1 678 640 7682
www.saividyafoundation.org

వెంటనే మీ కాపీని బుక్ చేసుకోండి

**ఆరోగ్యానికి, ఆనందానికి సూర్యోపాసన ముఖ్యం. మనకు పన్నెండు మంది సూర్యులు ఉన్నారు. వీరినే ద్వాదశాదిత్యులని అంటారు. ఈ పన్నెండు మంది సూర్యులను స్తుతించే మంత్రరాజమే 'ద్వాదశార్యుల సూర్య స్తుతి'. ఈ మంత్రార్థాలేమిటో తెలుసుకుందాం..**



**యేనవినాంధం తమసం**
**జగదేతత్ యత్రసతి**
**చరాచరం విశ్వం**
**ధృతబోధం తం నళినీ భర్తారం**
**హర్తారమా పదామీశే**

ఏ దేవుని దర్శనం లేకపోతే జగమంతా కటిక చీకటిమయం, ఏ సూర్యుని వెలుగుచే తెలివిగలదీ అవుతుందో ఏ భాస్కరుడు ఆపదలు రూపుమాపుతాడో ఆ పద్మబాంధవుడిని ప్రార్థిస్తాను.

# దివ్య వైద్యుడవు నీవే..సూర్యదేవా!

**ఉద్యన్నద్య వివస్వాన్ ఆరోహన్నుత్తరాం దివందేవ**
**హృద్రోగం మమ సూర్యోహరిమాణం చాశు నాశయతు**

ఇప్పుడే ఉదయించి ఉత్తర దిక్కుగా పయనిస్తున్న సూర్యదేవుడు నా హృదయసంబంధ రోగాలను, కంటిజబ్బులను త్వరగా పోగొట్టు గాక!

**నిమిషార్థే నైకేత త్వేచత తేద్వేసహస్రేద్వే**
**క్షమమాణ యోజనానాం నమోస్తుతే నళిననాథాయ**

అర నిమిషంలో ఆకాశంపై రెండు వేల రెండు వందల రెండు యోజనాలు పయనించే **పద్మబాంధవా! నీకు నమో వాచకం!**

**కర్మ జ్ఞాన ఖదశకం మనశ్చజీవ ఇతి విశ్వసర్గాయ**
**ద్వాదశధాయో విచరతి సద్వాదశమూర్తి రస్తు మోదాయ**

కర్మేంద్రియాలు ఐదు. జ్ఞానేంద్రియాలు ఐదు. మనసు, జీవుడు కూడా తానే అయి సకల సృష్టినీ కల్పించే ఆ ద్వాదశ మూర్తి నాకు ఆనందాన్ని, తృప్తిని కలిగించు గాక!

**త్వం యజురుక్ సామత్వం త్వమాగమస్త్వం వషట్కార**
**త్వం విశ్వం త్వం హంస త్వం భానో! పరమహంసశ్చ**

సూర్యదేవా! మూడు వేదాలు, వషట్కారము, ప్రపంచము, హంస, పరమహంస.. అన్నియు నీవే!

**శివరూపాత్ జ్ఞానమహంత్వత్తో ముక్తిం జనార్ధనాకారాత్**
**శిఖిరూపాదైశ్వర్యం భవతశ్చారోగ్యమిచ్ఛామి**

శివరూపుడవైన నీవల్ల ఆత్మజ్ఞానమును, విష్ణురూపుడైన నీవల్ల మోక్షమును, అగ్నిరూపుడవైన నీవల్ల ఐశ్వర్యమును, నీవల్ల ఆరోగ్యమును కోరుచున్నాము. అనుగ్రహించు.

**త్వచిదోషా దృశిదోషా హృదిదోషా యే ఖిలేంద్రి యజదోషాతాన్ పూషా హతదోష కించిద్రోషాగ్ని నాదహదు**

చర్మదోషాలను, కంటి దోషాలను, హృదయ దోషాలను, ఇంద్రియాల దోషాలను సూర్యదేవుడు ఒక విధమైన కోపరూపమైన అగ్నితో దహించువేయు గాక!

**తిమిరమివ నేత్ర తిమిరం పటలమివా శేష రోగపటలంనహ**
**కాచమివాధినికోశం కాలపితారోగ శూన్యతాం కురుతాత్**

చీకటిని పోగొట్టినట్టు కంటిరోగాలను (రేచీకటి జబ్బును) రోగ పటలమును, గాజును పగులగొట్టినట్టు రోగాల మూలమును కాలకర్త అయిన సూర్యభగవానుడు పోగొట్టుగాక!

**యశ్చచ సహస్రాంశోరభిషులేశో హిమాంశు బింబగత**
**భాసయతి నక్తమఖిలం కీలయతు విపద్గణానరుణ**

వేయి కిరణాలు గల ఆ సూర్యుని ఒక కిరణ భాగము చంద్రబింబము నందుండి రాత్రి వేళ చీకటినంతనూ మటుమాయం చేసి వెలుగు కలిగిస్తుంది. అలాంటి సూర్యుడు నా ఆపదలను బాపుగాక!

**వాతాశ్మరీ గదార్శ త్వగ్దోష మహోదర (ప్రమేహాంశ్చ)**
**గ్రహణీభగందరాఖ్య మహారుజోపిత్వమేవహంసి**

**వాత రోగం, చర్మరోగం, మహోదరం,** అతిమేహం, గ్రహణి, భగంధరం అనే మహా రోగాలను సూర్యదేవా! నీవే పోగొట్టగల దివ్యవైద్యుడవు.

**ధర్మార్థ కామ మోక్ష ప్రతిరోధని ఉగ్రతాపమేగకరాన్**
**బందీకృతేంద్రియ గణాన్ గదాన్ విఖండ యతుచండాంశు**

ధర్మార్థ కామ మోక్షములను సాధించే కర్మలను చెయ్యనియ్యక మిక్కిలి తాపం కలిగించి, ఇంద్రియాలను బంధించే రోగాలను చండకరుడైన సూర్యుడు చెండాడు గాక! మా ఎడల కరుణ జూపించుగాక!

**త్వం మాతాత్వం శరణత్వం దాతాత్వం ధన త్వమాచార్య**
**త్వం త్రాతా త్వం హర్తావిపదాం అర్క ప్రసీద మమ**

సూర్యదేవా! నీవే నా తల్లివి. నీవే దిక్కు. నాకు కావాల్సింది ఇచ్చే దాతవు నీవే. నీవే ధనం, మంచిచెడ్డలను బోధించు గురువు నీవే. రక్షకుడవు. ఆపదలను పోగొట్టేవాడవు నీవే. నన్ను అనుగ్రహించు.

www.telugupatrika.net


వేయి మార్గాలున్నా వాటిని ఉపయోగించుకోవడం చేతగాకపోతే అవన్నీ వ్యర్థమే.

# వేదనారాయణుడి సన్నిధిలో

# సూర్యపూజోత్సవం



మన దేశంలో సూర్య దేవాలయాలకు కొదవ లేదు. అవన్నీ వేటికవే ప్రత్యేకత గలవి. అయితే వీటిలో సంవత్సరానికి ఒకసారి సూర్య కిరణాలు తాకే దేవాలయాలు కొన్నే ఉన్నాయి. అవి-

- నాగలాపురం వేదనారాయణ స్వామి ఆలయం
- కొల్లాపూర్ లక్ష్మీ దేవస్థానం
- బెంగళూర్ గవిగంగాధర్ దేవస్థానం
- అరసవెల్లి సూర్యనారాయణ ఆలయం
- మొగిలీశ్వర్ ఆలయం
- కోదండరామ దేవాలయం, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్
- సూర్యనారాయణ దేవాలయం, గద్వాల జోగుళాంబ జిల్లా, తెలంగాణ

ఇంకా కోణార్క్ దేవాలయం తదితర ప్రసిద్ధ ఆలయాలు ఎంతో ప్రత్యేకత కలిగినవి. ఇప్పుడు మన ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో గల వేదనారాయణ స్వామి ఆలయం గురించి తెలుసుకుందాం.

ఈ ఆలయాన్ని పల్లవుల కాలంలో నిర్మించారు. పురాణాల ప్రకారం త్రిమూర్తుల్లో ఒకరైన విష్ణువు లోకపాలకుడు. దుష్ట శిక్షణార్థం ఆయన ఎన్నో అవతారాలు దాల్చాడు. వాటిలో మొదటిది వేదాలకు పునర్జన్మను ప్రసాదించిన మత్స్యావతారం. ఆ స్వామి మత్స్యరూపంలోనే స్వయంభూగా వెలసిన క్షేత్రమే నాగలాపురంలోని వేదనారాయణ స్వామి ఆలయం. ఇక్కడ స్వామి భూదేవి, శ్రీదేవి సమేతుడై పూలజందుకుంటున్నాడు.

మనిషి పుట్టుక నుంచి మరణం వరకు ధర్మబద్ధంగా ఎలా జీవించాలో నిర్దేశించింది వేదం. అలాంటి వేదాలను సంరక్షించడానికి విష్ణుమూర్తి ఎత్తిన అవతారమే మత్స్యావతారం. సోమకాసురుడనే రాక్షసుడు బ్రహ్మ వద్ద ఉన్న వేదాలను అపహరించి సముద్రంలో దాస్తాడు. ఆనక తాను సముద్ర గర్భంలోకి వెళ్లి దాక్కుంటాడు. వేదాలు లేకుండా జీవసృష్టి చేయడం కష్టమని భావించిన బ్రహ్మ.. మిగిలిన దేవతలతో కలిసి వైకుంఠానికి చేరుకుంటాడు. ఈ విపత్తు నుంచి కాపాడాలని విష్ణువును



వేడుకుంటాడు. అప్పుడు విష్ణువు మత్స్య రూపాన్ని ధరించి సముద్రంలో దాక్కుని ఉన్న సోమకాసురుడితో భీకర యుద్ధం చేస్తాడు. కొన్ని సంవత్సరాల పాటు ఈ యుద్ధం కొనసాగుతుంది. చివరికి సోమకాసురుడిని సంహరించిన విష్ణుమూర్తి వేదాలను తెచ్చి బ్రహ్మకు తిరిగి అప్పగిస్తాడు.

మరోపక్క వేదాలను వెతుకుతూ సముద్ర గర్భంలోకి వెళ్లిన విష్ణువు ఎంతకీ రాకపోవడంతో తల్లడిల్లిన అమ్మవారు భూలోకానికి బయల్దేరుతుంది. భూమ్మీద విష్ణువు శిలారూపుడై ఉన్నాడని తెలుసుకుని, తానూ స్వామికి అభిముఖంగా శిలారూపంలో నిలిచిపోయింది. ఆనాటి సంఘటనకు సాక్ష్యంగా నేటికీ ఆలయంలో స్వామి వారు పడమరకు అభిముఖంగా దర్శనమిస్తే, వేదవల్లి అమ్మవారు తూర్పునకు అభిముఖంగా ఉంటారు. నారాయణుడు వేదాలను తిరిగి ఇచ్చిన స్థలం కావడంతో ఈ ప్రాంతం వేదపురి, వేదారణ్య క్షేత్రం, హరికంఠాపురంగా ప్రసిద్ధి చెందింది.

ఆలయంలో సూర్యపూజోత్సవం

విష్ణువు మత్స్యావతారంలో సముద్రంలో సంవత్సరాల తరబడి యుద్ధం చేసి వచ్చినందున స్వామి దివ్య శరీరానికి వెచ్చదనం కలిగించేందుకు సూర్య భగవానుడు తన కిరణాలను స్వామి వారి మీద ప్రసరింపచేస్తుండాటని అంటారు. ఈ ప్రక్రియనే సూర్యపూజోత్సవం అంటారు. ఉత్సవంలోప్రధాన రాజగోపురం నుంచి 630 అడుగుల దూరంలో ఉన్న మూలవిరాట్‌పై సూర్య కిరణాలు నేరుగా ప్రసరిస్తాయి. మొదటి రోజు స్వామి వారి పాదాలపై, రెండో రోజు నాభిపై, మూడో రోజు స్వామి శిరసుపై సూర్య కిరణాలు ప్రసరించి స్వామి దివ్యరూపాన్ని మరింత తేజోవంతం చేస్తాయి. 15వ శతాబ్దంలో చోళరాజు ఈ ఆలయ ప్రాంగణంలోనే వేదనారాయణస్వామితో పాటు దక్షిణామూర్తి విగ్రహాన్ని కూడా ప్రతిష్ఠించాడు. చోళరాజుల అనంతరం శ్రీకృష్ణదేవరాయలు ఈ ఆలయాన్ని అభివృద్ధి చేశారని అంటారు. ఈ మేరకు ఆలయ ఉత్తర గోపురంపై గల శాసనం తెలియ చెబుతోంది. ఈ ఆలయ అభివృద్ధితో పాటు తన తల్లి నాగమాంబ పేరిట ఈ ఊరికి నాగాంబాపురంగా నామకరణం చేశాడు. క్రమేణా ఇదే నాగలాపురం అయింది. ఇక్కడ ఏటా మార్చి 23, 24, 25 తేదీల్లో సూర్య పూజోత్సవం మిక్కిలి వైభవంగా జరుగుతుంది.

ఈ ఆలయం తిరుపతికి 68 కిలోమీటర్లు, చెన్నైకి 73 కిలోమీటర్ల దూరంలో ఉంది. రైలు, రోడ్డు, వాయు మార్గాల్లో చేరవచ్చు.

www.telugupatrika.net



# ఆరోగ్యానికి 'చిక్కుడు'

**రథ సప్తమి (ఫిబ్రవరి 7) సందర్భంగా సూర్యుడికి నివేదించే నైవేద్యాలను చిక్కుడు ఆకుల్లో ఉంచడం ఆచారం. దానివల్ల ఆ ఆకుల్లో ఉండే నూగు ఆహార పదార్థాల్లోకి చేరి మరింత పుష్టికరం, రుచికరం అవుతుందని అంటారు. సూర్యుడికి నివేదించే ద్రవ్యాలలో ఒకటిగా మారిన చిక్కుడులో ఏయే ఔషధ గుణాలు ఉన్నాయి? చిక్కుడుతో ఆరోగ్యానికి కలిగే మేలు వంటి విషయాలు తెలుసుకుందాం.**

◈ చిక్కుడు కాయల్లోని విటమిన్ బి1 మెదడు పనితీరులో అత్యంత కీలకంగా పని చేస్తుంది. ఇది గుండె ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుంది.

◈ చిక్కుడు కాయల్లోని పొటాషియం కండరాల వృద్ధికి, పనితీరుకు దోహదపడుతుంది.

◈ చిక్కుడు కాయలను ఆహారంలో భాగం చేసుకోవడం అవసరం. ఇవి జీర్ణ సమస్యలు, డయేరియా వంటి అనారోగ్య సమస్యలను దరిచేరనివ్వవు.

◈ మధుమేహం, అధిక బరువుతో బాధపడే వారికి చిక్కుడు కాయల్ని మించిన ఔషధం లేదని అంటారు.

◈ చిక్కుడు కాయల్ని తినడం వల్ల ఆకలి బాగా తగ్గుతుంది. అంటే బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఆహారం

◈ మందులు మాకులతో పని లేకుండా సులువుగా ఆకలి తగ్గించుకోవచ్చు. తద్వారా బరువు సమస్య నుంచి బయట పడవచ్చు

◈ చిక్కుళ్లలో ఉండే కాపర్ మెదడు ఆరోగ్యానికి అవసరమైన డోపమైన్, గాలాక్టోజ్ వంటి రసాయనాల విడుదలకు తోడ్పడుతుంది. అలాగే, శరీరంలోని కొన్ని రకాల యాంటీ యాక్సిడెంట్ల ఉత్పత్తికి కారణం అవుతుంది.

◈ వృద్ధాప్యంతో వచ్చే అనేక సమస్యలను, వ్యాధులను చిక్కుడు కాయలు తగ్గిస్తాయని అనేక పరిశోధనల్లో తేలింది.

◈ సెలీనియం, మాంగనీస్ వంటి ఖనిజాలు చిక్కుడులో పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఊపిరితిత్తుల్లో తలెత్తే సమస్యలను నిరోధించడంలో విశేషంగా పని చేస్తాయని గుర్తించారు.

◈ దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యలతో బాధపడే వారికి చిక్కుడుకాయలు మంచి ఔషధంగా పనిచేస్తుంది.



✓ నిద్రలేమితో బాధపడే వారికి చిక్కుడుకాయల్లో లభించే మాంగనీస్ ఆ సమస్యను తగ్గిస్తుంది.

◈ చిక్కుడు కాయల్లోని అమైనో ఆమ్లాలు హార్మోన్ల సమతౌల్యానికి ఎంతగానో దోహదపడతాయి. ముఖ్యంగా మానసిక ఆందోళనను తగ్గిస్తాయి.

## ఆదిత్య హృదయం

ఫిబ్రవరి 7, మాఘ శుద్ధ సప్తమి

**రథ సప్తమి/సూర్య జయంతి**



### ఔషధాల 'జిల్లేడు'

జిల్లేడు ఆకుల్ని రథ సప్తమి నాడు నెత్తి మీద పెట్టుకుని స్నానం చేస్తారు. ఇలా ఎందుకంటే..

◈ రథ సప్తమి సూర్యుని ఉత్తరగతిని సూచించే పండుగ. ఈ పండుగ సందర్భంలో జిల్లేడులను తలపై ఉంచుకుని స్నానం చేస్తూ వాటిని జారవిడవడం కామ క్రోధాది గుణాల విసర్జనకు సూచన అని అనుకోవచ్చు.

◈ జిల్లేడు మంచి వీర్యవంతమైన మూలిక. ఈ ఆకులు పైన నునుపుగా, కింద నూగుగా ఉంటాయి. ఇది సంవత్సరంలోని అన్ని రోజుల్లో పుష్పిస్తుంది.

◈ జిల్లేడు ఆకులు తుంచినా, కొమ్మలు విరిచినా తెల్లని పాలు కారతాయి. ఆ పాలల్లో ఉప్పు కలిపి పట్టిస్తే పంటిపోటు ఇట్టే పోతుంది. జిల్లేడు చిగుళ్ల రసం చెవిలో వేస్తే చెవిపోటు తగ్గుతుంది. జిల్లేడు ఆకులు వెచ్చబెట్టి ఆముదం రాసి పొట్ట పైన వేస్తే కడుపునొప్పి, కడుపు ఉబ్బరం తగ్గుతాయి.

◈ ఎరుపు, నీలి వర్ణాలు కలిసిన జిల్లేడు పువ్వుల కంటే తెల్ల జిల్లేడు పూలు శ్రేష్ఠమైనవి.

◈ పక్షవాతం, కుష్ఠు, మూర్ఛ, విష జంతువుల కాట్లు మున్నగు దుష్ట సాధ్యాలైన రోగాలలో కూడా జిల్లేడు బాగా పని చేస్తుంది.

◈ జిల్లేడు బొగ్గు తీక్షణమైనది. దీనికి సంస్కృతంలో సూర్యాహ్వయ, అర్క, రవి అనే పేర్లున్నాయి. ఈ నామాలు దీనికి సూర్యునితో గల సంబంధాన్ని తెలియచేస్తున్నాయి.

www.telugupatrika.net



కదలని బొమ్మకి కవితలు చెప్పినా ... మారని మానిషికి నీతులు చెప్పినా ఒక్కటే.

# WELCOME TO INTERNATIONAL STUDENTS

## I-20 Issue (F-1 Student)

**International Students Accepted**

SEVIS Certified (F-1 Student)
Georgia State Education Commission Approved

www.atlantauniv.org
Phone (678) 731-7141
Text (678) 477-5275

***Degree Program***

***Bachelor of Business Administration***
***Master of Acupuncture and Oriental Medicine***
***Certificate in Massage Therapy***





**Atlanta University of Health Science**

**302 Satellite Blvd, NE, Suite 109, Suwanee, GA 30024**

**(678) 731-7141, (678) 477-5275 admission@atlantauniv.org**


www.telugupatrika.net



# పొగడ్త మంచుకొండ

అనగనగా ఒకరోజు లోకంలో కాకులన్నీ తెల్లగా అయిపోయాయట. 'తెల్లకాకులేమిటి?' అని జనులంతా ఆశ్చర్యపడేలోపు గేదెలన్నీ తెల్లగా మారిపోయాయి. కర్రావులు, నల్లావులు, మచ్చల ఆవులూ తెల్లబడిపోయాయి.

పుట్టల నుంచి తెల్లని పాములు బయటకు వచ్చి పిల్లలతో ఆడుకోసాగాయి. ఏమవుతుందో తెలియక ప్రజలంతా ఊరి రచ్చబండల మీదకు చేరి తోచిన కారణాలు చెప్పుకుంటున్నారు. బావుల వద్ద నీళ్లు చేదుకుంటున్న ఆడంగులు, బిత్తరపోతూ రంగు మారిన నీళ్లను చేతిలోకి తీసుకుని చూశారు. తీరా అవి పాలు. కమ్మటి, చిక్కటి పాలు. ఇక వంటిళ్లలోని ఉప్పుగల్లు ఘుమఘుమలాడుతూ కర్పూరంగా మారిపోయింది. ఉమ్మెత్త పువ్వులు దివ్య పరిమళాలు వెదజల్లడం మొదలు పెట్టాయి. ఒకటా రెండా.. అనేక వింతలు.. ఎవరిని కదిపినా తాము ఫలానాది తెల్లగా మారిపోవడం చూశామని అనడమే. అందరి ముఖాల్లోనూ ఆశ్చర్యమే.



అంతలో మేతకు వెళ్లిన మందలను తీసుకొచ్చే కాపరులకు అన్ని ఆవులు తెల్లగా మారిపోవడంతో ఎవరిది ఏ ఆవో గుర్తుపట్టలేకపోయామని చెప్పారు. దాంతో పాటు గడబిడలాడుతూ మరో కబురు కూడా తెచ్చారు వారు.. అదేమిటంటే.. 'అయ్యలూ! ఎవరి పశువు ఏదో తెల్సుకోలేకపోవడం ఒక సమస్య అయితే, రేపటికి ఆవులు మేయడానికి గడ్డి లేదయ్యా! బీళ్లన్నీ ఖాళీ అయిపోయాయి. గడ్డిపోచన్నదిలేకుండా ఎవరో పీక్కుపోయారయ్యా' అంటూ యజమానుల ముందు బోరుమన్నారు.

అలా గడ్డి పీక్కుని పోయింది ఎవరని ఆరా తీస్తే, రాజులు, భూమండలంలో ఉన్న బుల్లి రాజులు, చిన్న రాజులు, చిటికె రాజులు, పొటికె రాజులు మొదలు మహారాజుల వరకు అందరూ గడ్డి బీళ్లపై పడి గడ్డి పీక్కుపోయారట.

భూలోకంలో జరుగుతున్న ఈ వింతనంతా చూస్తున్న దేవలోక వాసులు వెళ్లి విష్ణువుకు మొరపెట్టుకున్నారట. చూడబోతే ఆయన పడుకున్న ఆదిశేషువు, ఆయన పెరటిలోని కలువ పూలు కూడా తెల్లగా మారిపోయాయిట. చూడబోతే మీరు కూడా తెల్లగా అయిపోయేలా ఉన్నారని లక్ష్మీదేవి తెల్లబోయిందట. తలపంకించిన విష్ణువుకు మొత్తం కథ అర్థమైంది. 'స్వామీ! మీరు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దకపోతే మేమంతా తెల్ల నారాయణుడిని చూడాల్సి ఉంటుంది' అని నారదుడు హాస్యమాడాడు. 'ఇంకేం? ఈ సమస్యను చక్కదిద్దగలవాడిని నువ్వే నారదా!' అంటూ విష్ణువు చురకలేస్తూ నారదుడిని భోజరాజు వద్దకు పంపాడు.

నారదుడు భోజరాజు వద్దకు వెళ్లేసరికి, భూలోకంలోని రాజులంతా ఆయన సామంతులు కావడానికి బారులుదీరి నిలుచున్నారు. అలా ఎక్కడెక్కడి నుంచో తరలి వస్తున్నారు. ఏం జరుగుతుందో అంతుచిక్కని నారదుడు భోజరాజును సమీపించాడు.

'మహానుభావా! ఏమిటీ వైపరీత్యం? సరైన సమయానికి వచ్చారు' అన్నాడు భోజుడు.

'ఇదంతా నీ గొప్పదనమే మహారాజా! ఈ విచిత్రాలకు నువ్వే కారణం. నీ కీర్తి కాంత ప్రభావమే ఇదంతా! నీ కీర్తి దేవతలు సైతం ఆశ్చర్యపోయేంతగా పాకింది. ఫలితంగా భూలోకంలోని అన్నీ నీ కీర్తి ప్రభావంతో తెల్లబోతున్నాయి' అన్నాడు నారదుడు.

'అవునా' అని ఆశ్చర్యపోతూ భోజరాజు తన చేతిని గర్వంగా మీసంపై వేసి తిప్పాడు.

**అంతే మరుక్షణం లోకమంతా యథాతథమైపోయింది. దిక్కుల్ని జయించిన మహారాజైనా పొగడ్తకి లొంగితే అంతే కదా!.**

## ఆదిత్య హృదయం

ఫిబ్రవరి 7, మాఘ శుద్ధ సప్తమి

**రథ సప్తమి/సూర్య జయంతి**



## మాఘాది పంచకం

మాఘ, ఫాల్గుణ మాసాలు కలిపి శిశిర రుతువు. ఈ కాలంలో వీచే శీతల గాలి ప్రభావంతో దేహం ఇక్కలాక్కు పోతుంది. అంటే శరీరంలో ఉండే ఊబ తగ్గిపోతుంది. సంవత్సరంలోని పదో మాసమూ, హేమంత రుతువులోని రెండో మాసమూ అయిన పుష్య మాసం తెలుగు వారికి శూన్య మాసం. ఏడాదిలోని నాలుగో మాసమూ, గ్రీష్మ రుతువులోని రెండో మాసమూ అయిన ఆషాఢ మాసం కూడా తెలుగు వారికి శూన్య మాసం. శూన్య మాసాలు శుభ శోభనాలకు పనికిరావు. ఒక సంవత్సరం చివరి పాదంలో వచ్చే పుష్య మాసానికి మరు సంవత్సరం రెండో పాదం ఆదిలో వచ్చే ఆషాఢ మాసానికి మధ్య ఐదు మాసాలు. అందుకే ఆ ఐదు మాసాలకు మాఘాది పంచకం అని పేరు. కార్యకరామత్తులకు అనుకూల మాసం మాఘం. మాఘ మాసంలో వాన బాధ అంతగా ఉండదు. చలి తీవ్రత కూడా తగ్గుతుంది. వస్త్ర సమస్య, గృహ సమస్య ఇబ్బందిని కలిగించవు. మాఘ మాసంలో ధాన్యలక్ష్మి ఆరు బయల విరివిగా మసులుతుందని అంటారు. శాకలక్ష్మి విషయంలో సమృద్ధి సంతృప్తికరం. అటువంటి అనుకూలమైన మాస పంచకానికి తొలి మాసం మాఘం.

www.telugupatrika.net



"ఎదుటి వారిని చూసి ప్రేమగా నవ్వగలిగితే అదే వారికి నువ్విచ్చే అందమైన బహుమతి"

# కచ మహర్షి

అంగీరక మహర్షికి శ్రద్ధ అనే భార్య వలన కలిగిన వాడు బృహస్పతి. బృహస్పతికి పుట్టుకతోనే లోకాతీతమైన బుద్ధి ఉండేది. ఆయన శాస్త్రవేది. దేవగురువు. ఇంద్రుడికి కూడా ధర్మాలు బోధించాడు. మాంధాతకు గోపూజ గురించి చెప్పాడు. మనువుకి జ్ఞానబోధ చేశాడు. భరద్వాజుడి పుట్టుకకు కారణమయ్యాడు.

బృహస్పతి భార్య తార. ఆమె ద్వారా కచుడనే కుమారుడు కలిగాడు. కచుడు పెరిగి పెద్దవాడయ్యాడు.

ఆ సమయంలో శుక్రాచార్యుడు మృత సంజీవనీ విద్యను నేర్చుకుని రాక్షసుల్ని బతికిస్తున్నాడు. వృషపర్వుడనే రాక్షస రాజు శుక్రాచార్యుడిని తన వద్దనే ఉంచుకున్నాడు.



ఇద్దరూ కలిసి రాక్షసులకు చావు లేకుండా చేస్తున్నారు. దేవతలు ఏం చేయాలా? అని ఆలోచనలో పడ్డారు. ఎలాగైనా మృత సంజీవని విద్యను శుక్రుడి నుంచి పొందడానికి కచుడిని అతడి వద్దకు పంపాలని నిర్ణయించారు.

కచుడు దైవకార్యం కాబట్టి ఆ పనికి అంగీకరించాడు. నేరుగా శుక్రాచార్యుడి వద్దకు వెళ్ళి, 'నేను బృహస్పతి కొడుకును. మీ వద్ద విద్య నేర్చుకోవాలని వచ్చాను' అన్నాడు. దేవతల మనిషైనా, చిన్నవాడు, సుకుమారుడు, ఏకంగా బృహస్పతి కొడుకు కావడంతో శుక్రాచార్యుడు కచుడిని శిష్యుడిగా అంగీకరించాడు. గురుసేవ చేస్తూ, గురువు గారి కూతురు అయిన దేవయాని ఏం చెబితే అది చేస్తూ గురువు గారికి ప్రియశిష్యుడు, దేవయానికి ప్రియ మిత్రుడూ అయ్యాడు కచుడు. ఇది రాక్షసులకు ఈర్ష్యగా ఉండేది. వాళ్లకు తమను బృహస్పతి అన్యాయం చేస్తున్నాడని, కాబట్టి కచుడిని చంపేయాలని నిర్ణయించుకున్నారు. ఒకనాడు కచుడు ఆవులను తోలుకు వస్తుంటే రాక్షసులు అతడిని చంపి, చెట్టుకు కట్టేశారు. అది చూసి దేవయాని విలపించడంతో, అతడిని బతికించడానికి పూనుకుని, బతికిస్తాడు శుక్రుడు. దీంతో రాక్షసులు మరోసారి కచుడికి చంపి, బూడిదగా మార్చేస్తారు. ఆ బూడిద కలిపిన నీళ్లను శుక్రుడి చేత తాగిస్తారు. మళ్లీ కూతురి కోరిక మేరకు శుక్రుడు కచుడికి బతికించడానికి ప్రయత్నిస్తాడు. అయితే ఎంత వెతికినా, కచుడు శుక్రుడి దివ్యదృష్టికి కనిపించడు. చివరకు తన కడుపులోనే ఉన్నాడని తెలుసుకుని, కడుపులోనే కచుడిని బతికిస్తాడు. 'గురువు గారూ! నేనెలా బయటికి రావాలి? నేను బయటకు వస్తే మీరు చనిపోతారు కదా?' అంటాడు కచుడు.

'శిష్యా! నీకు మృతసంజీవని విద్యను నేర్పిస్తాను. నువ్వు బయటకు వచ్చాక ఆ విద్యతో నన్ను బతికిస్తావు. కానీ దానివల్ల నన్నే నమ్ముకున్న రాక్షసులకు కీడు జరుగుతుంది. విద్య, వినయం, గురుభక్తి ఉన్న నీకు నేనది నేర్పకుంటే నేను గురువునే కాదు. కాబట్టి నేన్నీకు మృతసంజీవని విద్యను నేర్పుతాను. నువ్వు బయటికొచ్చి నన్ను బతికించు' అన్నాడు శుక్రాచార్యుడు. కచుడు అలాగే చేశాడు. తిరిగి కచుడు దేవలోకానికి తిరిగి వెళ్తుండగా, దేవయాని తనను పెళ్లాడాలని కోరుతుంది. గురువు కుమార్తెను పెళ్లి చేసుకోలేనంటాడు కచుడు. అయితే నువ్వు నేర్చుకున్న మృత సంజీవని విద్య పనికిరాకుండా పోతుందని దేవయాని శపిస్తుంది. అయితే, అది తన కోసం నేర్చుకున్నది కాదు కాబట్టి సమస్య లేదని కచుడు అంటాడు. ప్రతిగా, నన్ను కారణం లేకుండా శపించావు కాబట్టి నిన్ను బ్రాహ్మణుడు పెళ్లి చేసుకోకుండా శపిస్తున్నానంటాడు కచుడు.

మృత సంజీవని విద్యను నేర్చుకుని వచ్చిన కచుడిని చూసి బృహస్పతి, దేవతలు అభినందిస్తారు.

## ఆదిత్య హృదయం

ఫిబ్రవరి 7, మాఘ శుద్ధ సప్తమి

**రథ సప్తమి/సూర్య జయంతి**



### ఒక తిథి..వేనవేల పర్వాలు

రథసప్తమి ఒకప్పుడు ఉగాది పండుగ అయి ఉండేదని అంటారు. ఎందుకంటే ఆనాడు ప్రారంభమయ్యే అనేక వ్రతాలే అందుకు నిదర్శనం. నిత్య శృంగారం, నిత్యాన్నదానం, ఫల తాంబూలం, దంపతి తాంబూలం, పుష్ప తాంబూలం, పాదపువ్వుల వ్రతం, చద్దికూటి మంగళవారాలు, చద్దికూటి ఆదివారాలు, చద్దికూటి శుక్రవారాలు, మాఘగౌరి, కాటుకగౌరి, గండాల గౌరి, ఉదయ కుంకుమ, చిట్టి బొట్టు, సౌభాగ్య తదియ, కందవ్రతం, చిత్రగుప్తుని వ్రతం మొదలైన నోములన్నీ రథ సప్తమి నాడే పడతారు. వ్రతాలన్నీ సాధారణంగా ఉగాది నాడే ప్రారంభం కావడం ఆచారం. కాబట్టి పైన చెప్పుకున్న అన్ని వ్రతాల ప్రారంభ దినమైన రథ సప్తమి కూడా ఒకప్పుడు ఉగాది తిథేనని భావించవచ్చు. చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో ఈనాడు ఆచరించదగిన మంత్ర సహితమైన అనే వ్రతాలను పేర్కొంది. ప్రాయకంగా అవన్నీ సూర్యునికి, తద్వారా ఆరోగ్యానికి సంబంధించినవై ఉన్నాయి. ప్రాచీక కాలంలో ఇది మనకు ఉగాదైనా, కాకపోయినా.. మిక్కిలి ప్రాచీనమైన మన పండుగలలో రథ సప్తమి ఒకటి.

www.telugupatrika.net

# తార

అహల్య, ద్రౌపది, సీత, తార, మండోదరి.. ఈ ఐదు పేర్లను స్త్రీలు రోజూ స్మరించుకోవాలని అంటారు. పై స్త్రీమూర్తులంతా వివాహితలే. అయితే వారిని కన్యలుగా పరిగణిస్తారు. ఇంకా చెప్పాలంటే వీరంతా దేవతామూర్తులు. వివిధ శాపాల కారణంగా మానవ జన్మ ఎత్తి, తిరిగి వారు చేసుకున్న పుణ్యకర్మల ఫలితంగా దేవతల వరాలను పొంది పంచకన్యలుగా పేరొందారు. ఈ పంచకన్యల్లో తార ఒకరు. ఈమె వానర రాజైన వాలి భార్య. వీరి కుమారుడు అంగదుడు. కిష్కింధకాండలో వాలి సుగ్రీవులతో తార పాత్ర ప్రముఖంగా కనిపిస్తుంది.



రాముడి అండతో సుగ్రీవుడు వాలితో యుద్ధానికి తలపడతాడు. కానీ, వాలి అతడిని తన్ని తరిమేస్తాడు. సుగ్రీవుడు మరోసారి యుద్ధానికి వస్తాడు. 'ఈసారి వెంటనే యుద్ధానికి వచ్చాడంటే, దీని వెనుక ఏదో మర్మం ఉండే ఉంటుంది' అని తార వాలిని హెచ్చరిస్తుంది.



అయితే, వాలి భార్య మాట వినలేదు. యుద్ధానికి వెళ్లి తమ్ముడైన సుగ్రీవుడితో తలపడి, రాముడి బాణం దెబ్బకు ప్రాణం వదులుతాడు.

భార్య మాట పెడచెవిన పెట్టి ఉపద్రవాలు కొన్ని తెచ్చుకున్న వారిలో వాలితో రావణుడు కూడా ఉన్నాడు. మండోదరి కూడా రాముడితో యుద్ధం వద్దని, సీతను వదిలేయాలని భర్తతో వాదిస్తుంది. కానీ రావణుడు ఆమె మాటను లెక్క చేయలేదు. చివరకు రాముడి చేతిలో నిహతుడయ్యాడు.

ఇక, తార విషయానికి వస్తే, ఆమె తొలుత వాలి భార్య. వాలి మరణానంతరం వానర రాజనీతిని అనుసరించి అతని తమ్ముడైన సుగ్రీవుడికి భార్య అయింది. అది కూడా వాలి మరణంతో భరించరాని దు:ఖంతో ఉన్న తారకు కుమారుడైన అంగదుడిని కాపాడుకోవాలంటే, అండ అవసరం. అందుకే రాముడి సలహాను అనుసరించి వాలితో సహగమనం చేయకుండా సుగ్రీవుడికి భార్యగా సహజీవనం చేయాల్సి వచ్చింది. రాజ్యాభిషేకం అనంతరం సుగ్రీవుడు ధర్మార్థ విముఖుడై రేయింబవళ్లు కామభోగాలతోనే గడుపుతూ, రాముడికిచ్చిన ధర్మ పరిపాలన అనే మాటను మరిచిపోయాడు. దాంతో లక్ష్మణుడు ఆగ్రహంతో సుగ్రీవుడిని సంహరించడానికి వెళ్లబోగా, అప్పుడు కూడా తార సుగ్రీవుడిని హెచ్చరిస్తుంది. దీంతో సుగ్రీవుడు తన అపరాధాన్ని మన్నించాలని వేడుకుని, తన సేనాగణంతో లక్ష్మణుడి వెంట శ్రీరాముని చెంతకు వెళ్లి రాముని పాదాలపై పడతాడు. సుగ్రీవుడు ఆలస్యం చేయకుండా సీతాన్వేషణకు పథకాన్ని సిద్ధం చేసి రాముడి అభిమానాన్ని చూరగొంటాడు.

హితవు కోరి చెప్పిన మాటలను వినకపోవడం వల్ల వాలికి కలిగిన చేటును, హితురాలు, వివేకవతి, సౌశీల్యవతి, పతివ్రత అయిన తార మాట వినడం వల్ల సుగ్రీవుడికి తప్పిన ముప్పును తలుచుకుంటేనే 'కార్యేషు మంత్రి' అనే సూక్తికి తార ఎంత న్యాయం చేసిందో గ్రహించవచ్చు. తార కథలో మనకు బోధపడే నీతి ఏమిటంటే- భార్య ఎల్లప్పుడూ లౌకిక పరిస్థితులను గురించి భర్తకు చెబుతూ, కర్తవ్యాన్ని గుర్తుచేస్తూ ఉండాలి. అంతేగానీ, కర్తవ్య విముఖుడిని చేయరాదు.

www.telugupatrika.net

## ఆదిత్య హృదయం

**ఫిబ్రవరి 7, మాఘ శుద్ధ సప్తమి**

**రథ సప్తమి/సూర్య జయంతి**



### సప్తమా? జయంతా?

మాఘ శుద్ధ సప్తమిని రథ సప్తమిగా, సూర్య జయంతిగా పంచాంగకర్తలు పరిగణిస్తారు. దీనిని రాజపుటానాలో సౌర సప్తమి అనీ, వంగ దేశంలో భాస్కర సప్తమి అనీ, కొన్నిచోట్ల జయంతి సప్తమి అనీ, మరికొన్ని ప్రాంతాల్లో మహాసప్తమి అనీ అంటారు. దీన్నిబట్టి మొత్తానికి ఇది సూర్య సంబంధ పర్వమనే విషయం రూఢి అవుతుంది. ఈశ్వరుడు మాఘ శుద్ధ సప్తమి నాడే సూర్యుడిని సృష్టించాడు. అందుచేత ఈ దినం సూర్య జయంతి రోజైంది. సౌర సప్తమి, భాస్కర సప్తమి అనే పేర్లు సూర్య జయంతికి పర్యాయ పదాలు. అయితే, జయంతి సప్తమి, మహా సప్తమి అనే పేర్లు మాత్రం సూర్య సంబంధమైనవి కాకపోవచ్చునేది పెద్దల అభిప్రాయం. జయంతి సప్తమి అంటే విజయవంతమైన సప్తమి అని అర్థం. ఈనాడు ప్రారంభించిన పనులన్నీ జయప్రదంగా జరుగుతాయనే నమ్మకం వల్ల దీనికి జయంతి సప్తమి అనే పేరు వచ్చి ఉంటుంది. మహా సప్తమి విషయానికొస్తే- సప్తమి తిథులు నెలకు రెండుసార్లు వస్తాయి. అంటే ఏడాదికి 24 సప్తములు. వీటిలో మహత్తు గల సప్తమి కావడం వల్ల మాఘ శుద్ధ సప్తమిని మహా సప్తమి అంటారు.



నీవు మంచివాడవు కావలిస్తే, ఇతరులలోని మంచిని ప్రేమించు.

# Home Decorators of America

*Decorate Your Home Like a Palace with Furniture You Have Never Seen Before!*





- One of a Kind Designer Furniture
- Custom Indian Furniture
- Chandeliers - Free Installation
- Custom Draperies
- Indian all Wool & Cashmere Silk Rugs

*12 Months Same as Cash!*

- Free Delivery
- Anywhere in the U.S.
- No Installation Fees
- No Designer Fees - Free Quotes
- Room by Room Layouts









**Call Shyam Garg 478-361-5558 or Lynn Gunter 770-584-9094**

(Inside Global Mall) 5675 Jimmy Carter Blvd., Ste 102 & 103, Norcross, GA 30071
Show Room Hours: Open 7 Days - 12:00 pm to 8:00 pm • Tel: 770-209-8999 • Tollfree: 1800-567-5686
e-mail: shyamgarg@sonalimports.com • www.thesonalfurniture.com • www.sonalimports.com

www.telugupatrika.net



## మనిషిని గుర్తుపడతాయి

◈ కుక్కలు, పిల్లులు, ఇంకా ఆవులు, గేదెలు, ఎద్దులు వీటిని మనిషి మచ్చిక చేసుకుని ఎన్నో ఏళ్లుగా వాటితో కలిసి జీవనం సాగిస్తున్నాడు. అందుకే ఇవన్నీ పెంపుడు జంతువులయ్యాయి. ఇవి తమ యజమాని ముఖాలను, మాటను గుర్తుపడతాయి. అయితే, పెంపకానికి నోచుకోని కొన్ని పక్షులు కూడా మనిషిని గుర్తుపడతాయి. అలాంటి వాటిలో కాకులు ఒకటి. ఇవి ఒకసారి చూసిన ముఖాన్ని జీవితాంతం మరిచిపోవని అనేక పరిశోధనల్లో తేలింది. పైగా ఇవి తమకు హాని చేసిన మనుషులపై పగ, ప్రతీకారాలను తీర్చుకుంటున్న వైనాలు కూడా అడపాదడపా వెలుగుచూశాయి. ఎన్నో ఏళ్ల క్రితం తమకు చేసిన హానికి కూడా ఇవి జీవితంలో ఎప్పుడో అప్పుడు ప్రతీకారం తీర్చుకుంటాయట. సో.. కాకుల జోలికి వెళ్లకండేం.

## బ్యాండేజీగా సాలెగూడు

◈ సాలెగూడును మనందరం ఏదోచోట, ఏదో సందర్భంలో చూసే ఉంటాం కదా! దాన్ని అల్లడంలో సాలీడులు ఎంతో సృజనాత్మకత చూపుతాయి. అయితే సాలెగూడుల గురించి ఇప్పుడో కొత్త విషయం తెలిసింది. ఒకప్పుడు గ్రీస్, రోమ్‌లలో సైనికుల గాయాలకు సాలెగూడును బ్యాండేజీగా వాడేవారట. దాంతో రక్తస్రావం ఆగిపోవడమే కాక గాయం త్వరగా నయమయ్యేదట. ఆ పద్ధతి గురించి తెలిసిన శాస్త్రవేత్తలు పరిశోధించగా, సాలెగూడు దారాల్లో ఉన్న విటమిన్ 'కె' వల్ల రక్తం కారడం ఆగిపోయేదని తేలింది. అలాగే, వాటికున్న యాంటీసెప్టిక్, యాంటీ ఫంగల్ గుణాల వల్ల గాయం త్వరగా నయమయ్యేదని ఈ పరిశోధనల్లో నిగ్గుతేల్చారు.





## సెల్‌ఫోన్ విసిరేయాల

◈ ఎన్నో వేల రూపాయలు పెట్టి కొనుక్కున్న సెల్‌ఫోన్ చిన్న గీత పడితేనే విలవిల్లాడిపోతాం. కిందపడి పగిలితే గుండె ఆగినంతగా బాధ ఫీలవుతాం. అటువంటిది ఏకంగా అంత విలువైన సెల్‌ఫోన్‌ను విసిరేయాలని ఎవరైనా పోటీ పెడితే ఏం చేస్తాం? అలాంటి పోటీ ఏదీ ఉండదని అంటారా? కానీ, అలాంటి పోటీయే ఒకటుంది. దీనినే 'మొబైల్ ఫోన్ త్రోయింగ్ చాంపియన్‌షిప్' పోటీ అంటున్నారు. డిస్కస్ త్రో తరహాలో జరిగే ఈ పోటీ ప్రతి సంవత్సరం ఫిన్‌లాండ్‌లో అంతర్జాతీయ స్థాయిలో జరుగుతుంది. దీని ప్రారంభం వెనుకా ఓ కథ ఉంది. 2000 సంవత్సరంలో ఫిన్‌లాండ్‌లో ఉండే ఫెన్నోలింగ్వా అనే సంస్థ తమ ఉద్యోగుల్లో ఒత్తిడిని పోగొట్టేందుకు సెల్‌ఫోన్లను విసిరేసే పోటీని సరదాగా పెట్టిందట. క్రమంగా దాని గురించి అందరికీ తెలియడంతో అదిప్పుడు అంతర్జాతీయ స్థాయి పోటీగా మారింది. అయితే ఈ పోటీలో మన సొంత ఫోన్నే విసిరేయక్కర్లేదు. వివిధ ఫోన్లను తయారీ సంస్థలే ఇస్తాయి. పోటీలో పాల్గొనే వారు నచ్చిన ఫోన్ తీసుకుని పాల్గొనవచ్చు. ఎంత దూరం విసిరితే వాళ్లే చాంపియన్స్. ఈసారి పోటీల్లో డ్రియాస్ అనే వ్యక్తి 110.42 మీటర్ల దూరం విసిరేసి రికార్డు సృష్టించాడు

## ఆదిత్య హృదయం

ఫిబ్రవరి 7, మాఘ శుద్ధ సప్తమి

### రథ సప్తమి/సూర్య జయంతి



### ద్వాదశాదిత్యులు

సూర్యుడికి పన్నెండు పేర్లు. అందుకే ఆయనను ద్వాదశాదిత్యుడంటారు.

◈ **ఇంద్రుడు:** దేవతలకు అధిపతియై రాజపదవి అలంకరించాడు.

◈ **ధాత:** ప్రజాపతిగా ఉండి ప్రాణుల్ని సృష్టిస్తుంటాడు.

◈ **పర్జన్యుడు:** సూర్యకిరణాల రూపంలో అమృతాన్ని వర్షిస్తుంటాడు.

◈ **పూషుడు:** మంత్రాల్లో దాగి ఉండి ప్రజలను పోషిస్తుంటాడు.

◈ **త్వష్ట:** వనస్పతుల్లో, ఓషధుల్లో ఉండి వాటికి శక్తిని ఇస్తాడు.

◈ **ఆర్యముడు:** ప్రజా సమూహాల్లో ఉంటూ వారికి రక్షణ కల్పిస్తుంటాడు.

◈ **భగుడు:** పర్వత ప్రాంతాల్లో ఉంటూ అక్కడ ఉంటే వారికి రక్షణ కల్పిస్తాడు.

◈ **వివస్వంతుడు:** అగ్నిలో ఉండి ప్రజలకు అవసరమైన ఆహారాన్ని పచనం చేస్తాడు.

◈ **అంశుమంతుడు:** చంద్రుడిని ఆవహించి, చల్లని కిరణాలుగా మారి ప్రజలకు ఆహ్లాదం కలిగిస్తుంటాడు.

◈ **విష్ణువు:** రాక్షస సంహారం చేస్తుంటాడు.

◈ **వరుణుడు:** ప్రాణులకు అవసరమైన జలాన్ని అందిస్తాడు.

◈ **మిత్రుడు:** చంద్రభాగా నదీ తీరాన ఉండి, లోక క్షేమం కలుగచేస్తుంటాడు.

www.telugupatrika.net



తప్పు దారి పట్టిన మనస్సు కంటే పెద్ద శత్రువు లేదు..

# బ్యాలెన్స్ అవసరం

**చిన్న సినిమాలే అయినా గుర్తుండిపోయే పాత్రలు పోషించిన తెలుగు నాట చెరగని ముద్ర వేసిన అనుపమ పరమేశ్వరన్ మంచి జోరు మీదుంది. ఈమె నటించిన 'రౌడీబాయ్స్', 'కార్తికేయ2', '18 పేజెస్' చిత్రాలు త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. విభిన్న సినిమాల్లో భిన్నమైన పాత్రలు పోషిస్తూ తనదైన గుర్తింపు తెచ్చుకుంటున్న అనుపమ ఈ సందర్భంగా తన కెరీర్ గురించి తన వ్యక్తిగత, వృత్తిగత జీవితం గురించి ఆమేం చెప్పిందో ఆమె మాటల్లోనే..**



ఈ ఏడాది నేను నటించిన మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. అయితే ఇవేవీ ఒకదానిపై మరొకటి ప్రభావం చూపించవు.

– సినిమాల కోసం భావోద్వేగాలు పండించేటపుడు ఆయా కథలే నన్ను ప్రభావితం చేస్తుంటాయి తప్ప నా వ్యక్తిగత జీవితాన్ని అసలు గుర్తుకు తెచ్చుకోను.

– నటులపై కొన్ని పాత్రల ప్రభావం తప్పకుండా ఉంటుంది. వృత్తి ప్రభావం లేని వ్యక్తిగత జీవితం ఏది ఉంటుంది? కొన్ని పాత్రలు బయటకు వచ్చాక కూడా వెంటాడుతుంటాయి. అయితే వృత్తిగత, వ్యక్తిగత జీవితాలను బ్యాలెన్స్ చేసుకుంటూ మనపై ఏ ముద్రా పడకుండా చూసుకోవాలి.

– నేను నటించే సినిమాల్లోని ప్రతి కథలో నేను సంఘర్షణ ఉండాలని కోరుకుంటాను. పాత్రలో సంఘర్షణ ఉంటేనే అది రక్తి కడుతుంది. లేదంటే రంగు, రుచి, వాసన లేని వస్తువుగా ఆ పాత్ర మిగిలిపోతుంది.

– ఇప్పటి వరకు నేను నటించిన ఆయా పాత్రలు, కథలే నాకు ఎక్కువ జీవితాన్ని పరిచయం చేశాయి.

– సినిమా వేరు. జీవితం వేరు. ఈ రెండూ ఒకదాని ప్రభావానికి మరొకటి గురి కాకుండా చూసుకోవాలి. కెమెరా ముందుకు వెళ్తే.. ఆయా కథలు, పాత్రలే మదిలో మెదలాలి. అవే నా ప్రపంచంగా మారిపోతాయి.

– ఆయా పాత్రల్లో నటించేటపుడు నా వ్యక్తిగత జీవితాన్ని గుర్తు చేసుకోను. నాకు లభించిన పాత్రలోని సంఘర్షణ నుంచి మంచి భావోద్వేగాలను పండించడానికి ప్రయత్నిస్తుంటాను.

– నిజ జీవితంలో నేను ప్రేమలో పడ్డాను.. విడిపోయాను కూడా. అలాగని సినిమా సెట్లో ప్రేమ సన్నివేశాల్లో నటించేటపుడు నేను నా వ్యక్తిగత జీవితంలోని ప్రేమ సంఘటనలను గుర్తు చేసుకోను.

– మనం మనలోని ప్రతిభ చూపాలే కానీ, సినిమా పరిశ్రమ వివిధ అవకాశాలను సృష్టిస్తూనే ఉంటుంది. వాటిని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగడమే నా లక్ష్యం.

www.telugupatrika.net

CardioVascular Group



## Your Heart is Our Specialty

Cardiovascular Group is dedicated to keeping you healthy and conquering heart disease. Our experienced team of doctors will walk you through every step of learning about heart care and treating heart problems and conditions.

**NINE CONVENIENT LOCATIONS**

Lawrenceville | Snellville | Duluth | Johns Creek | Buford
Suwanee | Gainesville | Dacula | Loganville

**WE WOULD LOVE TO HEAR FROM YOU**

Our business hours are Monday - Friday, 9:00 am - 5:00 pm.

**(770) 962–0399** or visit us online at **www.cvgcares.com**



### Sreeni R. Gangasani, M.D.

Dr. Gangasani specializes in clinical cardiology, cardiac catheterization, pacemaker implantation, echocardiography and heart failure.

Dr. Gangasani cares for patients at our Suwanee, Lawrenceville, Buford, Duluth and Hamilton Mill offices.



### Salil J. Patel, M.D.

Dr. Patel specializes in preventive cardiology and management of advanced cardiac disease.

Dr. Patel cares for patients at our Lawrenceville and Johns Creek offices.

www.telugupatrika.net




www.telugupatrika.net

www.telugupatrika.net


# The funeral home of choice for Hindu Services

**At Wages & Sons, we understand that the individual soul has no beginning and no end and may pass into another incarnation after death.**

We adhere to the traditional Hindu funeral – a cremation followed by the ashes being returned to a sacred river or another holy place. The cremation process releases the soul from the body, allowing it to move on to another incarnation.

Providing superior care and unparalled attention to detail, Wages & Sons will help you arrange a beautiful, natural and pure service – all while treating your loved one with dignity and honor every step of the way.



## Our Services

Funeral Services
Cremation Services
Keepsake Jewelry
On-Site Cremation Services
Immediate Services



Wages & Sons

FUNERAL HOMES & CREMATORIES

Lawrenceville
(678) 500-8007

Honoring Life. *No Regrets.*

WagesAndSons.com

Stone Mountain
(678) 500-8717

Find us on Facebook Facebook.com/WagesAndSons

©Wages & Sons


DESI BROTHERS
FARMERS MARKET
DESI BROTHERS
IDLY RICE
Net Wt 20 LBS
DESI BROTHERS
CHAKKI ATTA
WHOLE WHEAT FLOUR
DESI BROTHERS
Sona Masoori Rice
Net Wt 20 LBS
DESI BROTHERS
SHARBATI CHAKKI ATTA
WHOLE WHEAT FLOUR
Eat Healthy Think Healthy
DESI BROTHERS
PONNI BOILED RICE
Net Wt 20 LBS
MASOOR DAL 4 LB
KALA CHANA 4 LB
CHANA DAL 4 LB
DALIA SPLIT 4 LB
MUSTARD SEED 14 OZ
TURMERIC POWDER 14 OZ
CORIANDER POWDER 14 OZ
Eat Healthy Think Healthy
www.telugupatrika.net
DESI BROTHERS
FARMERS MARKET
PHONE : (470) 740-2555
FAX : (470) 246-5720
EVERYDAY : 10AM-09PM
Vipul's Kitchen
PHONE : (470) 740-2555
TUE-SUN : 11AM-08PM
2255 PLEASANT HILL RD #450, DULUTH, GA 30096 | 470-740-2555
DESI BROTHERS FARMER MARKET | Memphis - Austin - Sugarland - Duluth | Open Everyday 10-09



Suvidha
INTERNATIONAL MARKET
*The convenience you can trust!*
www.suvidhaonline.com

SUVIDHA WISHES YOU A HAPPY

# VALENTINE'S *Day*

## SUVIDHA INTERNATIONAL MARKET

INTERNATIONAL GROCERIES | GARDEN FRESH VEGETABLES | POOJA SAMAGRI |
FROZEN FOODS FROM ALL LEADING BRANDS | UNMATCHED SELECTION & SERVICE

SUWANEE | MARIETTA | ALPHARETTA | MORRISVILLE | CHARLOTTE

www.telugupatrika.net

Better Homes and Gardens REAL ESTATE | metrobrokers.com

## LOOKING TO BUY OR SELL YOUR HOME OR OFFICE?

## CALL DIVYA TODAY!

Thinking of Buying or Selling your home/office? Choosing the right agent is critical to your success. You deserve the advantage of an agent with the Knowledge, Professionalism and Techical Skills to get your home appropriately positioned on the market and to negotiate effectively on your behalf. Divya Saluja is the perfect solution for buying/selling your home or office.



RESIDENTIAL & COMMERCIAL PROPERTIES



My goal is to provide quality results, whether you are buying /selling your Home or Office . I am here for you to help with all your real estate needs and solutions.

**Divya Saluja**
Realtor (Commercial/Residential )

404-422-7055
404-843-2500
divya.saluja@metrobrokers.com

BHGRE Metro Brokers

1674 ,Market Place Boulevard
Cumming GA 30041

Better Homes and Gardens REAL ESTATE metrobrokers